www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 05 శనివారం, సెప్టెంబర్ 27, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## తెలంగాణ డిజిపిగా
# శివధర్ రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్26: తెలంగాణ నూతన డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా ఉన్నారు శివధర్ రెడ్డి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ఇంటలిజెన్స్ చీఫ్‌గా పనిచేస్తు న్నారు. శివధర్ రెడ్డిని నియమిస్తూ ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు.



- బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జిఓ జారీ
- కమిటీ సిఫారసులను ఆమోదించిన ప్రభుత్వం
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు
- ఉన్నతాధికారులతో ఎన్నికల సంఘం భేటీ

## రాష్ట్ర ప్రభుత్వం
# చారిత్రాత్మక నిర్ణయం

హైదరాబాద్,సెప్టెంబర్26: తెలంగాణలో పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జి.ఓ నెం.9ను శుక్రవారం విడుదల చేసింది. ఈ రిజర్వేషన్ల ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. శనివారం ఉదయం ముఖ్య కార్యదర్శి, డీజీపీ, ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్, భద్రతా ఏర్పాట్లపై చర్చించనున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బుసాని వెంకటేశ్వరరావు కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే ఆధారంగా 42% రిజర్వేషన్లు నిర్ణయించబడ్డాయి. ఆర్టికల్స్ 40, 243%ఇ, 243%తో పాటు డైరెక్టివ్ ప్రిన్సిపిల్స్ ప్రకారం ఈ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే అసెంబ్లీలో ఈ బిల్లకు ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం అమలులోకి రాబోయే ఈ రిజర్వేషన్లతో తెలంగాణ దేశంలోనే తొలిసారి బీసీలకు పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రంగా నిలిచింది. ఈ నిర్ణయంతో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం మిగతా2లో...



# బసరత్ ఖాన్ ఇళ్లల్లో ముగిసిన ఇడి సోదాలు

### ఇడి సోదాను స్వాగతించిన బండి సంజయ్

హైదరాబాద్,సెప్టెంబర్26: నగరంలో లగ్జరీ కార్ల విక్రయాల డీలర్ బసరత్ ఖాన్ ఇల్లు, కార్యాలయంతో పాటు- అతని స్నేహితుల ఇళ్లలో ఈడీ సోదాలు ముగిశాయి. దాదాపు 6 గంటలకు పైగా అధికారులు సోదాలు నిర్వహించారు. ఫెమా ఉల్లంఘన కేసులో బసరత్ ఖాన్‌ను ఇప్పటికే అహ్మదాబాద్ ఈడీ అధికారులు మిగతా2లో...

## బీహార్‌లో ఎన్నికల
# తాయిలం

- ఒక్కో మహిళ ఖాతాలో పదవేలు
- మహిళా రోజ్‌గార్‌కు ప్రధాని మోడీ ప్రారంభం



న్యూఢిల్లీ/పాట్నా, సెప్టెంబర్ 26: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు. రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి. తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం మిగతా2లో...



# మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు


### ఫార్మా ఉత్పత్తులపై వందశాతం టాక్స్

### భారతీయ ఔషధ పరిశ్రమలు లక్ష్యంగా సుంకాలు

వాషింగ్టన్, సెప్టెంబర్ 26: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. బ్రాండెడ్, పేటెంట్ ఉన్న ఔషధ ఉత్పత్తుల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అమెరికాలో ప్లాంట్‌లను నిర్మిస్తున్న విదేశీ ఔషధ తయారీ సంస్థలకు ఈ సుంకాలు మిగతా2లో...

# కోల్ ఇండియా కార్మికులకు లక్ష

- కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్
- ప్రీమియం లేకుండా బీమా కవరేజ్
- ఎక్స్-గ్రేషియా రూ. 25 లక్షలకు పెంపు
- కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం




న్యూఢిల్లీ,సెప్టెంబర్26: దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కీలక పరిశ్రమల వృద్ధి వేగం పుంజుకుంది. గత కొన్ని నెలలుగా, బొగ్గు రంగం ఉత్పత్తి, సామర్థ్యంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. అంతేకాకుండా, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే బొగ్గు పరిశ్రమలోని ప్రతి సభ్యుని సంక్షేమం ప్రధాన ప్రాధాన్యతగా ఉండేలా చూసుకోవడానికి అవిశ్రాంతంగా కృషి చేసింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దార్శనిక మార్గదర్శకత్వంలో కీలక మైలురాళ్లను సాధించామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రతి కార్మికుడి సహకారాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వ నిబద్ధతతో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇందుకు అనుగుణంగా, కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లోని కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ ఆమోదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ప్రతి కార్మికుడు వారి అంకితభావం, అవిశ్రాంత కృషికి బహుమతిగా రూ. 1,03,000 అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులకు బీమా కవర్ రూ. 1 కోటి వరకు గణనీయంగా పెంపు. ఇది కుటుంబాలకు బలమైన ఆర్థిక భద్రతను అందిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన పని లేదు. మొదటిసారిగా, శాశ్వత ఉద్యోగులు కాని వారికి బీమా కవర్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఇది సమగ్ర సంక్షేమం వైపు ఒక సమగ్ర అడుగును సూచిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. కోల్ ఇండియా లిమిటెడ్ , మిగతా2లో...




# చాకలి ఐలమ్మ, మన్మోమన్‌లకు సిఎం నివాళి

# రాహుల్ అమెరికా వ్యాఖ్యల దుమారం

- రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు




## జూబ్లీహిల్స్‌పై కెసిఆర్
# సమాలోచనలు

### సీనియర్ నేతలతో తాజా పరిస్థితులపై సమీక్ష



గజ్వేల్,సెప్టెంబర్26: త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉన్నాయని, ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకొని విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందిం చాలని మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ అన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తోపాటు- పలువురు నాయకులతో మిగతా2లో...

## రాష్ట్రానికి భారీ వర్షం
# హెచ్చరిక

- అప్రమత్తం అయిన ప్రభుత్వం
- అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్



హైదరాబాద్,సెప్టెంబర్26: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లతో పాటు- సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. భారీ వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు మంత్రి గారు శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ మిగతా2లో...

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## బీహార్‌లో ఎన్నికల తాయిలం

(మొదటి పేజీ తరువాయి)

పశుపోషణ, వ్యవసాయం, -టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ఈ నవరాత్రి సందర్భంగా బిహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్‌పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు. వారి ఆశీర్వాదాలు మాకు గొప్ప బలం అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ మీకోసం పని చేస్తున్నారు. గత ప్రభుత్వం అలా కాదు. లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ... సీఎం పదవిని కోల్పోయినప్పుడు.. తన సతీమణిని ముఖ్యమంత్రిని చేశారు. తన కుటుంబం గురించి మాత్రమే ఆందోళన చెందారు. మేం మాత్రం బిహార్ ప్రజలందరి కోసం పనిచేస్తామని విపక్ష ఆర్జేడీపై నీతీశ్‌కుమార్ విమర్శలు చేశారు.

## మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

(మొదటి పేజీ తరువాయి)

వర్తించవని పేర్కొన్నారు.అదేవిధంగా అప్‌హోస్టర్డ్ ఫర్నిచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారీఫ్‌లు విధిస్తున్నట్లు- చెప్పారు. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి తీసుకొస్తా మన్నారు. జాతీయ భద్రతతో పాటు- ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు- తన సోషల్ మీడియా మాధ్యమం ట్రూత్ ద్వారా ట్రంప్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు తీసుకున్న భారతీయ ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత ఫార్మా కంపెనీలకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తంగా 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసింది. ఇందులో 8.7 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు అమెరికాకే ఎగుమతి అయ్యాయి. అంటే మొత్తం ఎగుతుల్లో ఇది 31 శాతం. ఇక అగ్రరాజ్యంలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45 శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15 శాతం మన దేశం నుంచి సరఫరా చేసినవే కావడం గమనార్హం.

## రాహుల్ అమెరికా వ్యాఖ్యల దుమారం

**● రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు**

**అలహాబాద్, సెప్టెంబర్ 26:** సిక్కుల గురించి వివాదాస్పద వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. ఈ కేసులో రివిజన్ పిటిషన్ స్వీకరించిన వారణాసి స్పెషల్ కోర్టు ఉత్వర్తులను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఈ కేసులో విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. రాహుల్ 2024లో అమెరికా పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు అప్పట్లో వివాదాస్పదం అయ్యాయి. భారతదేశంలోని సిక్కులు తలపాగాలు లేదా కారా ధరించడానికి అనుమతి లేదని, గురు ద్వారాలలోకి ప్రవేశించడానికి కూడా అనుమతి లేదని ఆయన చేసిన వ్యాఖ్యలపై పిటిషన్ దాఖ లైంది. సిక్కులకే కాకుండా ఇండియాలో అన్ని మతాల ప్రజలకు స్వేచ్ఛగా తమ మతాన్ని అనుస రించే అవకాశం లేదని ఆయన వర్జీనియాలో ఓ మీటింగ్ సందర్భంగా అన్నారు. రాహుల్ వ్యాఖ్యల పై 2024 నవంబర్ 28న దాఖలైన పిటిషన్‌ను ప్రత్యేక కోర్టు (ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు) విచారణ తర్వాత కొట్టివేసింది. దీంతో నాగేశ్వర్ మిశ్రా అనే వ్యక్తి వారణాసి సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రివిజన్ పిటిషన్ ను స్వీకరించేందుకు 2025 జులై 21 స్పెషల్ కోర్టు అంగీ కరించింది. స్పెషల్ కోర్టు ఉత్తర్వులను రాహుల్ అలహాబాద్ హైకోర్టులో సవాలు చేశారు. ఇరు వైపుల వాదనలు విన్న తర్వాత సెప్టెంబర్ 3న తీర్పును రిజర్వ్ చేసింది కోర్టు. లేటె-స్టుగా రాహుల్ పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు రిజెక్ట్ చేయడంతో ఆయనపై విచారణ వేగవంతం కానుంది.

## బసరత్ ఖాన్ ఇళ్లల్లో ముగిసిన ఇడి సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

అరెస్టు చేశారు. రాజకీయ నాయకులు, వ్యాపారులకు ఆయన లగ్జరీ కార్లు అమ్మినట్టు- ఈడీ గుర్తించింది. విదేశాల నుంచి తెచ్చిన కార్లకు పన్ను ఎగవేత ఆరోపణలతో ఈడీ సోదాలు చేపట్టింది. బసరత్ ఖాన్ ఎవరికి కార్లు విక్రయించారనే దానిపై కూడా ఈడీ అధికారులు ఆరా తీశారు. రూ.కోట్ల మేర కస్టమ్స్ మోసం కేసులో గతంలోనూ బసరత్ ఖాన్ అరెస్టయ్యారు. అక్రమ కార్ల దిగుమతులపై ఈడీ దర్యాప్తును స్వాగతిస్తున్నట్లు- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. దేశ ఖజానాకు నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విక్రేతలతోపాటు- కొనుగోలుదారుల పైనా విచారణ జరపాలన్నారు.

## చాకలి ఐలమ్మ, మన్మోమన్‌లకు సిఎం నివాళి

**హైదరాబాద్,సెప్టెంబర్26:** తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఆమె పోరాటం తెలంగాణ ఉద్యమానికి స్ఫూరతి అని కొనియాడారు. ఆమె జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే దివంగత ప్రధాని మన్మోహన్‌కు సిఎం నివాళి అర్పించారు. ఆయన జయంతి సందర్భంగా మన్మోహన్‌ను తలచుకున్నారు. ఆర్థికవేత్తగా, సంస్కర్తగా మన్మోహన్ సేవలు చిరస్మరణీయమని అన్నారు.

## జూబ్లీహిల్స్‌పై కెసిఆర్ సమాలోచనలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు- అన్ని నివేదికలు చెబుతున్నాయని కేసీఆర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి తద్వారా ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్ని అప్రమత్తం చేయాలని కేసీఆర్ సూచించినట్లు- తెలుస్తోంది.

## కిషన్ రెడ్డి చేసిందేమిటో చర్చకు సిద్ధం: మహేశ్ కుమార్ గౌడ్

**/న్యూఢిల్లీ, సెప్టెంబర్26:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముద్దాయిగా నిరూపించబడ్డారని శిక్ష తప్పదని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫార్ములా-ఈ కార్ రేసులో కెటిఆర్ తప్పు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..మూసి సుందరీకరణను బిఆర్ఎస్‌తో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దు అని సూచించారు. తెలంగాణకు కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. కేంద్రం దగ్గర బిసి బిల్లు ఎందుకు పెండింగ్ లో ఉందో చెప్పాలని డిమాండ్

## రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

గణనీయంగా పెరగనుంది. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో బీసీ వర్గాల ప్రాధాన్యం మరింత బలపడనుంది. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న BC కోటాను 42%కు పెంచే బిల్లులు ఆమోదించారు. ఆగస్టు 31న మరో రెండు బిల్లులు ఆమోదించి, %ాజ, ా, దీజ%లకు 50% మించి రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి. డెడికేటెడ్ %దీజ% కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42% BC కోటా నిర్ణయించారు. ఈ కోటాలో మహిళలకు 50% సబ్-కోటా కూడా ఉంటుంది. జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్ మ్యాట్రిక్స్‌ను సీల్డ్ కవర్లలో పంచాయతీ రాజ్ విభాగానికి సమర్పించారు. ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు , జిల్లా పరిషత్తులు లో కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగం కు సిఫార్సు చేస్తుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఎన్నికలు దశలవారీగా జరుగుతాయి. మొదటి దశలో జిల్లా పరిషత్తులు చైర్మన్‌లు (31), జెడ్పీటీసీలు లు (566), ఎంపీపీ ప్రెసిడెంట్లు (566), ఎంపిటీసీలు(5,773) ఎన్నికలు. రెండో దశలో గ్రామ పంచాయతీలు (13,000o) జరుగుతాయి. అయితే ఈ జీవో చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు, 42% బీసీ కోటాపై పిటిషన్‌ను తిరస్కరించింది. "జీవోజారీ కాలేదు, తొందరపడి పిటిషన్ వేశారు" అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇప్పుడు జీవో జారీ అయినందుకు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

## కోల్ ఇండియా కార్మికులకు లక్ష

(మొదటి పేజీ తరువాయి)

దాని అనుబంధ సంస్థలలో, కార్మికుడి వరకు, సమానత్వం, ఐక్యత, కోల్ పరివార్ ఒక గుర్తింపును సూచిస్తూ యూనిఫాం డ్రెస్ కోడ్ పరిచయం. ఎక్స్-గ్రేషియా పరిహారాన్ని రూ. 15 లక్షల నుండి రూ. 25 లక్షలకు పెంచారు. ఇది కష్ట సమయాల్లో కుటుంబాలను ఆదుకోవాలనే నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పండుగ సీజన్ ప్రారంభంలో వస్తున్న ఈ ప్రకటన, ప్రతి కార్మికుడి గౌరవం, సంక్షేమంతో అభివృద్ధి ముడిపడి ఉందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఇది కేవలం ఆర్థిక బహుమతి మాత్రమే కాదు, దేశానికి ఇంధనంగా నిలిచే బొగ్గు పరివార్‌కు గుర్తింపు, కృతజ్ఞత, సాధికారత సందేశమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వం, విధానాలలో ప్రజలను హృదయంలో ఉంచడానికి మార్గనిర్దేశం చేసింది. పనితీరులో దృఢంగా ఉండటమే కాకుండా కరుణ స్ఫూర్తితో కూడిన రంగాన్ని నిర్మించడానికి మోదీ దిశానిర్దేశం స్ఫూర్తినిస్తుందని కేంద్ర మంత్రి అన్నారు. భారతదేశ బలం దాని కార్మికుల ఐక్యత, దాని దృక్పథంలోని స్పష్టతలో ఉందని బొగ్గు పరివార్ కలిసి నిరూపించింది. మన సోదరభావంలోని ప్రతి సభ్యునికి కొత్త ప్రమాణాలను నిర్దేశించడానికి, బలమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారుప్రధాని మోదీ చెప్పినట్లుగా, "సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రం ద్వారా మార్గనిర్దేశం చేసిన భారతదేశం ఇప్పుడు ప్రపంచాన్ని నెమ్మదిగా వృద్ధి పట్టు నుండి విముక్తి పొందేలా సహాయపడే స్థితిలో ఉంది." ఈ మాటలు బొగ్గు రంగం పురోగతి, సంక్షేమం రెండింటికీ మూల స్తంభంగా ఉండేలా చూసుకుంటూ, నూతన దృఢ సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు స్ఫూర్తి నిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## రాష్ట్రానికి భారీ వర్షం హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ జితేందర్‌తో కలిసి కలెక్టర్లు, ఎస్పీలు, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో -టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గడిచిన 24 గంటల్లో భారీ వర్షాలు కురిసిన ప్రధానంగా రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో చేపట్టాల్సిన చర్యలు, వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఇరిగేషన్, రవాణా, విద్యుత్, హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ విభాగాలు సమన్వయంతో పనిచేసి జనజీవనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరాకు ముఖ్యంగా హైదరాబాద్ నగరం నుంచి ప్రజలు సొంత గ్రామాలకు వెళతారని, వారి రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలో కురిసిన అతిభారీ వర్షాల వల్ల మూసీ నదిలోకి భారీ వరద వస్తోందని, దీనిని దృష్టిలో పెట్టు-కొని మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైనచోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మీ ఆలయం సమీపంలోని లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న 55 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు- వెల్లడించారు. మూసీ నదిలో నీటి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు నిరంతరం పర్యవేక్షణలోనే ఉండాలని సూచించారు. ముఖ్యంగా హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలకు భారీ వరద వస్తున్నందున ముందు జాగ్రత్త చర్యగా వస్తున్న వరదను అంచనా వేసి అంతే పరిమాణంలో ఈ రెండు జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. రెండు జలాశయాల నుంచి నీటిని విడుదల చేసే సమయంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైతే షెల్టర్ హోమ్‌లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండాయని, రాబోయే వర్షాల వల్ల చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే లో-లెవెల్ కాజ్‌వేలు వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జలాశయాలు, జల వనరుల వద్ద సెల్ఫీలు దిగకుండా యువతను నివారించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీ-మ్‌లను, అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు.

## పర్యాటక అభివృద్ధిపై ప్రభుత్వ దృష్టి

**● నేడు శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్**

**● హాజరుకానున్న సిఎం రేవంత్**

**/హైదరాబాద్,సెప్టెంబర్26:** పర్యాటక రంగం అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సా రించింది. ఇందులో భాగంగా శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్ శనివారం జరుగనుంది. ఈ కార్య క్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. టూరిజం కాంక్లేవ్ ద్వారా పర్యాటక రంగానికి రూ. 15 వేల కోట్ల పెట్టుబడులు, 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. హుస్సేన్ సాగర్‌లో డబుల్ డెక్కర్ బోట్‌ను 'ముచుకుందా' పేరుతో నేడు ప్రారంభించనుంది. అలాగే, తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, వెల్‌నెస్ సెంటర్లు, రిసార్టులు, ఫైవ్‌స్టార్ హోటళ్లు ఏర్పాటు- చేయనుంది. అలాగే, ఫిల్మ్ ఇన్ తెలంగాణ పోర్టల్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రారంభించనుంది. సినిమా షూటింగ్స్‌కు తెలంగాణ ప్రభుత్వం సింగిల్ విండో అనుమతులు ఇవ్వనుంది. మెడికల్ వాల్యూ టూరిజం పోర్టల్ ప్రారంభించనుంది. ప్రపంచం నలుమూలాల నుంచి పేషెంట్లకు సౌకర్యం కల్పించనుంది. తెలంగాణలో హెలికాప్టర్ టూరిజం ప్రారంభించనుంది. సోమశిల - శ్రీశైలం రూట్‌లో తొలి సర్వీసులు కల్పించనుంది. వీటితో పాటు- సీప్లేన్ టూరిజం కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. టూరిజం పోలీస్ ఫోర్స్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. టూరిజం పోలీస్ ఫోర్స్‌లో 15 మంది నుంచి 90 మందికి పెంచనుంది. ఇందుకోసం ఐఆర్‌సీటీసీ, ట్రావెల్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. అలాగే, డిజిటల్ టూరిజం కార్డును కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది.

## రేవంత్ వైఖరి వల్లనే ఎల్ అండ్ టి నిష్క్రమణ

**● మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్,సెప్టెంబర్26:** సిఎం వైఖరి వల్నే ఎల్ అండ్ టి మెట్రోను వదులుకుందని కెటిఆర్ అన్నారు. అనేక కష్టాలు ఎదుర్కొని ఎల్ అండ్ టీ .. మెట్రోను నడిపింది. దాని నిష్క్రమణ రాష్ట్ర ప్రభుత్వానికి మాయని మచ్చ. పెట్టుబడిదారులను సాక్షాత్తూ ముఖ్యమంత్రే బెదిరిస్తున్నారు. నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ మెట్రోకు మంచి డిమాండ్ ఉండేదని, తాము దిగిపోయే నాటికి దేశంలోనే రెండో అతిపెద్ద వ్యవస్థగా ఉందని కేటీఆర్ అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడే ఎయిర్‌పోర్టు మెట్రోకు కూడా శంకుస్థాపన చేసినట్లు- చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో వైఎస్ఆర్ ఓఆర్ఆర్ నిర్మించినప్పుడు ఒక మంచి పని చేశారని, రోడ్డు పక్కన కొంత భూమిని అదనంగా వదిలారని చెప్పారు. 400 కి.మీ మేర మెట్రో విస్తరణకు కేసీఆర్ ప్రణాళికలు రచించారు. దశలవారీగా మెట్రో విస్తరణకు గతంలో కేబినెట్ ఆమోదం తెలిపింది. అధికారంలోకి రాగానే రేవంత్‌రెడ్డి అనాలోచితంగా ఎయిర్‌పోర్టు మెట్రోను రద్దు చేశారు. ఆయన తలచుకుంటే ఇప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో పూర్తయ్యేది. భూసేకరణ ఇబ్బంది కూడా లేదు.




## కెసిఆర్‌కు రుణపడి ఉంటా: మాగంటి సునీత

**హైదరాబాద్,సెప్టెంబర్26:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీతను గులాబీ బాస్ కేసీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాగంటి సునీత మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎవరైనా టికెట్ ఆశించవచ్చని... కానీ తనమీద నమ్మకంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. కేసీఆర్ చేసిన అభివృద్ధే తనను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాను ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికల్లో పోటీ- చేయాల్సి వస్తోందని ఎప్పుడూ అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు మాగంటి సునీత. తన భర్త మాగంటి గోపీనాథ్ పోటీ- చేసినప్పుడు బ్యాగ్రౌండ్ వర్క్ చేశానే తప్పా... బయటకు రాలేదని చెప్పుకొచ్చారు. తన భర్త గోపీనాథ్ మరణాన్ని ఇప్పటికీ జూబ్లీహిల్స్ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలకు గోపీనాథ్ పెద్ద కొడుకుగా ఎప్పుడూ అందుబాటు-లో ఉండేవారని స్పష్టం చేశారు. పార్టీలో అందర్నీ కలుపుతూ ముందుకు వెళ్తానని వెల్లడించారు.

## డిజిపి కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు





**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 26, (పీపుల్స్ న్యూస్ ) :** చాకలి ఐలమ్మ వంటి మహిళలు మనందరికీ మార్గదర్శకమని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎం. రమేష్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా డిజిపి కార్యాల యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎం. రమేష్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి గౌరవ వందనం సమర్పిం చారు.ఈ సందర్భంగా ఐజిపి ఎం. రమేష్ మాట్లాడుతూ ఆమె త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ సమాజం కోసం, ప్రజల కోసం సేవ చేయడమే నిజమైన గౌరవమని పేర్కొన్నారు. తెలంగాణలో రైతాంగ పోరాటాలకు అగ్రగామిగా నిలిచిన చాకలి ఐలమ్మ సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా ధైర్యసాహసాలతో పోరాడారని గుర్తు చేశారు. రైతులకు, అణగారిన వర్గాలకు ఆమె చేసిన త్యాగాలు, వీరోచిత పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిఎస్ఓ యోగేశ్వరరావు, డీఎస్పీలు వేణుగోపాల్, ఉదయ భాస్కర్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీఐ కార్యకర్తల రోడ్డు ప్రమాదం పై అన్ని కోణాల నుండి విచారించాలి.

**- పోలీస్ అధికారులను కోరిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జిల్లా కమిటీ**

**కొమరం భీమ్ జిల్లా : సెప్టెంబర్ 26, :**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పెద్ద వాగు సమీపంలో గత రెండు రోజుల క్రితం సమాచార హక్కు చట్టం కార్యకర్తలు అష్రాఫ్, అజీమ్ లకు రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అజీమ్ మృతి చెందగా, అష్రాఫ్ కు కాలు ఫ్రాక్చర్ కావడం జరిగింది. ఇట్టి రోడ్డు ప్రమాదంపై పోలీసు యంత్రాంగం అన్ని వైపుల నుండి సమగ్ర విచారణ నిర్వహించాలని మరియు ముఖ్యంగా కుంద్రకోణంలో విచారణ నిర్వహించాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 కొమరం భీమాసిఫాబాద్ జిల్లా కమిటీగా పోలీసు యంత్రాంగానికి కోరుతున్నాము. అన్ని వైపుల నుండి విచారణ జరిగినప్పుడే రోడ్డు ప్రమాదంపై అసలైన నిజ నిర్ధారణ తెలుస్తుందని జిల్లా కమిటీ అభిప్రాయ పడింది. ఆర్టీఐ కార్యకర్త అష్రాఫ్ అనేక ఆర్టీఐ దరఖాస్తుల ద్వారా సమాజ అభివృద్ధి కొరకు, ప్రజా శ్రేయస్సు కొరకు నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తికి ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమన్నారు.

## దుర్గా భవాని అమ్మవారిని దర్శించుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు

**నారాయణఖేడ్ సెప్టెంబర్ 26** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మంగల్ పేట్ లో గల దుర్గా భవాని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయం పక్కన భక్తి శ్రద్ధలతో అమ్మవారిని 18 సంవత్సరలుగా కూర్చోబెడుతున్న శ్రీ భవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయ ణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల అనుపమ - సంజీవరెడ్డి దంపతులు అనంతరం ఎమ్మెల్యే దంపత ులను ఆలయ ప్రధాన అర్చకులు వారిని శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించడం జరిగింది.వారితో పాటు మున్సిపల్ మాజీ ఛైర్మెన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహాన్ బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,కృష్ణ మూర్తి సెట్,సత్యం సెట్,గోవర్ధన్,వీర్ శెట్టి,మరియు పట్టణ ముక్య కాంగ్రెస్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేసిన గ్రామస్తులు

**గుర్రంపోడు:సెప్టెంబర్ 26,** గుర్రంపోడు మండలం కట్టవారిగూడెం గ్రామంలోని షేక్ సయ్యద్ మియా చిన్న కూతురైన సఫియా గత కొన్ని రోజుల నుండి మానసిక వ్యాధితో బాధపడుతూ అనారోగ్యానికి గురైంది.కనీసం కుటుంబ అవసరాలకు నోచుకోని ఆ కుటుంబాన్ని పరామర్శించి శుక్రవారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వీధి వీధి తిరుగుతూ ఆ బాధిత కుటుంబానికి 45,000 రూపాయలు సేకరించి విరాళంగా అందజేశారు.ఆర్థిక సహాయం అందజేసిన కట్టవారి గూడెం గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో చామలేడు మాజీ సర్పంచ్ చాడ చక్రవర్తి,మల్లెబోయిన శ్రీను, చాడ మల్లేష్,పర్సనబోయిన వెంకన్న,కట్ట వెంకన్న,షేక్ వహీద్,కట్ట సురేష్,మారగోని నరసింహ,షేక్ మోహిన్,కట్ట నరసింహ,కట్ట మల్లేష్,కట్ట ఏడుకొండలు,కట్ట యాదయ్య, కట్ట కృష్ణయ్య,కట్ట ఈశ్వరయ్య, షేక్ లతీఫ్,ఏకాలపు ఊశయ్య తదితరులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో చిన్న శ్రీను సిరి సహస్ర భేటీ

**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,సెప్టెంబర్ 26** ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వైసీపీ జిల్లా అధ్యక్షులు బిజెపి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను సోల్జర్స్ సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ అధ్యక్షురాలు సిరి సహస్ర తాడేపల్లి లో వైయస్ జగన్మోహన్ రెడ్డితో బీట్ అయ్యారు. చిన్న వయసులో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సిరి సహస్రను వైయస్ జగన్మోహన్ రెడ్డి అభినందించారు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ మునుముందుకు సాగాలని ఆశీర్వదించారు.

## కులమతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ప్రజల ఐక్యత







**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26, (పీపుల్స్ న్యూస్ ) :** కులమతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ప్రజల ఐక్యతను చాటి చెప్తుతుందని



టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. దేవీశరన్నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా అల్లాపూర్ డివిజన్ లోని పర్వత్ నగర్, రామారావు నగర్, న్యూ రామారావు నగర్, గణేష్ నగర్ లలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకన్న, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహా యాదవ్, గిరిధర్, రాజశేఖర్ రెడ్డి శ్రీ నవ దుర్గ అసోసియేషన్ కమిటీల ఆహ్వానాల మేరకు పలు మండపాలలో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారిని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, తీర్ధ ప్రసాదాలు అందించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని సత్యం శ్రీరంగం చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు.. లోకశాంతి కోసం దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి ఆరాధిస్తారని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సంతోషంగా, ఆరోగ్యాంగా, ఐశ్వర్యంతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, మస్తాన్ రెడ్డి, రవి ముదిరాజ్, సతీష్ రెడ్డి, శర్మ, సత్యం, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే పండుగ






**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 26, (పీపుల్స్ న్యూస్ ) :** బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే పండుగ అని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ డివిజన్ పోలీసులు శుక్రవారం బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ ఐదవ రోజు అట్ల బతుకమ్మ వేడుకను చింతల్‌లోని ఎంపీఆర్ ఫంక్షన్ హాల్‌లో సాంప్రదాయానికి ఆధునికతను జోడించి ఘనంగా జరుపుకున్నారు. బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ సంబరాల్లో బాలానగర్, జీడిమెట్ల, సనత్ నగర్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ల మహిళా ఎస్.ఐ.లు, కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. చిత్తూ చిత్తూల బొమ్మ.. శివుడీ ముద్దుల గుమ్మా' అంటూ బాలానగర్ మహిళా పోలీసులు ఆడిపాడిన తీరు అందరినీ ఆకట్టుకుంది. బాలానగర్ పోలీస్ స్టేషన్ నుండి ఎస్ఐ సరితా రెడ్డి సారథ్యంలో మహిళా సిబ్బంది రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మను నెత్తిన పెట్టుకొని రావడంతో ఫంక్షన్ హాల్ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మల పోటీలో రంగురంగుల పూలతో అద్భుతంగా అట్ల బతుకమ్మను పేర్చిన బాలానగర్ మహిళా పోలీసులు ప్రథమ బహుమతి దక్కించుకున్నారు. ఏసీపీ నరేష్ రెడ్డి సిబ్బంది ఎస్ఐ సరితా రెడ్డి, మహిళా పీసీలు శ్వేత, అంజలి, మాధవి, శ్రీదేవి, చంద్రకళను అభినందించి, ఏసిపి చేతుల మీదుగా వారు నగదు పురస్కారాన్ని అందుకున్నారు. అనంతరం ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళా సిబ్బందికి, మహిళలకు అట్ల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. పండుగలు మన సంస్కృతికి అద్దం పడతాయని, ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ ఎంతో ప్రత్యేకం అన్నారు. నేటి సంబరాలు తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను సజీవంగా ఉంచుతున్నాయని, బతుకమ్మ వేడుకలు తెలంగాణ ప్రజల జీవితంలో ఒక భాగం అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ పరిధి సీఐలు నర్సింహా రాజు, గడ్డం మల్లేష్,



శ్రీనివాసులు, జగద్గిరిగుట్ట డి.ఐ. నరేందర్ రెడ్డి సహా పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా వికలాంగుల హక్కుల ఫోరమ్ సామర్థ్య ఉత్సవం 2025






**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26, (పీపుల్స్ న్యూస్ ) :** సికింద్రాబాద్ లోని మనో వికాస్ నగర్ లో గల ఎన్ఐఈపీఐడీ ఆడిటోరియంలో ఘనంగా వికలాంగుల హక్కుల ఫోరమ్ సామర్థ్య ఉత్సవం 2025 సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపు కు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమం లో దివ్యంగులను పరీక్షించే పరీక్షలు చేశారు. దీని లో 9 సంవత్సరాలనుండి 80 సంవత్సరాలవరకు ఉన్న 586 మందిని పరీక్షించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎన్ఐఈపీఐడీ డైరెక్టర్ మేజర్ డాక్టర్ రామ్ కుమార్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, కొల్లి నాగేశ్వర్, ధనుంజయ, దివ్యంగుల అధ్యక్షులు శ్రీనివాస్ , దివ్యంగుల సంఘ ప్రముఖులు అందరు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో రాందేవ్ రావు ఆసుపత్రి కన్సల్టెంట్స్, డిఎంఓలు , నర్సరీ, ఫార్మసీ సిబ్బంది, ల్యాబ్ ,డెంటల్ తదితరులు పాల్గొని దివ్యంగులను పరీక్షించారు. ఈ క్యాంపు చేయడం చాలా ఆనందం గా ఉందని రాందేవ్ రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ అన్నారు. దివ్యంగులకు మరింత సేవలు అందించాలని విక్రందేవ్ రావు, మీరా రావ్, అపర్ణ రావ్, ప్రశాంత్ రెడ్డీ లు అన్నారు.ఈ క్యాంపు ఆసుపత్రి సీఈఓ డాక్టర్ ఎన్.యోబు ప్రత్యేక పర్యవేక్షణలో జరిగింది. ఈ క్యాంపు లో డాక్టర్లు మని, అక్షిత, అయేషా, ప్రసన్న, కల్పన, శ్రవణ్ రెడ్డి, భావన,రుక్మాల్ రూప, భాగ్య, సృజన, ఠాగూర్ , నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసినభూ నిర్వాసితులు

నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని రీజనల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన రైతుల సమస్యలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రైతులకు భూమితో భావోద్వేగ సంబంధం ఉంటుందని, ఆ బంధాన్ని గౌరవించాలని ఆయన అన్నారు. పార్టీ, ప్రభుత్వం కంటే ప్రజలే తనకు ముఖ్యమని, ప్రజల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ పనిచేస్తానని చెప్పారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు వల్ల భూ నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు, రహదారి వెళ్లే దక్షిణ భాగంలోని నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో చర్చలు జరుపుతున్నట్లు కోమటిరెడ్డి తెలిపారు. ఈ సమస్యపై చాలా మంది ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, అధికార పార్టీలో ఉన్నప్పటికీ తాను ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడతానని ఆయన స్పష్టం చేశారు. పదవి కిరీటం కాదని,



అది ఒక బాధ్యత అని, ధర్మం, న్యాయం వైపు తాను ఎప్పుడూ ఉంటానని ఆయన అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో సగం భాగం ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పరిధిలోకి వస్తుందని కోమ టిరెడ్డి తెలిపారు. రహదారి అలైన్‌మెంట్ మార్పు విషయంలో రైతులకు సరైన వివరణ ఇచ్చి, వారిని ఒప్పించి నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతిపక్షాలు తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని, కానీ తాము ప్రజల కోసం నిజాయితీగా పనిచేస్తామని ఆయన అన్నా రు. ఆర్ఆర్ఆర్ వెళ్లే నియోజకవర్గాల ఎమ్మెల్యే లంతా కలిసి ముఖ్యమంత్రితో ఈ విషయమై చర్చిస్తామని కోమటిరెడ్డి హామీ ఇచ్చారు.

## పార్టీని నాశనం చేసేందుకు బీర్ల ఐలయ్య కుట్ర

**హైదరాబాద్, సెప్టెంబర్ 26:** తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరో సారి రచ్చకెక్కాయి. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేల్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీని నాశనం చేసేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. మదర్ డెయిరీ ఎన్నికల్లో కొందరు బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకుంటున్నారని బీర్ల ఐలయ్యను పరోక్షంగా విమర్శించారు. మీ బంధుత్వం కోసం కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టకండంటూ బీర్ల ఐలయ్యకు ఈ సందర్భంగా ఆయన సూచించారు.మదర్ డెయిరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడితే మాత్రం.. నాయకులు, కార్యకర్తలు తగిన విధంగా బుద్ధి చెబుతారంటూ బీర్ల ఐలయ్యను మందుల సామేల్ తీవ్రంగా హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి.. రాజకీయ



వ్యభిచారం చేస్తే మంచిదంటూ ప్రభుత్వ విప్ ఐలయ్యకు ఎమ్మెల్యే మందుల సామేల్ సూచించారు.సెప్టెంబర్ 27వ తేదీన ఎన్నికలు జరగనున్న మూడు డైరెక్టర్ల స్థానాల్లో రెండు చోట్ల కాంగ్రెస్ మద్దతుదారులు, ఒక చోట బీఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించుకునేలా ఇరు పార్టీ ఒప్పందం కుదుర్చుకున్నాయనే ప్రచారం సాగుతోంది. బద్ధ శత్రువులుగా ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య కుదిరిన ఈ ఒప్పందం ప్రస్తుతం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మదర్ డైయిరీ పాలకవర్గం డైరెక్టర్ల స్థానాలకు ఈ నెల 27న పోలింగ్ జరగనుంది. అదే రోజు ఓట్ల లెక్కింపు జరిపి విజేతలను ప్రకటించనున్నారు.

## భారీ వర్షాలపై సీఎం సమీక్ష కీలక ఆదేశాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 26:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ మహానగరంతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.ఆ క్రమంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని. అలాగే నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని.. ఆ దిశగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాల ంటూ సీఎస్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.మరోవైపు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. అందులోభాగం ఉద్యోగులకు ఈ రోజు.. అంటే శుక్రవారం సాఫ్ట్ వేరు నిపుణులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలంటూ ఐటీ కంపెనీలను ఇప్పటికే సూచించింది. అలాగే వివిధ ప్రాంతాల్లోని రహదారులపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ బృందాలు రంగలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.




## సుప్రీంకోర్టు కీలక తీర్పు.. ఓటుకు నోటు కేసులో మత్తయ్యకు ఊరట

**న్యూఢిల్లీ:** ఓటుకు నోటు కేసు వ్యవహారంలో జరూసలేం మత్తయ్యకు ఊరట లభించింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ని సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. జరూసలేం మత్తయ్యపై దాఖలైన ఎఫ్ఐఆర్‌ను తెలంగాణ హైకోర్టు గతంలో క్వాష్ చేసింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ఈ కేసుపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టిపారేసింది.2016లో సుప్రీంకోర్టులో పిటిషన్ఓటుకు నోటు కేసుకు సంబంధించి జరూసలేం మత్తయ్యపై 2016లో ఎఫ్ఐఆర్ నమోదు అయింది. ఈ ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఏసీబీ 2016 జులై 6వ తేదీన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి వాదనలు వినిపించారు. ఈ కేసులో ఏ2గా ఉన్న సెబాస్టియన్, ఏ4 మత్తయ్యలు దాదాపుగా ఇరవై సార్లు ఫోన్లలో సంభాషించుకున్నారని కోర్టుకు తెలిపారు.దానిపై దర్యాప్తు జరగాల్సిన అవసరం ఏంతైనా ఉందని అన్నారు. మత్తయ్యను విచారించాల్సిన అవసరాన్ని పరిగణనలోకి తీసుకోకుండా హైకోర్టు కేసును కొట్టివేసిందని చెప్పారు. ఈ వాదనను మత్తయ్య తరఫు న్యాయవాది ఖండించారు. ఆయన క్రైం సీన్‌లో లేరని, కేసులో ఇరికించారని చెప్పారు. వాదనలు విన్న ధర్మాసనం తీర్పును వాయిదా వేసింది. శుక్రవారం తుది తీర్పును వెలువరించింది. హైకోర్టు తీర్పును సమర్థించింది. తెలంగాణ ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను కొట్టి పారేసింది. దీంతో మత్తయ్యకు ఊరట లభించింది.




## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక - అభ్యర్థిని ఖరారు చేసిన బీఆర్ఎస్

**హైదరాబాద్, సెప్టెంబర్ 26:** జూబ్లీహిల్స్‌ఉపఎన్నికకు భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా మాగంటి సునీతా గోపీనాథ్ పేరును ప్రకటించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఉపఎన్నికకు పార్టీ అభ్యర్థిగా ఆయన సతీమణి సునీత పేరును బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించారు. పార్టీలో సీనియర్ నేతగా, జూబ్లీహిల్స్ ప్రజల అభిమాన నాయకుడిగా స్థానం సంపాదించుకున్న మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీతకే ప్రాధాన్యత ఇస్తూ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు బీఆర్ఎస్ తెలిపింది. చిత్తశుద్ధి కలిగిన నిస్వార్థ నేతగా మాగంటి గోపీనాథ్ పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను గౌరవిస్తూ, జూబ్లీహిల్స్ ప్రజల ఆకాంక్షల మేరకు గోపీనాథ్ కుటుంబానికే అవకాశం ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ ప్రకటించింది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాం శంగా మారింది. ముఖ్యంగా హైదరాబాద్ నగర రాజకీయాల్లో ఈ స్థానం కీలకంగా ఉండటంతో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తమ శక్తిసామర్థ్యాలన్నీ కూడగట్టుకుంటున్నా యి. ఇది కేవలం ఉపఎన్నిక మాత్రమే కాకుండా మూడు ప్రధాన రాజకీయ పార్టీలకు ప్రతిష్ఠాత్మక పోరాటంగా భావిస్తున్నాయి. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ జూన్? నెలలో మరణించిన విషయం తెలిసందే. దీంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అవసరం ఏర్పడింది.గోపీనాథ్‌పై నమ్మకంతో : తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంపై మాగంటి సునీత ఆనందం వ్యక్తం చేశారు. గోపీనాథ్‌పై నమ్మకంతో, తనపై విశ్వాసంతో ఉపఎన్నికకు అభ్యర్థిగా అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ఈ అవకాశం ఇచ్చిన కేసీఆర్, కేటీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నానన్నారు. మనకే గెలిచే అవకాశాలు : త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉన్నాయని, ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకొని విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తోపాటు పలువురు నాయకులతో ఆయన సమావేశమ య్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు అన్ని నివేదికలు చెబుతున్నాయని కేసీఆర్ అన్నారు. క్షేత్రస్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి తద్వారా ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ బైఎలక్షన్. ప్రకటించారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆకాంక్షల మేరకే సునీతకు అవకాశం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. చిత్తశుద్ధి కలిగిన నిస్వార్థనేతగా, మాగంటి గోపీనాథ్ నిబద్ధతను పరిశీలించామని కేసీఆర్ పేర్కొన్నారు. అన్నింటిని గమనించి గోపీనాథ్ పార్టీకి, ప్రజలకు గౌరవాన్నిస్తున్నా న్నారు.గోపీనాథ్ ఆకస్మిక జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2018లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలిచారు. 2023 ఎన్నికల్లోనూ విజయం సాధించారు. 2025, జూన్ 8వ తేదీన గుండె పోటు కారణంగా ఆయన చనిపోయారు. జూన్ 5వ తేదీన ఆయన గుండెపోటుతో ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. ఆయన్ని బతికించడానికి వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. చికిత్స పొందుతూ జూన్ 8వ తేదీన తుదిశ్వాస విడిచారు. గోపీనాథ్ మరణం నేపథ్యంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీకి ఉప ఎన్నిక అనివార్యం అయింది. కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్ని అప్రమత్తం చేయాలని కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది.సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు : జూబ్లీహిల్స్ శాసనసభ ఉపఎన్నికలో గెలుపొందేందుకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లు శక్తియుక్తులన్నీ కూడగట్టుకుంటున్నాయి. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు బీఆర్?ఎస్? గట్టిగా ప్రయత్నిస్తుం ది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్? సతీమణి మాగంటి సునీతను అభ్యర్థిగా ప్రకటించారు. హైదరాబాద్? అన్ని నియోజకవర్గాల్లో విజయ కేతనం ఎగురవేసిన గులాబీ పార్టీ, ఫిరాయింపులు, కంటోన్మెంట్? ఉపఎన్నికలో స్థానాలను కోల్పోయింది. కానీ ఈసారి మాత్రం ప్రభుత్వ వైఫల్యాలను ఆసరాగా చేసుకుని ఎన్నికల్లో దూసుకెళ్లాలని ప్రయత్నిస్తుంది. అలాగే ఇందిరమ్మ ఇళ్లు, ఫించను, మహిళలకు రూ.2,500 వీటన్నింటినీ ఎన్నికల్లో ప్రజలకు తెలియజేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తుంది.



## జంట జలాశయాలకు భారీ వరద అప్రమత్తమైన అధికారులు

**హైదరాబాద్:** రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతునా ్నయి. హైదరాబాద్ నగరంలో నిన్న సాయంత్రం నుంచి వర్షం ఎడతెరపి లేకుండా కురుస్తోంది. శుక్రవారం ఉదయం 6 గంటల ప్రాంతం నుంచి 8 గంటల వరకు భారీ వర్షం కురిసింది. ఓ గంట తర్వాత మళ్లీ భారీ వర్షం పడింది. భారీ వర్షాల నేపథ్యంలో జన జీవనం అస్తవ్యస్తం అయింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లన్నీ నదులను తలపించాయి. అంతేకాదు.. జంట జలాశయాలు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లకు భారీ వరద నీరు వచ్చి చేరింది.దీంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాల గేట్లను ఎత్తివేశారు. రెండు జలాశయాలకు సంబంధించి 4 గేట్ల చొప్పున తెరిచారు. మూసీకి వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతూ ఉండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజల్ని అధికారులు అప్రమత్తం చేశారు. నేడు, రేపు హైదరాబాద్ నగరంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అలర్ట్ చేశారు.నగరంలో వరదలు వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ టీమ్స్ హై అలర్ట్‌లో ఉండాలని ఆదేశించారు. ఇక, తెలంగాణలోని ములుగు, కరీంనగర్, వికారాబాద్, నిర్మల్, భూపాలపల్లి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జగిత్యాల, మహబూబాబాద్, నిజామాబాద్, వరంగల్, సిరిసిల్లా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎమ్‌డీ వెల్లడించింది.



## ఇందిరమ్మ లబ్ధిదారులకు సూపర్ న్యూస్

**హైదరాబాద్:** ఇంటి నిర్మాణ ఖర్చులు పెరిగిపోవడంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సాయం చేసేందుకు పలు నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పటికే ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరం అయ్యే ఇసుకను తక్కువ ధరకే అందించాలని, లబ్ధిదారులపై ఆర్థిక భారం ఉండకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో లబ్ధిదారుల సమస్యలు, ఇతర ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉపాధీ హామీ పథకాన్ని అనుసంధానిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 90 రోజుల పాటు పనులు : లబ్ధిదారుల సమస్యలతో పాటు కూలీల కొరత, అధిక వ్యయాలు ఇతర ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాదు దీనికి అనుగుణంగా ప్రతి ఇంటి నిర్మాణంలో ఉపాధి పథకం కింది 90 రోజుల పాటు పనులు నిర్వహించేందుకు అనుమతిస్తూ పంచాయతీరాజ్ శాఖ తాజాగా గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉపాధి కూలీకి రోజుకు రూ.307 వేతనం ఇస్తున్నారు. 90 రోజులకు గాను వారికి రూ.27,630 వరకు ప్రయోజనం కలగనుంది. ఇంటి నిర్మాణంలో భాగంగా బేస్?మెంట్? స్థాయి వరకు 40 రోజులు, స్లాబ్? వరకు 50 పని దినాలను నిబంధనల మేరకు వినియోగించుకోవచ్చు.పంచాయతీరాజ్? శాఖ సూచన : ఎంపీడీవో అధికారులు అర్హులైన లబ్ధిదారుల జాబితాను తయారు చేసి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారుల నుంచి అనుమతి పొందాలి. అలాగే ఆ జాబితాను గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్?కు పంపించాలి. ఉపాధి హామీ ఇందిరమ్మ ఇళ్లను అనుసంధానం తర్వాత నిర్మాణ పనులు పూర్తి కాకుండా మిగతా పనులు జరపొద్దని పంచాయతీరాజ్ శాఖ సూచించింది.




## మదర్ డెయిరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కానీ గెలిస్తే ఎమ్మెల్యే సామేల్ సంచలన ఆరోపణలు

**హైదరాబాద్:** ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ సంచలన ఆరోపణలు చేశారు. మదర్ డెయిరీ ఎన్నికల్లో తమ జిల్లా నేతలు కొందరు తో పొత్తుపెట్టుకున్నాం ని మండిపడ్డారు. బంధుత్వాల కోసం కాంగ్రెస్‌ను బలిచేయొద్దని విమర్శించారు. మదర్ డెయిరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కానీ గెలిస్తే నైతిక బాధ్యత వహిస్తూ బీర్ల ఐలయ్య రాజీనామా చేయాలన్నారు. కాంగ్రెస్ ఓడితే నేతలకు కార్యకర్తలే బుద్ధిచెబుతారన్నారు. ఇప్పటివరకు వరంగల్ కాంగ్రెస్‌లో నెలకొన్న కుంపట్లు నల్లగొండ జిల్లాకు పాకినట్టు కనిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై సొంత పార్టీకి చెందిన ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన ఆరోపణలు కాంగ్రెస్ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. . మదర్ డెయిరీ ఎన్నికల్లో తమ జిల్లా నేతలు కొందరు %దీ=బా%తో పొత్తుపెట్టుకున్నారన్న సామేల్.. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ నైతిక బాధ్యత వహిస్తూ బీర్ల ఐలయ్య రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం సంచలనంగా మారింది.జిల్లాలోని మదర్ డైరీ ఎన్నికలు ఈ మొత్తం వ్యవహారానికి కారణంగా తెలుస్తోంది. ఈనెల 27న ఎన్నికలు జరగనున్న మూడు డైరెక్టర్ల స్థానాల్లో రెండు చోట్ల కాంగ్రెస్ మద్దతుదారులు, ఒక చోట బీఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించుకునేలా ఒప్పందం జరిగిందనే ఊమందుల సామేల్‌కు ఆగ్రహం తెప్పించాయి. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని రెండు జనరల్ డైరెక్టర్ స్థానాలకు ఐదుగురు పోటీ పడుతున్నారు. వీరిలో మంచాల ప్రవీణ్‌రెడ్డికి ఎమ్మెల్యే మందుల సామేల్ మద్దతు ప్రకటించారు. అయితే జిల్లాకు చెందిన కొందరు కాంగ్రెస్ నేతలు.. ఒక డైరెక్టర్ పదవి కోసం బీఆర్ఎస్ నేతలతో ఒప్పందం కుదుర్చుకున్నారనే ప్రచారంపై సామేల్




## తెలంగాణలో మరో కొత్త పథకం

**హైదరాబాద్:** వచ్చే విద్యా సంవత్సరం నుంచే తమిళనాడు రాష్ట్రం అవలంబిస్తున్న విధానాన్ని అనుసరించి.. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విద్యలో నూతన సంస్కరణల దిశగా చేపట్టిన ఈ నిర్ణయం పేద విద్యార్థుల ఆకలి సమస్యను తగ్గించడమే కాకుండా.. స్కూల్ డ్రాప్‌ఔట్‌లను తగ్గించగలదని భావిస్తున్నారు.చెన్నైలో జరిగిన 'విద్యా పునరుజ్జీవన వేడుక'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ( తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌తో కలిసి విద్యా విధానాలపై చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రిజర్వేషన్ల విషయంలో తమిళనాడు మాజీ సీఎం కరుణానిధి తీసుకున్న నిర్ణయాలు సామాజిక న్యాయానికి దారితీశాయని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం.. ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం కలిపి మొత్తం 69 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. విద్యపై ఖర్చు అనేది దానం కాదని, అది ప్రతి విద్యార్థి హక్కు అని పేర్కొన్నారు.తెలుగు%-%తమిళుల మధ్య ఉన్న శతాబ్దాల నాటి స్నేహ బంధాన్ని గుర్తు చేస్తూ.. రెండు రాష్ట్రాలు వేర్వేరు రంగాల్లో అభివృద్ధి సాధించిన విషయాన్ని వివరించారు. తమిళనాడు తయారీ పరిశ్రమలలో ముందంజలో ఉంటే.. తెలంగాణ ఐటీ, ఫార్మా రంగాలలో విశేష ప్రగతి సాధించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నూతన విద్యా విధానంలో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి విద్యార్థుల్లో నైపుణ్యాలు, క్రీడాస్ఫూర్తి పెంపొందించాలనే సంకల్పంతో ముందుకెళ్తోంది. 100 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ స్థాపించి... అన్ని వర్గాల విద్యార్థులను ఒకే గొడుగు కిందకు తీసుకురావడానికి చర్యలు




# అన్నమయ్య జిల్లాలో 2621 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ



**అన్నమయ్య జిల్లా :** వ్యవసాయశాఖ అధికారి శివనారాయణరాయచోటి: అన్నమయ్య జిల్లాలో 2621 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉన్నట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివనారాయ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులకు సరిపడే యూరియా అందుబాటులో ఉందని రైతులు అపోహలకు గురికావద్దని తెలియజేశారు. జిల్లాలో ప్రైవేట్ డీలర్ల వద్ద 83 దుకాణాల్లో 967 మెట్రిక్ టన్నులు, 211 రైతు సేవా కేంద్రాల్లో 1654 మెట్రిక్ టన్నులు యూరియా ఉందన్నారు. అవసరమున్న చోట 24 గంటల్లో అందుబాటులోకి తెస్తామన్నారు. యూరియా ఎక్కువ మొత్తంలో రైతులు కొనుగోలు చేయరాదని తెలియజేశారుసమయానుకూలంగా కావాల్సిన నిల్వలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. పంటలకు అవసరమైన మోతాదు కన్నా ఎక్కువ యూరియా వాడటం వల్ల చీడపీడలు ఎక్కువగా ఆశించి పిచికారీ ఖర్చులు పెరగడంతో పాటు దిగుబడి, నాణ్యత కూడా తగ్గుతుందన్నారు. రైతులు జీవన అయిన అజిటో బ్యాక్టీరియా, అజొల్లా, రైబోజియం, మొదలగునవి వాడాలని తెలిపారు.

# శ్రీవారి లడ్డూ కల్తీ కేసులో కీలక పరిణామం



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:** తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. టీటీడీ మాజీ చైర్మన్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్నప్పన్నకు సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. చిన్నప్పన్నకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని ముగ్గుర సభ్యుల ధర్మాసనం శుక్రవారం నోటీసులు జారీ చేసింది. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో సుప్రీంకోర్టు చెప్పిన వారిని కాకుండా.. మరొకరిని సిట్‌లో నియమించారంటూ వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్నప్పన్న హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు విచారణ జరిపి.. చిన్నప్పన్నకు లంగా తీర్పు వెలువరించింది. అయితే ఈ అంశంలో హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. దీంతో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం స్టే విధించింది

# వైసీపీ కీలక నేత కేసును సీబీఐకి అప్పగించిన హైకోర్టు




**అమరావతి, సెప్టెంబరు 26 :** వైసీపీకి చెందిన తాడేపల్లి నేత సవింద్ర రెడ్డి పిటిషన్‌పై (శుక్రవారం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు లో విచారణ జరిగింది. విచారణ అనంతరం సవింద్ర రెడ్డి అక్రమ నిర్బంధం కేసు ను ఏపీ హైకోర్టు సీబీఐకి అప్పగించింది. పోలీసులు చెప్పిన వైఖరికి, టవర్ లొకేషన్‌కు అసలు సంబంధం లేదని వ్యాఖ్యానించింది న్యాయస్థానం. అయితే, తాడేపల్లికి చెందిన సవింద్ర రెడ్డిని పోలీసులు అక్రమంగా నిర్బంధించారని హైకోర్టులో ఆయన సతీమణి హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై విచారణ జరిపింది హైకోర్టు.సవింద్ర రెడ్డిపై గంజాయి కేసు ఉందని పోలీసులు చెప్పారు. అయితే హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణ జరిపి అతనిని వెంటనే ఫ్రీగా వదిలివేయాలని ఆదేశించింది హైకోర్టు. (శుక్రవారం) సవింద్ర రెడ్డిని న్యాయస్థానంలో హాజరు కావాలని ఆదేశించింది హైకోర్టు. అయితే అతని మొబైల్ టవర్ లొకేషన్‌కు, పోలీసులు చెప్పే వైఖరికి సంబంధం లేదని భావించింది న్యాయస్థానం. అందువల్లే ఈ కేసుపై సీబీఐ విచారణకు ఆదేశించినట్లు హైకోర్టు స్పష్టం చేసింది.

# ఏపీ శాసనసభలో నాలా యాక్ట్ రద్దు బిల్లుకు ఏకగ్రీవ ఆమోదం



**అమరావతి, సెప్టెంబరు 26:** నాలా యాక్ట్ రద్దు బిల్లుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో (శుక్రవారం) చర్చించారు. నాలా యాక్ట్ రద్దు అవసరాన్ని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఏపీలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకే నాలా యాక్ట్ రద్దు చేయాలని సూచించారు. భూమి అభివృద్ధికి ఇప్పటికే వివిధ స్థానిక సంస్థలు, పట్టణాభివృద్ధి సంస్థల సంబంధిత చట్టాలతో నియంత్రణ సాధ్యమని చెప్పుకొచ్చారు మంత్రి అనగాని నాలా యాక్ట్ కారణంగా ఎవరైనా వ్యవసాయేతర భూమికి అనుమతి తెచ్చుకోవడం పెద్ద సమస్యగా మారిందని వివరించారు. నాలా యాక్ట్ వల్ల భూ యజమానులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని తెలిపారు. సంబంధిత అధికారులు ఇతర పనుల్లో నిమగ్నమై ఉండటంతో అనుమతులు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతోందని వెల్లడించారు మంత్రి అనగాని సత్యప్రసాద్.నాలా యాక్ట్ వల్ల బిల్డింగ్స్, ఇండస్ట్రీస్ నిర్మాణంలో జాప్యం జరుగుతోందని తెలిపారు. మొత్తంగా ఏపీ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. నాలా యాక్ట్‌ను రద్దు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ( కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో కూడా ప్రకటించారని గుర్తుచేశారు. సీఎం ఆదేశాల మేరకు ఈ చట్టాన్ని రద్దు చేస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ క్లారిటీ ఇచ్చారు. అనంతరం నాలా యాక్ట్ రద్దు బిల్లుకు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

# త్వరలో 1050 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు



**కడప:** ప్రయాణికుల సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న బస్సులకు అదనంగా మరో 1050 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. కడప గ్యారేజీని ఆర్టీసీ ఎండీతో పాటు ఈడీఈ చెంగల్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యారేజీ, బస్టాండు స్థితిగతులను గురించి కడప ఆర్ఎం గోపాల్‌రెడ్డి, ఇతర అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప ఆర్టీసీ బస్టాండు ఆవరణాన్ని పూర్తిగా సిమెంటు రోడ్డుతో తీర్చిదిద్దేందుకు అనువుగా రూ.1.30 కోట్లుతో త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు.గతంలో వర్షాలు కురిస్తే ఆర్టీసీ బస్టాండు ఆవరణ మొత్తం మోకాటిలోతు నీటితో ఉండేదని, ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవన్నారు. స్త్రీశక్తి పథకం అమలు చేసినప్పటి నుంచి బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు. అందుకనుగుణంగా అన్ని బస్టాండ్లలో ప్రయాణికుల కోసం కుర్చీలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం మరింత నాణ్యతతో ఉండేలా చూస్తామన్నారు. పొరుగు రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలు ఎంతో ఓర్పు, సహనంతో ఉన్న తీరు అభినందనీయమన్నారు.

# మండలిలో అచ్చెన్న, బొత్స మధ్య మాటల యుద్ధం



**అమరావతి, సెప్టెంబర్ 26:** ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై శాసన మండలిలో వాడీ వేడీ చర్చ జరిగింది. ఈ అంశంపై మంత్రి అచ్చెన్నాయుడు, విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుద్ధం నడిచింది. ఆరు పథకాలు అమలు చేస్తే.. అది సూపర్ హిట్ అంటారని.. మూడు కార్యక్రమాలు చేసి అయిపోయిందంటే ఎలా... అన్నీ చేయాలి కదా అని విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'మేమిచ్చిన హామీలన్నింటినీ అమలు చేశాం. సూపర్ సిక్స్.... సూపర్ హిట్ కాదు.. సూపర్ డూపర్ హిట్ అయింది. రెండు జెడ్పీటీసీ ఎన్నికలు జరిగితే ప్రజలు వైసీపీకి డిపాజిట్లు రాకుండా చేశారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారనేందుకు ఫలితాలు నిదర్శనం' అని మంత్రి చెప్పుకొచ్చారు.బొత్స: గతంలో కుప్పం మున్సిపాలిటీ కూడా మేము గెలిచాం.అచ్చెన్న: కుప్పం ఎన్నికల్లో నామినేషన్లు వేయించలేదు. నామినేషన్లు వేస్తే పేజీలు కూడా చించేసి ప్రజాస్వామ్యం లేకుండా చేశారు. ఇటీవల జడ్పీటీసీ ఎన్నికల్లో 11 మంది నామినేషన్లు వేయగా గెలిచాం. అన్ని పార్టీలు నామినేషన్లు వేయగా ఎన్నికలు ప్రజాస్వామ్య బద్దంగా జరిగాయి.బొత్స: డీఎస్సీలో కూటమి ప్రభుత్వం కేవలం 16 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. వైసీపీ హయాంలో ఇదే సమయానికి 1.50 లక్షల ఉద్యోగాలిచ్చాం.అచ్చెన్న: వైసీపీ హయాంలో వైసీపీ కార్యకర్తలకు వాలంటీర్ల ఉద్యోగాలిచ్చారు. అధికారంలో ఉండగానే కార్యకర్తల ఉద్యోగాలనూ తీసేశారు అంటూ ఫైర్ అయ్యారు.ఎమ్మెల్సీ ప్రశ్న.. మంత్రి ధీటైనా సమాధానం..సూపర్ సిక్స్ హామీల అమలు చర్చలో వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడారు. సూపర్ సిక్స్ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. 16 రకాల బస్సులుండగా కేవలం 5 కేటగిరీ బస్సుల్లోనే ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశారని తెలిపారు. తొలి ఏడాదిలో కూటమి ప్రభుత్వం 2 సిలిండర్లను ఎగ్గొట్టిందంటూ వ్యాఖ్యానించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల అమలు కోసం నిధులు విడుదల చేయడం లేదని వైసీపీ ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీ నెరవేర్చలేదన్నారు వరుదు కళ్యాణి.వైసీపీ ఎమ్మెల్సీ కళ్యాణి ఆరోపణలను ధీటుగా తిప్పికొట్టారు మంత్రి అచ్చెన్నాయుడు. వైసీపీ హయాంలో 5 ఏళ్లు పాటు ఆర్థిక విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం తొమ్మిదిన్నర లక్షల కోట్లతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. అప్పులు చేశాం కాబట్టి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చలేరని వైసీపీ సభ్యులు ఆశించారని.. ఆర్థిక ఇబ్బందులు చాలా ఉన్నా అధిగమించి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చుతోందని స్పష్టం చేశారు. చంద్రబాబు లాంటి వ్యక్తి రాష్ట్రంలో పుట్టడం సీఎం కావడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. వైసీపీ ప్రభుత్వం మూసేసిన అన్న క్యాంటీన్లను ప్రారంభించి పేదల ఆకలి తీర్చుతున్నారని తెలిపారు.సూపర్ సిక్స్ హామీలన్నింటినీ ఏడాదిలోనే అమలు చేసి ప్రజలకు మేలు చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు 20 వేలు సాయం చేస్తామన్నామని.. రాష్ట్రం 14 వేలు కేంద్రం 6 వేలు చొప్పున రైతులకు ఇస్తామని చెప్పి అమలు చేస్తున్నామని చెప్పారు. 3 లక్షల మంది కౌలు రైతులకూ అన్నదాత సుఖీభవ కింద ఆర్థిక సాయం చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్క రైతుకూ అన్నదాత సుఖీభవ కింద ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# ఎస్కేయూలో అక్రమాలు చర్యలు తప్పవన్న మంత్రి లోకేష్



**అమరావతి, సెప్టెంబర్ 26:** ఏపీ శాసనసభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి.అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నిధుల దుర్వినియోగంపై ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు ప్రశ్నించారు. 2019-24 మధ్య యూనివర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చారని మండిపడ్డారు. ఎవరైనా ప్రశ్నిస్తే ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ బెదిరించేవారని తెలిపారు. రోస్టర్ విధానం పాటించకుండా 25 పోస్టులు భర్తీ చేశారని తెలియజేశారు. గతంలో కుసుమ కుమారి హయాంలో అక్రమ నియామకాలు చేశారని ఆరోపించారు. రిజర్వేషన్లు పాటించని కారణంగా ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగిందనన్నారుకూటమి ప్రభుత్వంలో సమర్థులకు వీసీ బాధ్యతలు అప్పగించారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కోరారు. ఎస్కేయూలో నియామకాల విషయంలో కనీస నిబంధనలు పాటించలేదని ఎమ్మెల్యే పల్లె సింధూర తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పడిపోయిన ప్రమాణాలు పెంచటం కోసం ఏమైనా చర్యలు తీసుకున్నారా ఎమ్మెల్యే ప్రశ్నించారు.మంత్రి నారా లోకేష్ సమాధానంఎస్కేయూలో అక్రమాలపై ఫిర్యాదులు వచ్చాయని.. దీనిపై విచారణ కమిటీ వేశామని... నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎస్కేయూలో నిన్న ఓ విద్యార్థి ఫిట్స్ వచ్చి చనిపోయారని.. కానీ దాన్ని రాజకీయం చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీలో తరగతులకు ఆటంకం కలిగించటం సరికాదన్నారు. అందరం కలిసికట్టుగా ఉన్నత విద్యను బాగు చేసుకోవాలనదే తమ ఆకాం క్ష అని స్పష్టం చేశారు. ఆంధ్రా యూనివర్సిటీని ప్రపంచంలో టాప్ 100లో తీర్చి దిద్దాలనేది సీఎం లక్ష్యమని వెల్లడించారు. డిగ్రీ కళాశాలలో సంప్రదాయ కోర్సులకు ఆదరణ తగ్గిందన్నారు. ప్రస్తుతం డిమాండ్ ఉన్న కోర్సులు ప్రభుత్వ కాలేజీల్లో ప్రారంభిస్తామని తెలిపారు. కాలేజీల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తామని.. న్యాయపరమైన ఇబ్బందులు అధిగమించి తదుపరి చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# చైర్మన్‌కు అవమానం అంటూ వైసీపీ సభ్యుల ఆందోళన



**అమరావతి, సెప్టెంబర్ 26:** వైసీపీ ఎమ్మెల్సీల ఆందోళనతో శాసనమండలిలో గందరగోళ పరిస్థితి నెలకొంది. మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజును అవమానపరుస్తున్నారంటూ ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. వి వాంట్ జస్టిస్ అంటూ పోడియం ముందుకు వెళ్లి నిరసన తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు క్షమాపణలు చెప్పాలని నినాదాలు చేశారు వైసీపీ సభ్యులు. ఈ సందర్భంగా విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... మండలి చైర్మన్‌ను తరచూ అగౌరవ పరుస్తున్నారని.. అసెంబ్లీ ప్రాంగణంలో క్యాంటీన్ భవనం ప్రారంభోత్సవంలో మండలి చైర్మన్ పేరు పెట్టలేదని మండిపడ్డారు.ప్రారంభోత్సవానికి రావాలని మండలి చైర్మన్‌ను కనీసం పిలువలేదన్నారు. ఇక్కడ వ్యవస్థ ముఖ్యమని.. వ్యక్తులు ముఖ్యం కాదని పేర్కొన్నారు. తిరుపతిలో జరిగిన మహిళా సదస్సుకు కూడా మండలి చైర్మన్‌కు ఆహ్వానం లేదన్నారు. సభా నాయకుడైన సీఎం సభకు వచ్చి జరిగిన పరిణామాలపై సమాధానం చెప్పాలని బొత్స డిమాండ్ చేశారు.చర్చపై మండలి చైర్మన్..అయితే ఈ చర్చపై మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అభ్యంతరం తెలిపారు. తాను చైర్మన్ సీట్లో ఉండగా.. తనపై చర్చ జరపడం ఇష్టం లేదన్నారు. చైర్మన్ స్థానంలో ప్యానల్ స్పీకర్‌ను కూర్చోబెడతానని.. అప్పుడు మాట్లాడాలని ఆయన అన్నారు.కారణాలు తెలుసుకుంటాం: మంత్రి అచ్చెన్నవైసీపీ ఎమ్మెల్సీల ఆందోళనతో ఈ అంశంపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. చట్ట సభలపై తమకు అపార గౌరవం ఉందన్నారు. మండలి చైర్మన్‌ను అవమానించారనడం సరైంది కాదన్నారు. ఆహ్వాన పత్రికలో మండలి చైర్మన్ పేరు లేకపోవడానికి కారణాలు తెలుసుకుంటామని చెప్పారు. సభలో జరిగే అంశాలకు సీఎం చంద్రబాబుకు సంబంధం లేదని స్పష్టం చేశారు మంత్రి అచ్చెన్నాయుడు. అయితే సభలో వైసీపీ ఎమ్మెల్సీలు తమ ఆందోళనను కొనసాగించడంతో చైర్మన్ సభను కాసేపు వాయిదా వేశారు.

# జీఎస్టీలో విప్లవాత్మక మార్పు ప్రజలకు ఎంతో మేలు




**అమరావతి, సెప్టెంబర్ 26:** ఏపీ జీఎస్టీ సవరణ బిల్లు 2025ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభ ముందుకు తీసుకువచ్చారు. చర్చ అనంతరం ఈ బిల్లుకు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి పయ్యావుల సభలో మాట్లాడుతూ. ఈ బిల్లుపై సీఎం చాలా సుదీర్ఘంగా వివరించారని. జీఎస్టీ మీద దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోందన్నారు. ప్రజలకు పన్నుల రూపంలో వసూలు చేసేటప్పుడు గతంలో 4 టాక్స్ స్లాబ్‌లు ఉండేవని.. దీని వల్ల కన్ఫ్యూజన్ ఉండేదని తెలిపారు. దీంతో దేశ వ్యాప్తంగా జీఎస్టీపై పెనుమార్పులు తీసుకురావాలని సూచించినట్లు చెప్పారు.కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ 6 నుంచి 8 నెలలు కసరత్తు చేసి వేల సంఖ్యలో ఉన్న వస్తువులను రెండు స్లాబ్‌లకు తీసుకురావడం జరిగిందని.. దీని వెనుక కేంద్రం ఎంతో కసరత్తు చేసిందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఒక మాట అంటే దాని వెనుక యాక్టివిటీ అంతా పూర్తి అయిపోయి ఉంటుందన్నారు. ఒక సర్జికల్ స్ట్రయిక్‌తో అంతర్జాతీయంగా ఉలిక్కి పడేలా చేశారని మంత్రి అన్నారు. జీఎస్టీలో ఈ విప్లవాత్మక మార్పు ప్రపంచంలో ఎక్కడా జరగలేదని పేర్కొన్నారు. ఈ మార్పు వల్ల రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్లకు పైగ ప్రజలకు మేలు కలగనుందని తెలిపారు.ఈనెల 22 నుంచి యాక్టివిటీ స్టార్ట్ చేశామని... పండుగ తరువాత ప్రతి ఇంటికి జీఎస్టీ క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు తెలిపా రు. ఈ కార్యక్రమాల కోసం సంబంధిత మంత్రి గా తాను, హెచ్ఆర్డీ మంత్రి లోకేష్ ఉన్నార న్నారు. వేల కొద్ది మీటింగ్‌లు నిర్వహించడానికి అనేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ మార్పు వల్ల వ్యాపారం సరలీకృతం అవుతుందని.దాని కోసం ఈ మార్పును తీసుకువచ్చామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. అనంతరం ఏపీ జీఎస్టీ సవరణ బిల్లు 2025కు సభ ఏకగ్రీవ ఆమోదం తెలిపింది

# బాలకృష్ణ పెద్ద సైకో వైఎస్ఆర్ లేకపోతే ఆయనకు జీవితఖైదు పడేది.




**మచిలీపట్నం:** అసెంబ్లీ సాక్షిగా మెగాస్టార్ చిరంజీవిపై హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని మండిపడ్డారు. నందమూరి బాలకృష్ణ పెద్ద సైకో అంటూ విమర్శించారు. ఎన్టీఆర్, బసవ తారకమ్మ కడుపున పుట్టి అసెంబ్లీలో నీచపు మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మచిలీపట్నంలో పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ.. బాలకృష్ణ ఏం మాట్లాడుతున్నారో. ఎందుకు మాట్లాడుతున్నారో అర్థమవుతుందా అని ప్రశ్నించారు. బాలకృష్ణలాంటి వారి కోం అసెంబ్లీలో బ్రీత్ అనలైజర్ పెట్టాలని అభిప్రాయపడ్డారు. తప్పతాగి, కళ్లు నెత్తికెక్కి బాలకృష్ణ మాట్లాడుతున్నాడని మండిప డ్డారు. మందు వేస్తే బాలకృష్ణ ఏం మాట్లాడతారో తెలియదని విమర్శించారు. చిరంజీవిని కామినేని శ్రీనివాస్ ప్రశంసిస్తుంటే బాలకృష్ణ ఉండబట్టలేకపోయాడని ఆరోపించారు. సైకో బుద్ధులు, సైకో ఆలోచనలు బాలకృష్ణవే అని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ సాయం చేయకపోతే బాలకృష్ణకు జీవితఖైదు పడేదని అన్నారు.బాలయ్య అఖండ సినిమాకు సాయం చేయాలని ఆనాడు సీఎం హోదాలో వైఎస్ జగన్ చెప్పారని పేర్ని నాని తెలిపారు. అఖండ సినిమా విడుదల సందర్భంగా రాష్ట్రంలో టికెట్ ధరలు పెంచుకోవడానికి అప్పటి నూజివీడు ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు, నిర్మాత మిర్యాల రవీంద్రారెడ్డి ద్వారా బాలకృష్ణ తనకు ఫోన్ చేశారని.. అప్పటి సీఎం వైఎస్ జగన్‌ను కలుస్తానని, సమయం ఇప్పించాలని కోరారని చెప్పారు. ఈ విషయాన్ని వైఎస్ జగన్‌కు చెబితే.. బాలకృష్ణ నన్ను కలిస్తే ఆయనకే రాజకీయంగా ఇబ్బంది అవుతుందని అన్నారని తెలిపారు. బాలకృష్ణ ఏది అడిగితే అది చేయాలని నన్ను జగన్ ఆదేశించారని పేర్కొన్నారు. అదీ వైఎస్ జగన్ సంస్కారమని.. తాజాగా బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు ఆయన సంస్కారహీనానికి నిదర్శనమని స్పష్టంచేశారు. సొంత అన్నలా చిరంజీవిని వైఎస్ జగన్ చూసుకున్నారని పేర్కొన్నారు. ఆనాడే చిరంజీవి లేఖ రాసి ఉంటే పవన్ కల్యాణ్ నోరు కూడా మూతపడేదని అన్నారు.అసలేం జరిగిందంటే.గురువారం నాడు అసెంబ్లీలో కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వంలో సినిమా నటులకు అవమానం జరిగిందని ఆరోపించారు. అప్పట్లో సినిమా నటుల్ని జగన్ తన ఇంటికి పిలిచి, తీరా వచ్చాక కలవనన్నారని, చిరంజీవి గట్టిగా అడిగితే అప్పుడొచ్చి కలిశారని కామినేని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలను బాలకృష్ణ ఖండించారు. సినిమా నటులకు అవమానం జరిగిన మాట వాస్తవమే అని.. కానీ చిరంజీవి గట్టిగా అడిగితే జగన్ వచ్చి కలిశారన్నది అబద్ధమని చెప్పారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట తూలారు.. ఎవడు గట్టిగా అడిగాడు అంటూ చిరంజీవిని ఉద్దేశించి పరుష పదజాలం వాడారు. బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నాయకులు నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

# బ్లాక్ బోర్డు గుర్తుపై తేజ్‌ప్రతాప్ జనశక్తి జనతాదళ్ పోటీ



**పాట్నా:** బిహార్ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి, లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తన ప్లాన్‌ను ప్రకటించారు. తన రాజకీయ పార్టీకి జన్‌శక్తి జనతా దళ్ అని పేరు పెట్టగా, ఎన్నికల గుర్తుగా బ్లాక్ బోర్డు ఉండనుంది. పార్టీ పోస్టర్‌ను తన అధికారిక "ఎక్స్' ఖాతాలో ఆయన షేర్ చేసారు.బిహార్ సర్వతోముఖాభివృద్ధికి అంతికతమవుతూ, అందుకు సిద్ధంగా ఉన్నట్టు తేజ్‌ప్రతాప్ తెలిపారు. బిహార్‌లో మార్పును తీసుకువచ్చేందుకు కొత్త సిస్టమ్‌ను ఏర్పాటు చేయడం తమ లక్ష్యమని తెలిపారు.'జన్‌శక్తి జనతా దళ్' పోస్టర్‌లో ఐదుగురు ప్రముఖ నేతలు చేటుచేసుకున్నారు. మహాత్మాగాంధీ, బీఆర్ అంబేద్కర్, రామ్ మనోహర్ లోహియా, జయప్రకాష్ నారాయణ్, కర్పూరి ఠాకూర్‌లు ఇందులో ఉన్నారు. అయితే తేజ్‌ప్రతాప్ తండ్రి లాలూ ప్రసాద్ ఫోటో ఈ పోస్టర్‌లో చోటుచేసుకులేదు. సామాజిక న్యాయం, సామాజిక హక్కులు, పూర్తి మార్పు పార్టీ సందేశంగా తెలిపింది. ప్రజాశక్తి, ప్రజాపాలన, బిహార్ అభివృద్ధికి పాటుపడతామని తెలిపింది. జన్‌శక్తి జనతా దళ్‌లో చేరాలనుకునే వారి కోసం మొబైల్ నెంబర్‌ను పోస్టర్‌లో ఇచ్చింది.పోటీ ఎక్కడి నుంచి?రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహువా నియోజకవర్గం నుంచి తాను పోటీ చేయనున్నట్టు తేజ్ ప్రతాప్ తెలిపారు. 2015లో ఇక్కడ్నించే ఆయన పోటీ చేసి గెలుపొందారు. ఇది తన కర్మభూమి (ల్యాండ్ ఆఫ్ వర్క్) అని, మహువా నుంచి ఇంకెవరు పోటీ చేసినా ప్రజలు ఓడిస్తారని అన్నారు. గత ఏడాది తేజ్‌ప్రతాప్ యాదవ్‌ను పార్టీ నుంచి, కుటుంబం నుంచి లాలూప్రసాద్ యాదవ్ బహిష్కరించారు. గత 12 ఏళ్లుగా ఒక అమ్మాయితో రిలేషన్‌షిప్‌లో ఉన్నట్టు తేజ్‌ప్రతాప్ ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టడంతో లాలూ ఫ్యామిలీ చిచ్చుపెట్టంది.

# తమిళనాడు బీజేపీకి నూతన ఎన్నికల ఇన్‌చార్జ్‌ల నియామకం.



**చెన్నై:** వచ్చే ఏడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ(సమాయత్తమవుతోంది. ఇందులో భాగంగా నూతన ఎన్నికల చార్జ్‌లను నియమించింది. ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పాండా, కేంద్ర సహాయమంత్రి మురళీధర్ మొహొల్‌లను ఇన్‌చార్జ్‌లుగా నియమిస్తూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నూతన ఇన్‌చార్జుల నేతృత్వంలో అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నారు.శాసనసభకు వచ్చే ఏడాది జరుగనున్న ఎన్నికల కోసం అన్ని పార్టీలు ఇప్పటికే ముమ్మర సన్నాహాలు చేపట్టాయి. అన్నాడీఎంకే()తో పొత్తు పెట్టుకున్న బీజేపీకూడా కింది స్థాయి నుంచి ప్రచారం మొదలుపెట్టింది. ఈ నేపథ్యంలో, పార్టీ నూతన ఎన్నికల చార్జ్‌లు నియమితులయ్యారు.

# సిక్కుల మనుగడపై వ్యాఖ్యలు రాహుల్‌గాంధీకి హైకోర్టులో చుక్కెదురు



**అలహాబాద్:** ఇండియాలో సిక్కుల మతస్వేచ్ఛపై గత ఏడాది అమెరికా లో చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కి అలహాబాద్ హైకోర్టులో చుక్కెదురైంది. ఇదే అంశంపై వారణాసిలోని ఎంపీ/ఎమ్మెల్యే ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ రాహుల్ వేసిన రివిజన్ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారంనాడు తోసిపుచ్చింది. దీంతో ప్రత్యేక కోర్టు విచారణను రాహుల్ ఎదుర్కోవలసి ఉంటుంది.రాహుల్ గాంధీ 2024లో అమెరికాలో పర్యటించినప్పుడు చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసు ఇది. భారతదేశంలో సిక్కులు స్వేచ్ఛగా తమ విశ్వాసాలను పాటించలేకున్నారని రాహుల్ చేసిన వ్యాఖ్యలు సంచలనమయ్యాయి. వాషింగ్టన్ డీసీ శివార్లలోని హండన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో భారతీయ అమెరికన్లను ఉద్దేశించి మాట్లాడారు. 'సిక్కులు తలపాగాలు ధరించవచ్చా, కడియాలు ధరించవచ్చా, వారు గురుద్వారాకు వెళ్లగలుగుతున్నారా అనే వాటిపైనే భారత్‌లో ఘర్షణలు జరుగుతున్నాయి' అని రాహుల్ వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా తప్పుపట్టింది. రాహుల్‌పై ఎఫ్ఐఆర్‌కు ఆదేశించాలని కోరుతూ వారణాసికి చెందిన నాగేశ్వ ర్ మిశ్రా అనే వ్యక్తి కోర్టుకు వెళ్లారు. ఈ ప్రసంగం అమెరికాలో చేసినందున ఇది తమ పరిధిలోకి రాదని పేర్కొంటూ ఈ పిటిషన్‌ను 2024 నవంబర్‌లో అడిషనల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ తోసిపుచ్చారు. అయితే కోర్ట్ ఆఫ్ స్పెషల్ జడ్జి (ఎంపీ/ఎమ్మెల్యే) ఈ ఏడాది జూలై 21న మిశ్రా రివిజన్ పిటిషన్‌ను స్వీకరించి, విచారణకు ఏసీజేఎంను ఆదేశించింది. ఆగస్టులో ఇచ్చిన ఉత్తర్వుపై రాహుల్ గాంధీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించా రు. ప్రత్యేక కోర్టు చర్య తప్పని, చట్టవిరుద్ధమని, కోర్టు పరిధిలోకి రాదని రాహుల్ తన రివిజన్ పిటిషన్‌లో పేర్కొన్నారు..

# నిన్ను ముఖ్యమంత్రిని చేయమంటవా మరి



**మహారాష్ట్ర :**డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మరోసారి నోరుజారారు. ఇటీవల ఓ మహిళా ఐపీఎస్ అధికారితో బెదిరింపు ధోరణిలో మాట్లాడటం, గోవా మాజీ సీఎం అయిన దివంగత మనోహర్ పారికర్ ప్రస్తావన రాగా ఆయన ఎవరంటూ ప్రశ్నించడం.. పవార్ నోటిదురుసును బయటపెట్టాయి. ఈ నేపథ్యంలో తాజాగా వరద బాధితులను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు విమర్శలకు దారితీశాయి. ఈ మధ్య భారీ వర్షాలు కురుస్తుండటంతో మహారాష్ట్రలోని అనేక ప్రాంతాలు వరదల్లో చిక్కుకున్నాయి. ఈ క్రమంలో వరద బాధితులను పరామర్శించేందుకు డిప్యూటీ సీఎం అజిత్ పవార్.. ధారాశివ్ జిల్లాలోని ఓ గ్రామానికి వెళ్లారు. వారిని పరామర్శిస్తున్న సమయంలో 'వరద బాధిత రైతులకు రుణమాఫీ చేస్తారా..?' అని ఓ రైతు ప్రశ్నించాడు. దాంతో డిప్యూటీ సీఎం పవార్‌లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. 'నిన్ను సీఎంను చేయమంటావా మరి..?' అంటూ ఆ రైతుపై అసహనం వ్యక్తంచేశారు.'రైతులకు రుణమాఫీ చేయాలా.. వద్దా..? అనే విషయం మాకు తెలియదా..? నేనేమైనా ఇక్కడ గోటీలు ఆడటానికి ఉన్నానా..' అని మండిపడ్డారు. ఉదయం నిద్రలేచినప్పటి నుంచి తాను ప్రజల కోసం పని చేస్తున్నానని, అలాంటిది తననే ప్రశ్నిస్తారా..? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికే 'లడ్కీ బహిన్ యోజన' కింద రూ.45 వేల కోట్లు ఇస్తున్నామని, రైతులకు విద్యుత్ ఛార్జీలను మాఫీ చేశామని, వరద ప్రభావిత ప్రాంతాలకు రూ.2,215 కోట్ల సాయం ప్రకటించామని కఠిన స్వరంతో చెప్పారు.అనంతరం పవార్.. ఇంకా తాను పరిశీలించాల్సిన ప్రాంతాలు చాలా ఉన్నాయంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. దాంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.

# అరుణాచల్ ప్రదేశ్‌లో మోదీకి వెల్కమ్ చెప్పిన ఐఏఎస్ ఆఫీసర్



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం అరుణాచల్ ప్రదేశ్‌ను విజిట్ చేసిన విషయం తెలిసిందే. ఈశాన్య రాష్ట్రంలోని పాపుమ్ పరే జిల్లాలో ఆయన పర్యటించారు. అక్కడ మహిళా సివిల్ సర్వీస్ ఆఫీసర్ విశాఖా యాదవ్‌ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. ఆ మహిళా ఆఫీసర్ మోదీకి గ్రీటింగ్స్ చెబుతున్న ఫోటోలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. : మహిళా సివిల్ సర్వీస్ ఆఫీసర్ విశాఖా యాదవ్ సోమవారం అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. ఆ మహిళా ఆఫీసర్ మోదీకి గ్రీటింగ్స్ చెబుతున్న ఫోటోలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. అందరూ ఆమె గురించి ఆరా తీస్తున్నారు.దీంతో ఆ ఆఫీసర్ ఎవరన్న దాని గురించి ఆరా తీస్తున్నారు.విశాఖా యాదవ్ ఐఏఎస్ ఆఫీసర్. అరుణాచల్‌లోని పాపుమ్ పరే జిల్లాలో డిప్యూటీ కమీషనర్‌గా ఆమె పోస్టింగ్‌లో చేరారు. ప్రధాని మోదీకి గ్రీటింగ్స్ చెబుతున్న ఫోటోలను ఆమె తన సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నది. మోదీకి వెల్కమ్ చెప్పడం గర్వంగా ఫీలవుతున్నట్లు ఆమె తన పోస్టులో వెల్లడించింది.సివిల్ సర్వీస్‌లోకి రాకముందే విశాఖా యాదవ్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేశారు. లక్షల్లో జీతం ఆర్జించారు. కానీ యూపీఎస్సీ పరీక్ష రాయాలన్న సంకల్పంతో ఆమె ఆ ఉద్యోగాన్ని వదిలేసింది. కోచింగ్ తీసుకోకుండానే సివిల్ సర్వీస్ పరీక్షలో ఆమె ఆల్ ఇండియా ఆరవ ర్యాంక్ సాధించింది.ఢిల్లీలో పుట్టిన యాదవ్.. ఐఏఎస్ ఆఫీసర్ కావడానికి ముందు ఇంజినీరింగ్ చదివింది. ఢిల్లీ టెక్నోలాజికల్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ పూర్తి చేసింది. బెంగుళూరులోని సిస్కోలో ఉద్యోగం చేసింది. అయితే ఐఏఎస్ కావాలన్న డ్రీమ్‌తో ఆ ఉద్యోగాన్ని వదిలేసింది. తొలి రెండు ప్రయత్నాల్లో యాదవ్ విఫలమైంది. కానీ మూడవ ప్రయత్నంలో యూపీఎస్సీ పరీక్ష క్లియర్ అయ్యింది.యూపీఎస్సీ పరీక్షలో విశాఖా యాదవ్ 2025 మార్కులకు గాను 1046 స్కోర్ చేసింది. దేశంలో ఆరవ ర్యాంక్ సాధించింది. 1994లో ఆమె జన్మించింది. ఆమె తండ్రి రాజ్‌కుమార్‌యాదవ్ ఓ సబ్ ఇన్‌స్పెక్టర్. తల్లి గృహిణిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నది.

# దేశవ్యాప్త సర్ పై పార్టీలతో ఈసీ భేటీ




**న్యూఢిల్లీ:** బిహార్ తరహాలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో త్వరలోనే ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) నిర్వహించాలని కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) నిర్ణయించింది. బిహార్లో రాజకీయ పార్టీలను సంప్రదించకుండా.. ఈ ప్రక్రియను చేపట్టి విపక్షాల ఆగ్రహానికి గురైన ఈసీ.. ఇప్పుడు దేశవ్యాప్త ప్రక్రియ మొదలుపెట్టే ముందే పార్టీలతో సంప్రదింపులు జరపాలని భావిస్తోంది. రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల ప్రధానాధికారు(సీఈవో)లు వాటితో సమావేశాలు జరపాలని నిర్దేశించింది. వాస్తవానికి దేశమంతటా ఎన్నికల జాబితాలను సవరించాలని జూన్ 24నే ఆదేశాలు జారీచేసింది. పార్టీలను సంప్రదించకుండా మర్నాటి నుంచే రిజిస్టరైన ఓటర్లంతా కొత్త ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిచేసి.. సంబంధిత ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని ఆదేశించి.. ఆ ఫారాల పంపిణీ ప్రారంభించింది. బిహార్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో హడావుడిగా అక్కడ ఎస్ఐఆర్ చేపట్టింది. సెప్టెంబరు 30న ఈ రాష్ట్ర ఓటర్ల తుది జాబితాను ప్రచురించి ఈ ప్రక్రియను ముగించాలని నిర్ణయించింది. ఈ లోపల కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ ఆ రాష్ట్రంలో ఓటరు అధికార యాత్ర' నిర్వహించారు. బీజేపీతో ఈసీ కుమ్మక్కై ప్రతిపక్షాల ఓట్లను తొలగించాలని చూస్తోందని.. ఓట్ల చోరీ ద్వారా అధికారంలోకి రావాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. దేశవ్యాప్త ఎస్ఐఆర్‌ను ఎప్పుడు ప్రారంభించాలో ఈసీ ఇంకా నిర్ణయించనప్పటికీ.. అందుకు సీఈవోలు ఎంతవరకు సన్నద్ధంగా ఉన్నారో ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఈనెల 10న వారితో ఢిల్లీలో సమావేశంకూడా నిర్వహించింది. బిహార్లో ఈ ప్రక్రియ నిర్వహించేటప్పుడు ఎ దురైన ఇబ్బందులు.. సజావుగా ముగించేందుకు తాము అమలు చేసిన వ్యూహాలు, విధానాలపై ఆ రాష్ట్ర సీఈవో ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ రాష్ట్రంలో భారీసంఖ్యలో నేపాల్, బంగ్లాదేశ్ చొరబాటుదారులకు ఓటుహక్కు పొందారన్న ఆరోపణల నేపథ్యంలోనే ఈసీ అక్కడ ఎస్ఐఆర్ చేపట్టింది. అయితే ఓటర్ల పౌరసత్వ చట్టబద్ధతను ప్రశ్నించడానికి కమిషన్‌కు ఎలాంటి అధికారమూ లేదని కాంగ్రెస్, ఆర్జేడీ సహా పలు ప్రతిపక్షాలు వాదించాయి. అసలు ఎస్ఐఆర్ చేపట్టే అధికారమే దానికి లేదంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. అయితే ఓటర్ల పౌరసత్వాన్ని నిర్ధారించే అధికారాన్ని 326వ అధికరణ తమకు దఖలుపరచిందని ఈసీ స్పష్టంచేసింది. భారతీయ పౌరులకు మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకునే హక్కుందని ఈ అధికరణ చెబుతోందని పేర్కొంది.

# అసెంబ్లీ ఎన్నికల్లో పది స్థానాల్లో ఎంఎన్‌ఎం పోటీ

**- పార్టీ సమావేశంలో నేతల సూచన**




**చెన్నై:** డీఎంకే కూటమిలోని 'మక్కల్ నీదిమయ్యం' (ఎంఎన్‌ఎం) ఈ సారి ఆచితూచి అడుగులేయాలని నిర్ణయించుకుంది. 'ఇండియా' కూటమిలో వున్న ఆ పార్టీ.. ఇప్పటికే తమకు మెరుగైన అవకాశాలున్న నియోజకవర్గాలను గుర్తించడంతో పాటు ఆ స్థానాలను డీఎంకే తమకు కేటాయించేలా ఒత్తిడి పెంచాలని భావిస్తోంది. ప్రస్తుతం అన్ని పార్టీలూ అసెంబ్లీ ఎన్నికల వైపే దృష్టిసారిస్తున్నాయి. ఆ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహరచనలు రూపొందించుకుంటున్నాయి. ఆ కోవలోనే ప్రముఖ సినీ నటుడు కమల్‌హాసన్ నేతృత్వంలోని ఎంఎన్‌ఎం గత నాలుగు రోజులుగా పార్టీ నాయకుల సమావేశాలు జరిపి అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపింది.2018లో పార్టీని ప్రారంభించిన కమల్ మరుసటి సంవత్సరమే జరిగిన లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగారు. పార్టీకంటూ ప్రత్యేక ఓటు బ్యాంక్ సంపాదించుకున్నారు. 2021లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీ పోటీ చేసింది. పలువురు అభ్యర్థులు ప్రత్యర్థులకు గట్టిపోటీ ఇచ్చి అత్యధికంగా ఓట్లు సంపాదించుకున్నారు. కోవైలో పోటీ చేసిన కమల్.. స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. ఆ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు 39 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 9 శాతం ఓట్లు, ఎనిమిది నియోజకవర్గాలలో 10 శాతం ఓట్లు పొందారు. అదే విధంగా 71 నియోజకవర్గాల్లో ఆ పార్టీ అభ్యర్థులు 5 వేలకు పైగా ఓట్లు సాధించారు.ఆ తరువాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే కూటమికి మద్దతు పలికారు. అయితే ముందస్తు ఒడంబడిక మేరకు డీఎంకే పార్టీ కమల్ రాజ్యసభ స్థానం ఇచ్చింది. ప్రస్తుతం జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ గురించి వారి అభిప్రాయాలను కమల్ తెలుసుకున్నారు. పార్టీ నిర్వాహకులందరూ అసెంబ్లీ ఎన్నికల్లో 10కి పైగా సీట్లలో పోటీ చేయాలని, ఆ దిశగా డీఎంకే కూటమి నుండి సీట్లు పొందాలని సూచించారు. చివరగా కమల్‌హాసన్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నాయకులు ఆశించినంత సీట్లు పొందటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# లద్దాఖ్ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ అరెస్ట్



**లద్దాఖ్ :** ఉద్యమకారుడు, వాతావరణ హక్కుల కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ అరెస్టయ్యారు. రాష్ట్రహోదా కల్పించాలనిడిమాండ్ చేస్తూ రెండు రోజుల క్రితం లద్దాఖ్‌లో ఆందోళనలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఘర్షణల్లో నలుగురు మరణించగా,100 మందికిపైగా గాయపడ్డారు. లద్దాఖ్‌లో హింసను రెచ్చగొట్టినట్టు సోనమ్ వాంగ్‌చుక్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నిరసనలు జరిగిన నెండు రోజుల తర్వాత వాంగ్‌చుక్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలంటూ వాంగ్‌చుక్ నాయకత్వంలో నిరాహార దీక్ష చేస్తున్న 15 మందిలో ఇద్దరు వ్యక్తుల ఆరోగ్యం క్షీణించడంతో వారిని సెప్టెంబర్ 10న దవాఖానకు తరలించిన దరిమిలా ఎల్ఏబీ యువ జన విభాగం బంద్‌కి పిలుపు ఇచ్చింది. మంగళవారం తన 15 రోజుల దీక్షను విరమించిన వాంగ్‌చుక్ హింసకు పాల్పడవద్దని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అయితే ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో పోలీసులు లాఠీలకు పనిచెప్పాల్సి వచ్చింది. ఆ తర్వాత లెహ్‌లో బీజేపీ కార్యాలయానికి నిప్పు పెట్టిన ఆందోళనకారులు దాని ఎదుట నిలిపి ఉన్న భద్రతా సిబ్బంది వాహనాన్ని దగ్ధం చేశారు. ఈ అల్లర్లకు వాంగ్‌చుక్‌కే కారణమని ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రభుత్వేతర సంస్థలు విదేశీ నిధులను స్వీకరించేందుకు అవకాశం కల్పించే చట్టాన్ని ఈ సంస్థ పదేపదే ఉల్లంఘించినట్లు తెలిపింది.వాంగ్‌చుక్‌పై సీబీఐ దర్యాప్తువాంగ్‌చుక్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దర్యాప్తు ప్రారంభమైంది. ఆయన ఏర్పాటు చేసిన హిమాలయన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్స్ లద్దాక్ (హెచ్ఐఏఎల్)కు వస్తున్న నిధులపై దర్యాప్తు రెండు నెలల క్రితం ప్రారంభమైందని సీబీఐ అధికారులు చెప్పారు. ఆయన ఈ ఏడాది ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లో పర్యటించడంపై కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలని, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. దీని కోసం ఆయన ఇటీవల నిరాహార దీక్ష చేశారు.

# చైనా కన్నెర్ర చేస్తే అమెరికాలో టాయిలెట్ పేపర్ కూడా ఉండదు



**చైనా:** భౌగోళిక రాజకీయ క్రీడలో దీటుగా తలపడేందుకు కావాల్సిన సాధనా సంపత్తి భారత్ వద్ద తక్కువగా ఉందని ఓ ఫైనాన్షియల్ ప్లానర్ తాజాగా కామెంట్ చేశారు. ప్రమాదకర స్థాయిలో భారత దేశ బలహీనతలు ఉన్నాయని అన్నారు. డి. మురళీధరన్ అనే ఫైనాన్షియల్ ప్లానర్ పెట్టిన ఈ పోస్టు ప్రస్తుతం నెట్టింట తెగ ట్రెండవుతోంది భారత్ ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల గురించి ఆయన నిర్మొహమాటంగా ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. 'చైనాపై ఆంక్షలను అమెరికా ఇప్పటికీ అమలు పరచలేదు. వాయిదా వేస్తూనే ఉంది. ఎవరో గతంలో అన్నట్టు చైనా ఉత్పత్తుల సరఫరా నిలిచిపోతే అమెరికాలో టాయిలెట్ పేపర్‌కు కూడా కొరత ఏర్పడుతుంది. అమెరికా చైనాపై బాగా ఆధారపడి ఉంది. అమెరికాతో వాణిజ్య బంధం తెగిపోయినా చైనా లెక్క చేయదు. చైనా స్వావలంబన సాధించింది. అమెరికా తమకు పూర్తి వ్యతిరేకంగా మారినా చైనా మనగలుగుతుంది 'విదేశాల్లో రష్యా ఆస్తులపై ఆంక్షలు కొనసాగుతున్నా, వాణిజ్యంపై నిషేధం ఉన్నా దేశం నిలదొక్కుకోవడమే కాకుండా ఎదుగుతోంది. మనం చైనాను నమ్మలేము. చైనా ఉత్పత్తులు నిలిచిపోతే భారత్ కూడా స్తంభించే ప్రమాదం ఉంది. మేడ్ ఇన్ ఇండియా వస్తువుల్లో కూడా చైనా విడిభాగాలు ఉంటున్నాయన్నది వాస్తవం. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపి వేసినా ఆయుధ్ద సంపత్తి కోసం ఆధారపడక తప్పదు. ఆపరేషన్ సింధూర్‌లో కీలక పాత్ర పోషించిన ఎస్ 400 వ్యవస్థ కూడా రష్యా నుంచి దిగుమతి చేసుకున్నదే. మనకు నమ్మకమైన భాగస్వామి రష్యా మాత్రమే"భౌగోళికంగా మనం క్లిష్టమైన స్థితిని ఎదుర్కుంటున్నాము. తయారీ రంగంలో స్వావలంబన సాధించడంలో విఫలమయ్యాము. ప్రపంచంలో ప్రతి దేశంతో కయ్యం వచ్చినా చైనా, రష్యాలు తట్టుకుని నిలబడ గలవు. ఈ ఆటలో మనకు పెద్దగా మార్గాలు లేవు. ఇతర దేశాలపై చాలా ఆధారపడ్డాము. మనం మరింత శక్తిమంతంగా మారాలి' అని పోస్టు పెట్టారు. ఇది ప్రస్తుతం నెట్టింట తెగ ట్రెండవుతుండగా జనాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# రాజకీయ విలువలు లేని నేతలు !

రాజకీయమంటే పదవులు కావాలి. పదవి, హోదా ఉంటేనే ప్రజల గురించి మాట్లాడుతారు. ఎపిలో వైకాపానేత జగన్‌కు ఇది బాగా సరిపోతుంది. విపక్షనేత హోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేశారు. చివరకు హైకోర్టు గడప తొక్కారు. ఐదేళ్లు సిఎంగా పనిచేసిన వ్యక్తికి నిబంధనలు తెలియకపోవడం, అసెంబ్లీకి రాకపోవడం సిగ్గుచేటు. తనకు విపక్ష పదవి కావాలని దేబురిస్తున్నారు. బయట ఉండి విమర్శలు చేస్తున్నారు. నిజానికి రాజకీయాల్లో రోజురోజుకూ విలువలు పడిపోతున్నాయి. సిద్ధాంతాలు పక్కకు పోయాయి. ఎదుటి పార్టీని ఎలా దిబ్బతీయాలా అన్నదే ఇప్పుడు అన్నిపార్టీల ప్రథమ లక్ష్యంగా మారింది. అధికారంలో ఉంటే అక్రమాలకు పాల్పడడం, ఆస్తులు సంపాదించుకోవడం, ఓడితే ఎదుటి పార్టీని విమర్శించడం అలవాటు చేసుకున్నారు. బిఆర్‌ఎస్, వైకాపాలు ఇదే కోవలో ఉన్నాయి. తమ పాలనలో జరిగిన అవినీతి వ్యవహారాలపై మాత్రం మాట్లాడడంలేదు. ఇకపోతే కొందరు నేతలు అధికారం ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడ చేరిపోతున్నారు. విపక్ష పార్టీలు కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అధికార పార్టీని విమర్శించడం, ఐదేళ్ల తరవాత అదృష్టం ఉంటే మళ్లీ మనదే అధికారం అన్న ధోరణిలో రాజకీయాలు నెరపుతున్నాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి.. పరస్పర విమర్శలతో పబ్బం గడుపుకునే పరిస్థితిలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. అనేక విషయాల్లో జగన్ అధికార టిడిపిపై విమర్శలు చేస్తే సరిపోతుందని ఎదురుదాడికి దిగుతున్నారు. తన హయాంలో జరగిన పాపాలపై జగన్ ఏనాడూ విచారణ కోరుకోవడం లేదు. అందుకే రాజకీయాల్లో విలువలు లేవనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఇకపోతే తెలంగాణలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి, భ్రష్టు పట్టించిన బిఆర్‌ఎస్, ఎపిలో ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దివాళా తీయించిన జగన్






ఇప్పుడు ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల నేతలు తమ తప్పులను, అప్పులను కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడున్న ప్రభుత్వాలపై విరుచుకు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు, సిద్ధాంత భావజాలాన్ని కలిగి ఉండడం లేదు. తమ రాజకీయ అవసరాన్ని ప్రజల అవసరంగా చిత్రీకరించి కొందరు పార్టీలు మారుతున్నారు. దీనికి ఎవరూ మినహా యింపు కాదు. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. సుప్రీం తీర్పు ఇచ్చి సూచనలు చేశాక, తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని పార్టీమారిన పదిమంది ఎమ్మెల్యేలు బుకాయిస్తున్నారు. ఎంతటి నేతలైనా అధికారపార్టీలో చేరడానికి వెరవడం లేదు. రాజకీయనిబద్దత పక్కకుపెడుతున్నారు. అధికారపార్టీ అయితే తమ పబ్బం గడుపుకోవచ్చు. అందులో చేరడానికి సవాలక్ష కారణాలు చూపాల్సిన అసవరం లేదు. రాజకీయాల్లో విలువలు లేవని, వ్యక్తులకు పార్టీల పట్ల విశ్వాసం కన్నా పదవులపైనే మోహం ఉందనడానికి తాజా రాజకీయాలే ఉదాహరణ. ఇలా ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇకపోతే మోడీ పనితీరు నచ్చిందని, దేశానికి ఆయనే ఆశాజ్యోతి అని బిజెపి పార్టీలో చేరేముందు కొందరు ప్రవచానాలు వల్లిస్తున్నారు. గతంలో తెలంగానలో పలువురు బఆర్‌ఎస్‌లో చేరగా దానిని బిఆర్‌ఎస్ గర్వంగా చాటుకుంది. కానీ ఇప్పుడు తమ ఎమ్మెల్యేలు పార్టీని వీడేసరికి గగ్గోలు పెడుతోంది. ఇలా చేయడంలో కేవలం స్వార్ధ రాజకీయాలు తప్ప మరోటి కాదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ పదవులు అనుభవించి, పార్టీ అధినేత అడుగలకు మడుగులొత్తిన వారు అధికారం కోల్పోగానే అధికారంలో ఉన్న పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు.అనేక పదవులు అనుభవించి, రాజకీయం గా ఎదుగుదలకు కారణం అయిన పార్టీని, దాని అధినేతలను తిట్టాల్సినన్ని తిట్లు తిట్టి మరీ పార్టీలు మారుతున్నారు. ఇదంతా రాజకీయంగా తమ అవసరం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. రాజకీయ ఉనికి కోసం అనేక కారణాలు చూపుతున్నారు. అధికారంలో ఉన్నవారు రాజకీయ ఎత్తులు వేస్తూ వీరిని అక్కున చేర్చుకుంటున్నారు. పార్టీ మారదల్చు కుంటే మారాలి. అంతేగానీ వీడుతున్న పార్టీపై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరని నేతలు గుర్తించాలి. రాజకీయ అవసరార్థం ఎప్పుడు ఏదైనా మాట్లాడే అలవాటు మన రాజకీయ నేతలకు ఉంది. చాలామంది ప్రాంతీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు అవకాశం వస్తే ఢిల్లీ గద్దెను ఎక్కాలనే కుతూహలంతో ఉన్నవారు అనేకులు ఉన్నారు. ఏ పార్టీకి కూడా సిద్ధాంతం లేదన్నది తాజా పరిణామాలను బట్టి గమనిం చాలి. అధికారమే అన్ని పార్టీల సిద్ధాంతం. అధికారం ఉంటేనే నేతలు పార్టీని అంటిపెట్టుకుని ఉంటారు. లేకుంటే అధికారం ఉన్న పార్టీలోకి జంప్ అవుతారు. ఇందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. రాష్ట్రం ఏదైనా, పార్టీ ఏదైనా అధికారం ఉంటే అదే తమ పార్టీ అన్న ధోరణిలో నేతలు ఉన్నారు. ఇది రాజకీయ పార్టీల పతనానికి దారితీస్తోంది. ప్రజల సమస్యలపై పోరాడే అవకాశం లేకుండా చేస్తోంది. రాజకీయనేతలు నిబద్దత కోల్పోతే ఎక్కువ కాలం నేతలుగా మనలేమని గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఓ పదిమంది విపక్ష బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరిపై చర్యలు తీసుకోవాలని బిఆర్‌ఎస్ కోర్టుల చుట్టూ తిరుగుతోంది. చివరకు సుప్రీంకోర్టు బాల్‌ను స్పీకర్ కోర్టులో వేసింది. పార్టీ వీడిని వారికి స్పీకర్ నోటీసులు ఇచ్చి, విచారణ చేశారు. తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని అంటున్నారు. ఇక ఎపిలోనూ జగన్‌కు వీరవవిధేయులుగా ఉన్నవారు సైతం పార్టీని వీడుతు న్నారు. అధికారం పోవడంతో అధికార టిడిపి, జనసేనల్లో చేరుతున్నారు. వీరు కూడా సిద్ధాంతాలు, గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రధానంగా తెరమీదకు తీసుకుని వస్తున్నారు. నిజానికి ఫిరాయింపుల చట్టం పకడ్బందీగా లేకపోవడం, దానిని అమలు చేయాలన్న చిత్తశుద్ధి పాలకుల్లో లేకపోవడం వల్ల ఇష్టం వచ్చినట్లుగా పార్టీ ఫిరాయింపులు సాగుతున్నాయి. ఇందుకు అన్ని పార్టీలది ఒకటే సిద్ధాంతం. దీనికి ఎక్కడో ఒకచోట తెరపడాలి. పార్టీ ఫిరాయింపులు, అవకాశవాద రాజకీయాలపై ప్రజలు నిలదీయడం అలవాటు చేసుకోవాలి.

# విమర్శలతో పాపాలను కడక్కోలేరు

**• ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆర్**

**హైదరాబాద్,సెప్టెంబర్26:** బిఆర్‌ఎస్ విమర్శలు కోటలు దాటుతున్నాయి. ఓ వైపు హరీష్ రావు, మరోవైపు కెటిఆర్ చేస్తున్న విమర్శలు గురివింద సామెతను గుర్తు చేస్తున్నాయి. బంగారు తెలంగాణ జరిగివుంటే ఇన్ని సమస్యలు మళ్లీ ఎందుకు వచ్చాయన్నది ఆలోచించాలి. ఇకపోతే కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండడన్న విషయం అధికారంలో ఉన్నప్పుడే అందరికీ తెలుసు. అలాగే అధికారం కోల్పోయినా అలాగే వ్యవహరిస్తున్నారు. ఉద్యమ సమయంలో కూడా అదే ధోరణి కనబర్చారు. ఆయన నేరుగా ప్రజలను కలుసుకునే వీలు లేకుండా తన వైఖరిని ధృడపర్చుకున్నారు. అందుకే ప్రజలు ఆయనను కలవడానికి అవకాశం లేదు. ప్రజలను కలవకుండా,నేతలతో చర్చించకుండా బలమైన నేతగా ఎక్కువ కాలం మనలేరని కూడా రుజువు చేసుకున్నారు. గత పదేళ్ల ఆయన పాలనలో తనకు తానుగా నిర్మించుకున్న ఇనుపగోడల కారణంగా ప్రజల అవసరాలను గుర్తించలేక పోయారు. సమస్యలను ప్రస్తావిస్తే దాటవేతలు లేదా విమర్శలు ఎక్కువయ్యాయి. తెలంగాణ ఏర్పడ్డది మొదలు ప్రజల పక్షాలన నిలిచి పనులు చేసుకుంటూ పోతే ఇవాళ బిఆర్‌ఎస్ ఇంతగా ఇతర పార్టీలను విమర్శించాల్సిన అవసరం ఏర్పడేది కాదు. ప్రజలను పట్టించుకుని ఉంటే తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన నేతగా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. కానీ దాదాపు పదేళ్ల పాటు భరించారు. లాభం లేదనుకుని తీర్పు ఇచ్చారు. దీనిని బిఆర్‌ఎస్ నేతలు అర్థం చేసుకోవడం లేదు. తమ పదేళ్ల కాలంలో అంతా బ్రహ్మండంగా చేశామని డప్పు కొట్టుకుంటున్నారు. అందుకే అదేపనిగా విమర్శల ద్వారా ప్రజల్లో ఉండాలని చూస్తున్నారు. వీరు గతంలోనే ప్రజలకు దగ్గరగా ఉంటే ఆ పార్టీని ప్రజలు విస్మరించేవారూ కాదు. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఇంకా కాంగ్రెస్,టిడిపి, బిజెపిలను తిడుతూ, సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ పోతే ఓట్లు రాలే పరిస్థితి ఇప్పుడు కూడా లేదు. ఆరుదశాబ్దాల వివక్ష కారణంగా దెబ్బతిన్న తెలంగాణ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం చేయడానికి, చరిత్రలో ఒక విశిష్ట నాయకుడిగా నిలవడానికి వచ్చిన అవకాశాలను కెసిఆర్ తనకు తానుగా చేజార్చుకున్నారు. ఎందరో బలిదానాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా, ఆ విజయం తనదేనని కెసిఆర్ అన్నా ఎవరుకూడా పెద్దగా అభ్యంతరం చెప్పలేదు. ఒక ఆశయం కోసం సుదీర్ఘపోరాటం జరిపి, దాని విజయాన్ని ప్రజలంతా కెసిఆర్ చేతిలో పెట్టారు. అయితే కెసిఆర్ సిఎం అయ్యాక అధికారాన్ని సంఖ్యాబలాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజలకు పింఛన్లు, తాయిలాలు ఇస్తూ సాదాసీదా నాయకుడిగా మిగిలిపోయారు. ప్రజలు ఇలాంటి పందేరాలను కోరుకోలేదు. పనులు చేయాలని చూశారు. హామీలను అమలు చేసి కొత్త తెలంగాణకు తెరతీయాలని చూశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఆయన కులవృత్తులకు ఆర్థిక సాయం అందించినా అది ఓట్ల కోసం చేస్తున్న ప్రయత్నంగా నిరూపితమయ్యింది. ఓటుకునోటు పథకాలు అమలవు తున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడింది. చెరువుల పూడికతీత అంతా ఆర్భాటపు ప్రచారంగా సాగింది. మిషన్ భగీరథ కూడా అంతే. ఇలాంటి వాటి ద్వారా లబ్ది పొందాలనుకున్నప్పుడు పటిష్టంగా కార్యక్రమాలు అము చేసి ఉంటే బాగండేది. అవేవీ చేయకుండా కేవలం కేంద్రాన్ని,ఎదుటి వారిని తిట్టడం ఇప్పుడు రాజకీయ ప్రచారంగా మారింది. విమర్శలతో ఒనగూరే ప్రయోజనం సున్నా బిఆర్‌ఎస్ నేతలు తెలుసుకోవాలి. కవత పార్టీ నుంచి వెళ్లడానికి, ఆమె చేస్తున్న విమర్శలకు ముందు సమాధానం చెప్పాలి. కెసిఆర్ కూడా ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావాలి. తమ హయాంలో జరిగిన తప్పులను గుర్తించి చర్చించాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు.





# ఆర్థిక వృద్ధిపై మొండి బకాయిలదెబ్బ

**• ఎగవేత దారుల్లో కనిపించని భయం**

**• సామాన్య ఖాతాదారులే బలిపశువులు**

**ముంబయి,సెప్టెంబర్26:** పెద్దలు ఎగవేసిన మొత్తాల కారణంగా సామాన్యులకు గుదిబండగా మారింది. సామాన్యులు రూపాయి బాకీ ఉన్నా ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకర్లు పెద్దల అప్పులపై నోరు మెదపడం లేదు. మొండి బాకీల భారం సామాన్యులపై భారీగా పడుతోంది. వాటి నష్టాన్ని పూడ్చుకోవడానికే అన్నట్లుగా బ్యంకులు ఖాతాదారులపై ఇష్టం వచ్చినట్లుగా ఛార్జీలు వేస్తున్నారు. కొన్ని కేసుల్లో రుణగ్రహీతలను వదిలి బ్యాక్ అధికారులను బాధ్యులను చేస్తున్నారు.అక్రమ రుణాలకు సహకరించిన బ్యాంక్ అధికారులు మాత్రం ఊచలు లెక్కిస్తున్నారు. ఇలాంటి వారి భరతం పట్టే ఉపాయాలు ఆలోచించడం లేదు. తాజాగా బ్యాంకుల్లో దోపిడీ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాకట్టు బంగారాన్నిమాయం చేస్తున్నారు. నకిలీ బంగారంతో రుణాలు ఇప్పిస్తున్నారు. బ్యాంక్ ఖాతాల్లో ఉన్న నగదను మార్చేస్తున్నారు. ఇవి కొత్త తరహా మోసాలు బయట పడుతున్నాయి. సామాన్యుల రుణాల విషయంలో ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకులు పెద్దల విషయంలో మిన్నకుంటున్నారు. ఇకపోతే ఆయా బ్యాంకులు విధిస్తున్న ఛార్జీలు చూస్తే బ్యాంక్ ఖాతా లేకపోవడమే ఉత్తతమని ప్రజలు భావిస్తున్నారు. మరోవైపు పాతబకాయిల వసూలుకు సంబంధించి నిర్దుష్ట విధానం అవలంబించడం లేదు. మొండి బకాయిదారుల పేర్లను వెల్లడించాలని గతంలో సుప్రీం ఆదేశించినా ఎందుకనో ఆర్‌బిఐ ముందుకు రావడం లేదు. మొత్తంగా మొండి బకాయిల దెబ్బకు బ్యాంకుల నడ్డి విరుగుతోంది. దేశంలోని 50 అతిపెద్ద రుణ ఖాతాల మొండి బాకీల వల్ల వివిధ బ్యాంకులు దాదాపుగా రూ.2.4 లక్షల కోట్లు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ గతంలోనే విశ్లేషించింది. ఈ నివేదిక ప్రకారం యాబై కంపెనీలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బాకీలుగా మారిన మొత్తంలో 60 శాతం మేర రద్దు చేసుకోవాల్సిన దుస్తితి నెలకొంది. వీటి మొండిబకాయిలు రూ.4 లక్షల కోట్ల మేర ఉన్నాయి. 50 కంపెనీల్లో 30 శాతం అప్పులు మెటల్ రంగానివే అని గుర్తించారు. నిర్మాణ రంగం 25 శాతం, విద్యుత్ 15 శాతం చొప్పున బ్యాంకులకు నిరర్థక ఆస్తులను మిగిల్చాయి. బ్యాంకుల మొత్తం మొండి బాకీలు రూ.8 లక్షల కోట్లలో ఈ 50 కంపెనీల వాటా దాదాపుగా సగం మేర ఉన్నాయి. మొత్తం నిరర్థక ఆస్తుల్లో కనీసం సగానికి పైగా రుణాలు ఈ రంగాలివే. భారత జిడిపిలో ఇవి 5 శాతం. ఆర్థిక విలువ ఆధారితంగా ఈ రైటాఫ్ విలువను లెక్కించామని క్రిసిల్ రేటింగ్స్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. చివరిగా తీసుకునే రైటాఫ్ విలువ, బ్యాంకుల అంచనాలు, సబ్సిడరీలు వాల్యుయేషన్, కమోడిటీతో మిలితమయ్యే రంగాల ధరల అవుట్‌లుక్‌తో ప్రభావితమై ఉంటుందని క్రిసిల్ వివరించింది. ఈ కంపెనీలన్నీ వ్యాపారంలో సమగ్రత కలిగిలేవని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న బ్యాంకింగ్ రంగంలో నూతన విధానాలు అమలు చేయడంలో ఆలస్యం వల్ల బ్యాంకులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

# నిష్కామక కర్మ !
# (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల,సెప్టెంబర్26:** యవ్వనంలో ఉంటే ముసలితనం వచ్చేస్తుందని భయపడతాం. ధనవంతులమైతే అనుకోకుండా పేదవాళ్లమై పోతామేమో అని భయపడతాం. ఏ స్థితిలోనూ భయం కలిగించనిది ఒకే ఒక్కటి. అదే వైరాగ్యం. 'నాకు అక్కర్లేదు!' అనుకునే వాడు ఉన్నంత నిర్భయంగా మరెవ్వడూ ఉండడు. 'నాకిది కావాలి!' అనుకుంటే వంద రకాల తాపత్రయాలు పడాల్సిందే. శివుడు మన్మథుని గర్వాన్ని నిర్మూలనం చేశాడు. మనం కూడా శివ భక్తులమై సంసారంలో ఉంటూనే కామవాంఛలను జయించాలి. అది గ్రహిస్తే యాభై ఏళ్లు దాటే సరికి కాస్త నెమ్మదిగా వైరాగ్య మార్గంలో పడతాం. అప్పుడు నిర్భయంగా ఉండగలుగుతాం. జీవితంలో ఏదైనా భయం కలిగించేదే. పాండిత్యం సంపాదిస్తే, అంతకన్నా ఎక్కువ పాండిత్యం ఉన్న వాడు వస్తాడని భయపడతాం. అందంగా ఉంటే ఈ అందం దెబ్బతింటుందేమోనని భయపడతాం. ఆ గర్వాన్ని జయించాలంటే పార్వతీపరమేశ్వరులిద్దరినీ మనం ఆశ్రయించాలి. నారదుడు మొదలుకుని ముఖ్యమైన మునులందరూ నిరంతరం భగవంతుని ధ్యానంలో గడిపారు. వారి మనః పద్మాలలో శివుడు తుమ్మెదలా విహరిస్తున్నాడు. మనమూ అలా నిరంతరం భగవంతుని ధ్యానంలో గడుపుదాం. మనస్సులో భక్తి తప్ప మరేమీ ఉండకూడదు. 'అంతా నువ్వే!' అని భగవంతుణ్ణి వేడుకోవాలి. దేశం బాగుపడటానికి, జీవితం బాగుపడటానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం లేదు. శంకరాచార్యుల నుంచి వివేకానందుల వరకు ఇదే ఆచరించి చూపారు.



హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక




# బత్తలపల్లి మండలం అప్రాచెరు గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహణ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశీస్సులతో అప్రాచెరులో వైద్య శిబిరం

**బత్తనపల్లి :**ధర్మవరం ప్రజలకు ఆరోగ్య భద్రతే మా లక్ష్యం గ్రామీణులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వెనకడుగు లేదు సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ఆరోగ్యరంగం అభివృద్ధి దిశగా హరీష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మరియు బెంగళూరు వైట్ ఫీల్డ్ వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో, స్వస్థ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా అప్రాచెరు గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మీడియాతో మాట్లాడుతూ %-% ధర్మవరం శాసనసభ్యులు మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా రాజీ లేని పోరాటం చేస్తున్నారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటు వైద్య సేవలు అందించడమే ఆయన ప్రధాన ధ్యేయం అని పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో, మా సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ద్వారా







మరియు వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఉచిత వైద్య సౌకర్యాలు అందిస్తున్నాం. గత నెలలో ధర్మవరం నియోజకవర్గంలో మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న అనేక మందికి బెంగళూరులో ఉచిత శస్త్రచికిత్సలు చేయించాం. వారు సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవడానికి మంత్రి ప్రత్యేక చొరవ చూపారు. ఇవాళ అప్రాచెరు గ్రామంలో నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరంలో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలతో పాటు, మందుల పంపిణీ కూడా చేపట్టాం. పెద్ద వ్యాధులు గుర్తించిన వారికి వైదేహి హాస్పిటల్‌లో ఉచితంగా ఆపరేషన్లు చేయించే సదుపాయం కల్పించాం అని వివరించారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రజలకు పెద్ద సహాయకారిగా నిలుస్తున్నాయి. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యవేక్షణలో వైద్యరంగంలో విశేష అభివృద్ధి జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాలకే నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా ఆయన కృషి చేస్తున్నారు. ఈ విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామాల్లో ఆరోగ్య సదుపాయాలను మరింతగా విస్తరించనుంది అని అన్నారు.

# ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ మీడియాతో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

## ఏలూరు అభివృద్దే ధ్యేయం. ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఏలూరు, సెప్టెంబర్ 26..**ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, జిల్లా అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామ న్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరులోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ప్రజల నుండి వచ్చిన వినతులు స్వీకరించారు. సమస్యల తక్షణ పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సి. ఎం. ఆర్. ఫ్. చెక్కుల పంపిణీ: 37 మందికి 17.5 లక్షలు విలువైన సీ.ఎం.ఆర్. ఫ్. చెక్కులను అందించిన ఎంపీ వారి యోగక్షేమాలనుఅడిగి తెలుసుకున్నారు. అనంతరం ?బాదంపూడి ఎస్సీ కాలనీ గ్రామస్థులు ఎంపీను కలిసి ప్రతిపాదిత రైల్వే గేట్ రా.ఓ. బి. వల్ల పేదల ఇళ్ళు కోల్పోతున్న పరిస్థితిని ఎంపీ కి వివరించారు. దీనిపై స్పందించిన ఎంపీ రైల్వే అధికారులతో చర్చించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు.జీలుగుమిల్లి వద్ద నేవీ ఆయుధాగారం ఏర్పాటు జిల్లాకు వరం వంటిదని, ఈ ప్రాజెక్టు వల్ల పోలవరం నియోజకవర్గంతో పాటు ఏలూరు జిల్లాకు కూడా పేరు వస్తుందన్నారు. దేశంలో ఎన్నో ఆయుధ డిపోలు ఉన్నాయి, భద్రతాపరంగా ఎటువంటి ముప్పులేదు, కేవలం 1166






ఎకరాల్లోనే ఈ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తున్నారు, భూమి కోల్పోయే రైతులకు ఆర్ మరియు ఆర్ ప్యాకేజీ కింద పరిహారం చెల్లిస్తామని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. గిరిజనులు ఎక్కువగా ఉండే వెనుకబడ్డ పోలవరం ప్రాంతం కూడా పట్టణాలతో సమంగా అభివృద్ధి చెందాలని, అక్కడి యువతకు ఉపాధి అవకాశాలు లభించాలనే ఉద్దేశంతోనే జీలుగు మిల్లి ప్రాంతంలో ఈ డిపో పెట్టాలని నిర్ణయించామన్నారు. అపోహలతో అభివృద్ధి కార్యక్రమాలకు ఎవరూ అడ్డుపడొద్దని విజ్ఞప్తి చేస్తున్నామని, గిరిజనులకు కూడా విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు లభించాలనేదే మా ధ్యేయం అని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.ఏలూరు జిల్లా అభివృద్ధి కార్యక్ర మాలపై ఇప్పుడు రాష్ట్రమంతా చర్చించే పరిస్థితి వచ్చిందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో ఎన్. డి.ఎ.ప్రభుత్వం రాష్ట్ర సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తోందన్నారు. ఢిల్లీ లో కేంద్ర మంత్రులతో మాట్లాడి పొగాకు, పామాయిల్ రైతులకు మంచి గిట్టుబాటు ధర లభించేట్ల చేయడంతో రైతులు కూడా సంతోషంగా ఉన్నారని ఎంపీ చెప్పారు.ఏలూరు పార్లమెంట్ పరిధిలో ?13 ఆర్వోబీలకు అనుమతులు వచ్చాయి. త్వరలో పనులు ప్రారంభం అవుతాయి. రైల్వే గేట్ల వద్ద ప్రజల కష్టాలకు తెరపడనుందన్నారు. ఈ వర్షాకాలం తర్వాత రోడ్ల పనులపై దృష్టిసారిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పోలవరం ప్రాజెక్ట్ పనులు లేటు అవ్వటంతోపాటు, ప్రాజెక్ట్ వ్యయం పెరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబుగారు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా 2027 కి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

# ఎస్కే యూనివర్సిటీలో గతంలో జరిగిన 21 అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు ప్రభుత్వ నిబంధనల మేరకే జరిగాయా పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి :**జస్టిస్ హనుమంతు కమిటీ చెల్లదని చెప్పినా ఈ పోస్టుల భర్తీ చేశారు ఏ విధంగా చేశారో ప్రభుత్వం ద్వారా వివరాలు వెల్లడించండని అనంత ఎస్కే యూనివర్సిటీలో 2019 బి2019 కాలంలో ఎలాంటి రూల్స్ పాటించకుండా పదోన్నతులు ఎలా ఇచ్చారో తెలపండి. కోరారు ఎస్కే యూని వర్సిటీ బోధన సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిరాయలసీమలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో గతంలో మాజీ వైస్ ఛాన్స్ లర్ ఆధ్వర్యంలో ఈసీ అనుమతి లేకుండా ఎలాంటి నిబంధనలు పాటించకుండా 21 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించింది ఇది వాస్తవమేనా? ఈ ఈ పోస్టుల అక్రమ నియమకాలపై అవకతవకలపై గత ప్రభుత్వంలో వేసిన జస్టిస్ హనుమంతు కమిటీ ఈ నియమకాలు చెల్లవని ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలు వాస్తవమేనా ? వీటిపై పూర్తి సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. విజయవాడలోని శాసనసభ సమావేశాల సందర్భంగా శుక్రవారం ఎస్కే యూనివర్సిటీ లో గతంలో జరిగిన తప్పిదాలపై ,మరియు పోస్టుల భర్తీ ,విద్యార్థులు ,బోధన సిబ్బంది సమస్యలపై పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. గతంలో జరిగిన 21 అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు చెల్లవని జస్టిస్ హనుమంతు కమిటీ నివేదికలు ఇచ్చినప్పటికీ ఈ పోస్టులను తిరిగి ఎలా రెగ్యులర్ చేశారో మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 2019 2024 మధ్యకాలంలో ఎలాంటి నియమా నిబంధనలు పాటించకుండా ఇదే యూనివర్శిటీలో కొందరికి అసిస్టెంట్ ప్రొఫెసర్లను అసోసియేట్ ప్రొఫెసర్లగా ,అసోసియేట్




ప్రొఫెసర్లను ప్రొఫెసర్లగా పదోన్నతి కల్పించారు. వీటిపై ప్రభుత్వం తగిన విచారణ జరపాలని కోరుతున్నాను. అలాగే వీటికి ఎలాంటి నియమా నిబంధనలు పాటించకుండా ఈసీ పర్మిషన్ లేకుండా ఇంటర్నల్ సర్కిల్ వేయించి ఇంటర్ యాక్షనల్ స్క్రూ టి నీ చేయకుండా పదోన్నతులు కల్పించింది వాస్తవమేనా? అలాగే అసోసియేట్ ప్రొఫెసర్ గా నియమించాలి అంటే 90 పాయింట్లు కలిగి ఉండాలి. ప్రొఫెసర్ కు 120 పాయింట్లు కలిగి ఉండాలి. వీటికి ఒక ఇంటర్నల్ కమిటీ ను విసి ఆధ్వర్యంలో నియమించి ఆ కమిటీ ద్వారా ఈ పోస్టుల్లో అర్హత కలిగిన వారికి సెలెక్ట్ చేసి ఆ తర్వాత వీరికి నియామక ఆర్డర్ ఇస్తారు .ఇవేవీ ఇందులో పాటించలేదనీ ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. ఏ నియామ నిబంధనలు ఏమీ పాటించకుండా ఈ పోస్టుల్లో ఏ విధంగా నియమించారో సమగ్ర వివరాలు వెల్లడించాలని ప్రభుత్వం ద్వారా రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగాకోరారు.ఎస్కేయూనివర్సిటీలో సుమారు 230 బోధన పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. వీటిలో 45 పోస్టు మాత్రం భర్తీ చేశారని ఇంకా 1085 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వం ఇస్తే తీసుకొచ్చారు ఈ పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారో తెలపాలని ప్రభుత్వం ద్వారా విద్యాశాఖ మంత్రిని కోరారు.అదేవిధంగా శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో 2014 నుంచి 19 మధ్య కాలంలో సుమారు 4000 పైచిలుకు అడ్మిషన్లు ఉండేవని ప్రస్తుతం 800 కు పడిపోయాయని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా 34 శాతానికి డిగ్రీ అడ్మిషన్లు పడిపోయాయని వీటిని పెంచడానికి ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకునే అవకాశం ఉందా అని ఎమ్మెల్యే ఫల సింధూర ప్రభుత్వం ద్వారా విద్యాశాఖ మంత్రిని కోరారు అదేవిధంగా ఎస్కే యూనివర్సిటీలో 20 ఏళ్లుగా సుమారు 280 మంది టైం స్కేల్ కింద ఉద్యోగులు పనిచేస్తున్నారని వారిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం ద్వారా సంబంధిత శాఖ మంత్రిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమాధానం ఇస్తూ గతంలో శ్రీకృష్ణదేవ రాయ యూనివర్సిటీ లో జరిగిన నియామకాలపై మాకు అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం తగిన విచారణ చేస్తోందని ,కోర్టులో కేసులు ఉన్నందున కొంత ఆలస్యం అవుతోందని అన్నారు. డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పెంచడానికి ఏ విధంగా చేయాలో ఉన్నతాధికారులతో చర్చించి డిమాండ్ ఉన్న కోర్సులు విద్యార్థుల లో నైపుణ్యాలను పెంచి విద్యా ప్రమాణాలను పెంపొందిస్తామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్శిటీలో 3282 పోస్టులు ఖాళీగా ఉన్నాయని కొన్ని కోట్ల కేసులు ఉన్నందువల్ల కొంత ఆలస్యమైం దనీ వీటికి వంద రోజుల లక్ష్యంగా ప్రణాళిక పెట్టుకొని వాటిని అధిగమించి యుద్ధ ప్రాతిపదికన పోస్టుల భర్తీ చేపడతామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.

# చీకటి వ్యాపారం కు మూడు పువ్వులు ఆరు కాయలు ...

## గ్రామ శివారు తోటలో డంపు చేయడం గుట్టుచప్పుడు కాకుండా జిల్లా సరిహద్దు దాటించడం ..

**గార్లదిన్నె:** గార్లదిన్నె మండల పరిధిలోని పలు గ్రామాలలో రేషన్ బియ్యం కొనుగోలు దారులకు వారి వ్యాపారం కు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతుంది ఎక్కడైనా గ్రామాలలో బియ్యం కొనిన వెంటనే వారి వారి ఆటోలలో సాయంత్రం సమయంలో వారి గమ్యస్థానం గ్రామ శివారులో పండ్ల తోటలలో డప్పు చేసుకున్నటువంటి బియ్యం ప్యాకెట్లను ఒక చోటుకు చేర్చుకొని గుర్తుచప్పుడు కాకుండా రాత్రి సమయాలలో ఐచర్ బులోరో లో వంటి వాహనాలలో లోడు చేసుకొని జిల్లా సరిహద్దు దాటించడమే వీరి పనిగా నిర్ణయించుకున్నారు మండల కేంద్రం దాటితే ఒకరేటు జిల్లా కేంద్రం దాటిస్తే మరొకరేటుగా రేటు ఫిక్స్ చేసుకున్న తర్వాతనే బియ్యం సరఫరా కొనసాగుతాయి రాత్రి సమయాలలో ఎవరి కంటా పడకుండా ఇతర ప్రాంతాలకు తరలించిన వెంటనే వారి డబ్బులను వారి కమిషన్ను తీసుకున్న తర్వాత కింద స్థాయి వ్యాపారస్తులతో ఈరోజు ఫలానా రేటు అని ఫిక్స్ చేసి డబ్బులను వాటాలుగా పంచుకోవడం కొనసాగుతుంటాయి ఇంత దందా







కొనసాగుతున్న ఎవరు కనిపెట్టలేరా అంటే జాతీయ రహదారిలో వారి మనుషులను కాపలాగా ఉంచుకొని పోలీస్ అధికారులు గానీ విజిలెన్స్ ఆఫీసర్స్ గాని ఎవరైనా వస్తున్నారన్న సమాచారాన్ని వారి ఇన్ ఫార్మర్స్ ద్వారా తెలుసుకొని రవాణా అను కొద్దిసేపు పక్కన వాహనాన్ని నిలుపుదల చేసుకొని అధికారులు వెళ్లిన వెంటనే అత్యంత వేగంగా రేషన్ బియ్యం వాహనాలు హైవేలలో సరిహద్దులు దాటుతుంటాయి అయితే గ్రామీణ ప్రాంతాలలో మాత్రం ధరలను16 నుండి 18 వరకు అతి తక్కువ ధరతో కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలలో50 నుండి 60 రూపాయల వరకు విక్రయిస్తూ ఎవరైనా ఇదేమి రేట్ అని గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రశ్నిస్తే రానుపోను ట్రాన్స్పోర్ట్ ఖర్చులు ఆటో చార్జీలు లోడింగ్ చేసే హమాలీలు ఖర్చులు ఇవన్నీ పోను మాకు ఏమీ మిగులుతుంది రెండు రూపాయల తప్ప అన్న విధంగా ఈ రేషన్ మాఫియాను కొనసాగిస్తున్నారు అయితే ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు దృష్టిచారించి ఈ రేషన్ మాఫియా వారిని కట్టడి చేయాలని పలువురు కోరుకుంటున్నారు

# ధర్మాజీగూడెం రోడ్లకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మ గూడెం టిడిపి నాయకులు రోడ్లు పూడిపించారు





**ఏలూరు జిల్లా :**గుర్తులు పూడించిన ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీగూడెం మెయిన్ రోడ్డు భారీ గోతులు పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండడంతో గౌరవ ఎమ్మెల్యే శ్రీ సొంగ రోషన్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మాజీగూడెం సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ సుధాకర్, టిడిపి నాయకులు వేంపాటి రాధికప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు మోరంపూడి ప్రసాద్, టిడిపి జిల్లా కార్యదర్శి చెరువుగట్టు రామ్మోహన్ రావు, ఏలూరు జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి కందుల కేశవరావు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గర ఉండి గ్రావెల్ తో గుంతలు పూడ్చించి రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా వాహనదారులు తమ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రోషన్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పశువర్ధక శాఖ తరపున శెట్టి సీతారామ్ బాబు ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరమును





**మదనపల్లి :**అంగళ్ళు గ్రామం, కమతం పల్లి నందు నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా మదనపల్లి ఉప సంచాలకులు శ్రీ డా!! శ్రీనివాసులు నాయుడు అంగళ్ళు సహ సంచాలకులు శ్రీ డా!! శ్రీధర్ , మరియు అంగళ్ళు డా!!నవీన్ కురబలకోట మరియు ముదివేడు డాక్టర్స్ శ్రీ సుజనాశ్రీ నవ్యశ్రీ మరియు సిబ్బంది అశోక్, సుధాకర్ లు పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో పశువులకు గాలి కుంటూ వ్యాదికి టీకాలు వేయడం జరిగినది, అలాగే పశువులకు నట్టు నివారణ మరియు పీరుదుల నివారణ మందును స్ప్రే చేయడం జరిగినది,డా!!శ్రీనివాసుల నాయుడు మాట్లాడుతూ పాడి రైతులకు చూడి ఆవుల సంరక్షణ మోడీతల సంరక్షణ గురుంచి వివరించడం జరిగినది, ఈ కార్యక్రమం లో కరబలకోట మండల యువత అధ్యక్షులు శెట్టి సీతారామ్ బాబు, మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేశారుద

# ఎన్.ఎస్.యూ.ఐ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగ మధు యాదవ్ కి ఘన స్వాగతం





**పీలేరు, :**యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా నియమితులై మొట్టమొదటి సారి పీలేరు కు విచ్చేసిన నాగ మధు యాదవ్ కి ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మధు యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు రాబోతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే నేతలకు తగిన గుర్తింపు లభిస్తుందని అందుకు తానే ఒక నిదర్శనం అని స్పష్టం చేశారు.అలాగే, యువత దేశ భవిష్యత్తు అని, వారిని సక్రమంగా నడిపించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు. విద్యార్థి యువజన ఉద్యమాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారం, విద్యా వైద్య రంగాలలో సంస్కరణలు, రైతుల సంక్షేమం, బలహీన వర్గాల అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి యూసఫ్, ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్ , నాగ సాయి, రెడ్డికుమార్,భారత్,రెడ్డి, ముబారక్ , రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ తోపు క్రాస్ లోవాణి పెయింట్ షాప్ ప్రారంభోత్సవం

**కురబలకోట :**కురబలకోట మండలంలోని సర్కార్ తోపు క్రాస్ లో వాణి పెయింటింగ్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో భాగంగా కదిరి రోడ్డు సర్కార్ తోపు నందు నూతనంగా ప్రారంభించినటువంటి వాణి బర్జర్ పెయింట్ పెయింట్ షాప్ గురువారం సాయంత్రం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భాగంగా



బర్జర్ కంపెనీ హర్ష బి డి ఓ బాలాజీ ఎస్ ఓ రమేష్ నాయక్ డి జి మాట్లాడుతూ ఇంటీరియర్ ఎక్స్టీరియర్ వాటర్ ప్రూఫ్ పెయింటర్లకి ప్రోడక్ట్ గురించి వివరించారు డీలర్ ప్రశాంత్ మాట్లాడుతూ బర్జర్ కంపెనీ పెయింట్స్ అన్ని లభిస్తాయి అని చెప్పారు కురబలకోట తేట్టు అంగళ్లు రెడ్డివారిపల్లి సిటిఎం ముదివేడు అన్ని గ్రామాలు నుండి వచ్చిన పెయింటర్లు ఈ సమావేశంలో మేస్త్రీలు పెయింటర్లు కాంట్రాక్టర్లు అందరూ పాల్గొన్నారుద

# వడ్డెర్లకు రాయల్టీలో పూర్తి మినహాయింపునివ్వండి రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి ప్రతినిధి :26:**అనంతపురం సత్యసాయి జిల్లాలో చాలామంది వడ్డెర కులస్తులు నిరుపేదలుగా ఉన్నారని వీరికి రాయల్టీలో మినహాయింపు ఇవ్వాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ప్రత్యేకంగా కోరారు. విజయవాడలో జరుగుతున్న శాసనసభ సమావేశంలో శుక్రవారం వడ్డెర్ల సమస్యలపై అసెంబ్లీలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చాలామంది వడ్డేర్లు నిరుపేదలుగా ఉంటూ పగలంతా రాళ్లు కొట్టి జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఎన్టి రామారావు ఎంతో మంచి ఉద్దేశ్యంతో వడ్డెర్లకు రాయల్టీని పూర్తిగా మినహాయించారని గుర్తు చేశారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఒక్కొక్క ట్రాక్టర్ పై రూ.1000 రూపాయలు రాయల్టీని విధించారని ప్రస్తావించారు. వడ్డెర్లు రోజంతా పనిచేస్తే 1000 రూపాయలు మాత్రమే కూలి వస్తుందని ఈ రాయల్టీ విధించడం వల్ల వారికి వచ్చే కూలీ వారికి ఏమాత్రం మిగలకుండా వారి కుటుంబ పోషణకు చాలా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వడ్డెర్ల జీవనభృతికి అడ్డంగిగా మారిన రాయల్టీని మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు.

## హెూం స్టే పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్



**అల్లూరి జిల్లా :** పాడేరు, అరకు, రంపచోడవరం, నియోజకవర్గాలలోని గిరిజన గ్రామాల్లో చేపట్టిన హెూం స్టే పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో గురువారం కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ప్రధానకూడళ్ళ వద్ద 50 సెంట్లు నుంచి ఎకరం వరకు భూములు సేకరించాలన్నారు. పర్యాటకులకు మౌలిక సదుపాయాలు, ఇతర అభివృద్ధి పనులకు ఈ భూమిని వినియోగించాలన్నారు.

## వై రామవరం: నరకానికి చిరునామా ఈ రోడ్డు



**అల్లూరి జిల్లా** రామవరం మండలం యార్లగడ్డ – యం భీమవరం రోడ్డు నరకానికి చిరునామాగా చెప్పవచ్చు, వర్షాకాలం వచ్చిందంటే ఈ గ్రామాలు ప్రజలు పడే ఇబ్బందులు వర్ణనాతీతం, కొండ సమీపంలో ఉన్న రెండు కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాలంటే భయం వేస్తుందని ఇక్కడ ప్రజల ఆవేదన చెందుతున్నారు. మట్టిరోడ్లో వాహనాలు జారిపడి ప్రమాదాలు బారిన పడుతున్నారని వాపోయారు. బైక్స్ రిపేర్ కు గురవుతున్నాయని,అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## రామపురం మండలం సాక్షి రిపోర్టర్ గా చిట్లూరు నాగార్జున నియామకం



**రామాపురం సెప్టెంబర్ 26 :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం సాక్షి రిపోర్టర్ గా చిట్లూరు నాగార్జున ను శుక్రవారం నూతనంగా నియమించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సాక్షి రిపోర్టర్ నాకు సహకరించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తూ, రామాపురం మండల నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి పేద బడుగు బలహీన అన్ని వర్గాల ప్రజలు కోసం సాక్షి రిపోర్టర్ ఎప్పటికీ అందుబాటులో ఉంటూ సేవలను ప్రజల కొరకు అందించాలని మనసారా కోరుకుంటున్నాను.

## కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారంకు కాటేగర్ శంకరరావు ఎంపిక



**హైదరాబాద్:** హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సమాజసేవకుడు కాటేగర్ శంకరరావు గారుకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవా పురస్కారం లభించనుంది. ఈ పురస్కారం అఖిలభారత పద్మశాలి సంక్షేమ సంఘం స్థాపించబడింది. ఈనెల సెప్టెంబర్ 27న తెలంగాణ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, కేంద్ర గ్రంథాలయ అధ్యక్షులు డా.రియాజ్ అలీ, పద్మశ్రీ డా.కొలకలూరి ఇనాక్ ల చేతుల మీదుగా ప్రదానం కానుంది. ఈ కార్యక్రమంలో కవి సమ్మేళనం నిర్వహించబడును. శంకరరావు గారు 40 ఏళ్లకు పైగా సమాజసేవలో అహర్నిశలు కృషి చేశారు. సహస్ర అర్జున క్షేత్రీయ (ఎస్ఎస్‌కే) కార్యదర్శిగా పనిచేస్తూ, వేలాది ఉచిత వివాహాలు నిర్వహించారు. మహిళా కళాశాలలు, హైస్కూలులు స్థాపించి వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్య అందించారు. ఆర్థిక సహకార మండలి ద్వారా వెనుకబడిన కుటుంబాలకు రుణాలు అందించి, వారిని ఆర్థికంగా అభివృద్ధి దిశగా నడిపించారు. తెలంగాణ ఉద్యమం రెండు దశల్లోనూ చురుకుగా పాల్గొన్న ఆయన సేవలను గుర్తించి ఈ గౌరవం అందిస్తున్నారు. ఈ సందర్భంగా అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు తుమ్మ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సూరేపల్లి రవికుమార్ మాట్లాడు తూ, "శం కరరావు గారి సేవ లు సమాజానికి గర్వ కారణం అని భవిష్య త్తులో మరిన్ని గౌ రవాలు లభించాలని ఆశిస్తు న్నామని తెలిపారు.

## చింతలపూడి టీ నర్సాపురం మండలాల్లో ఎక్సైజ్ శాఖ అధికారులు సారా భట్టీలపై దాడులు







**ఏలూరు జిల్లా :**డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ,ఏలూరు శ్రీమతి. అండ్బి.శ్రీలత మేడం గారు , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ,ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు శ్రీ.అండ్ కె.వి.ఎన్.ప్రభు కుమార్ గారు , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు ఏ.ఆవులయ్య వారి ఆదేశాల ప్రకారము దసరా పండగ సందర్భంగా ఇచ్చిన రైడ్ షెడ్యూల్ లో భాగంగాచింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో, ఏలూరు ఎక్సైజ్ ఈజీఈ జి. పాండురంగారావు వారిఆధ్వర్యంలో చింతలపూడిఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మరియు సిబ్బంది, ఏలూరు, భీమడోలు ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది, కలిసి చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం, ఎర్రగుంటపల్లి గ్రామాలలో మరియు టీ నర్సాపురం మండలం కృష్ణాపురం, నాయకులగూడెం, మధ్యాహ్నపు వారి గూడెం గ్రామాలలో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా నాగిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన బాణావతి నాగమణి అనే మహిళకు సంబంధించిన (5) లీటర్లు నాటు సారాయిని స్వాధీనపరచుకొని మరియు ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన గొలిశెట్టి రోజా అనే మహిళ వద్ద నుండి రెండు లీటర్ల నాటు సారాయిని స్వాధీన పరుచుకుని వారిద్దరిని అదుపులో తీసుకొని, వారిపై కేసులు నమోదు చేయడమైనది! దసరా సందర్భంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నాటు సారాయి స్థావరాలపై దాడులు ముమ్మరంగా జరుగుతాయని తెలియజేయడమైనది. ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ SI J. జగ్గారావు మరియు వారి సిబ్బంది, ఏలూరు ఎన్ఫోర్స్మెంట్ సి ఐ ఫణి కుమార్ మరియు వారి సిబ్బంది, ఏలూరు ఎక్సైజ్‌స్టేషన్ సిబ్బంది మరియు భీమడోలు ఏ ఈ ఎస్ ఎక్సైజ్ ఎక్సైజ్ష్టేషన్ సిబ్బంది పాల్గొన్నారని ఏలూరు జిల్లా ఎక్సైజ్ ఏ ఈ ఎస్ అయిన పాండు రంగారావు గారు తెలిపినారు!

# ఐ ఎ ఎస్ అధికారి కె ఎస్. శర్మ- కరీంనగర్ శ్రేయోభిలాషి శర్మ

**కరీంనగర్ కలెక్టర్ గా పనిచేసిన జ్ఞాపకాలు-పలువురి సంతాపం!**









**కరీంనగర్ :** కరీంనగర్ ఉమ్మడి జిల్లా కలెక్టర్ గా సమర్థవంతంగా పనిచేసి, ఆ పేరును ఇప్పటికీ ఈ జిల్లా ప్రజలు మరిచిపోలేదనడానికి కారణం నిత్యం పిలుచుకొనే రీతిగా 'శర్మానగర్' అనే ఒక కాలనీ కరింనగర్ పట్టణంలో వెలసింది. అది కరీంనగర్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న కొత్త కాలనీకి ఆయన పేరు ఆత్మీయంగా ప్రేమతో అక్కడి కాలనీ వాసులు పెట్టుకొన్నారు. ఒక నిజాయితీ పరుడైన ఉన్నతాధికారిని ఎప్పుడూ ఎక్కడా చూడలేదన్న ప్రశంసలు ఆయన జీవితాన్ని పరిశీలిస్తే తెలుస్తుంది. సమున్నతమైన అధికారిగా వ్యవహరించిన తీరును చూస్తే అర్థమవుతుంది. ఉమ్మడి జిల్లాలోని ప్రాంతంలో ఆకాలంలో, నేటికిని శర్మ గారి అభివృద్ధిని తలుచుకుంటుంటారు. ప్రస్తుతం నడుస్తున్న ఈ కాలంలో కె ఎస్ శర్మ గారి పేరు తెలువని వారు అరుదుగానే ఉంటారు. ఇక్కడ కలెక్టర్ గా పనిచేసిన సీనియర్ ఐ ఎ ఎస్ అధికారి k.s. శర్మ (కంభంపాటి సుబ్రహ్మణ్య శర్మ) (80) జీవితం అసాధారణమైనది. హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో సెప్టంబర్ 20 వ తేదీన అనారోగ్యంతో కన్నుమూశారు. జిల్లా కలెక్టర్ గా అనుక్షణం ప్రజల కోసం, నిరుపేదల అభివృద్ధి కోసం, సాహిత్య, సాంస్కృతిక రంగాలభివృద్ధి బహుముఖీనంగా పనిచేశారు. తన కింది అధికార యంత్రాంగాన్ని ఆత్మీయంగా కదిలించి పనిచేయించారు. అలా జిల్లా ఉమ్మడి చరిత్రలో ఒక అభివృద్ధి శకం ఆయన రాక తోనే ప్రారంభమైనదని చెప్పాలి. ప్రస్తుతాంశం కరీంనగర్ కలెక్టర్ గా శర్మ గారు మూడేళ్ళు పాటు చేసిన మంచి పనులు, సాధించిన విజయాలకే పరిమితం చేస్తున్నాను. నివాళిగా ఈ వ్యాసం రాస్తున్నాను. కొంత సమాచార లుప్తం కూడా ఉంది. 47 ఏళ్ళ విరామం అనంతరం శర్మ గారి సమాచారం కొంతవరకు మాత్రమే లభ్యమవుతుంది. పాటకులు గమనించాలి. మన్నించాలి. 1968 వ సంవత్సరానికి చెందిన ఐఎ ఎస్ బ్యాచ్ అధి. ఐ ఎ ఎస్ అధికారిగా అయ్యాక ఆయన కరీంనగర్ కు సుమారు 10 సంవత్సరాల తర్వాత కలెక్టర్ గా నియామక మయ్యారు. కరీంనగర్ లో 1978–1981 మధ్యన మూడేళ్ళు విజయవంతంగా పనిచేశారు. అప్పటికి ఆయన వయస్సు 35–40 లోపలే ఉన్నారు. ఉడుకు రక్తం. యువతేజం. విధి నిర్వహణలో భాగంగా ఆయన జోష్ తో నిజాయితీతో పనిచేశారని అప్పటి రెవిన్యూ ఉద్యోగులు, జర్నలిస్టులు వ్యాఖ్యానిస్తున్నారు. శర్మ గారు పనిచేసిన మూడేళ్ళ కాలం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రగతికి అభ్యున్నతికి ఒక స్వర్ణయుగమే అని చెప్పవచ్చును. ఆనాటి రోజులలోకి వెడితే, ఉమ్మడి జిల్లా కాలంలో నక్సలైట్లు, తీవ్రవాద భావజాలంతో కుతకుతా ఉడుకుతున్న కాలం. ఆ కాలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్లా, మెట్ పల్లి, పెద్దపల్లి, మంథని, వేములవాడ, తాలూకాలు ఉన్నాయి. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి రెవిన్యూ డివిజన్ లు ఉన్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాంతాలు, 2016లో జరిగిన జిల్లాల పునర్వవస్థీకరణలో భాగంగా ఏడు జిల్లాల ప్రాంతాల్లోకి వెళ్ళింది. జిల్లాలో కరువు కాటకాలు, పంటలు పండని బంజరు బీడు భూములు, ఆకలి కేకలు, ప్రబలిన నిరుద్యోగం, విద్యుత్ సంక్షోభం, పెత్తందారుల ఆగడాలు, పెత్తనాలు, అస్థిరమైన రాజకీయాలు, యువకుల్లో నైరాశ్యం ఉన్న రోజులవి. ఎటు చూసినా ఏడారిలాగా కనిపిస్తూ, దరి లేక ప్రజలు దిక్కులు చూస్తున్న కాలం అది. అనేక మంది యువకులు తీవ్రవాదం వైపు మొగ్గడమో, లేదా అప్పో సొప్పో చేసి గల్ఫ్ దేశాల బాట పట్టి వలసలు పోవడమో జరుగు తుండేడిది. అట్లాంటి విపత్కర సమయంలో ఆపద్బాంధవుడిగా జిల్లా రథసారథిగా, ఉన్నతాధికారిగా కె ఎస్. శర్మ గారు కలెక్టర్ గా రంగ ప్రవేశం చేశారు. కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లా, జగిత్యాల తాలూకాలను కల్లోలిత ప్రాంతంగా ప్రభుత్వం ప్రకటించిన కాలం అది. పోలీసులు, నక్సలైట్ల తో తుకతుకా ఉడుకుతున్న కాలం అది. డా. మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా పాలిస్తున్నారు. సిఎం గా డా. రెడ్డి గారు కూడా 1978–80 మధ్యలో రమారమి మూడేళ్ళు పనిచేశారు. కలెక్టర్ గా కె ఎస్ శర్మ గారు జిల్లాను సాధ్యమైనంతగా అభివృద్ధి పథంలో నడిపారు. వేనోళ్ళ ప్రశంసలు పొందారు. కలెక్టర్ గా శర్మ గారి పనితీరును, జిల్లా ప్రజలకు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి అప్పటి సిఎం డా. మర్రి చెన్నారెడ్డిగారు వేనోళ్ళ ప్రశంసించారట. ఆ కాలంలో అస్తవ్యస్తంగా ఉన్న జిల్లా తీరును గమనించి, అధ్యయనం చేసి సమగ్ర అభివృద్ధి దిశలో నడిపించి, జిల్లా పరిపాలనను ఆదర్శంగా, వికాసవంతగంగా తీర్చిన ఘనతను కె ఎస్. శర్మ గారు దక్కించుకొన్నారు. వారి పేరిట కరీంనగర్ లొనే ఒక శర్మానగర్ అనే కాలనీ వెలసింది. అంతేకాక జిల్లా కలెక్టర్ గా వారు వ్యవహరించిన తీరు అద్భుతం, అమోఘం. కరీంనగర్ ప్రజలు కె ఎస్ శర్మ గారికి ఇచ్చిన మరో మనసారా ఇచ్చిన పేరు కరీంనగర్ శ్రేయోభిలాషి శర్మ. కరీంనగర్ చెరువు శిఖం స్థలంలో కలెక్టరేట్ ఇతర ప్రభుత్వ కార్యాలయాల సముదాయాన్ని ఆయన కట్టించారు. ఆ చెరువు వెనకాల దిగువ మానేర్ డ్యాం రావడం వల్ల ఆ ప్రభుత్వ శిఖం భూమిలో ఆయన అనేక ప్రభుత్వ కార్యాలయాలను చకచకా కట్టించారు. అలా అక్రమార్కుల చేతుల్లో పడకుండా చేశారు. హైదరాబాద్ సచివాలయ భవనాలు ఒకే చోట ఎలాగున్నాయో. అలాంటి రీతిలో ఒకే చోట జిల్లా కలెక్టరేట్ సమీకృత భవనాలను అధునాతనంగా నిర్మించారు. సమీకృత భవన నిర్మాణాలకు ఆధ్యుడిగా నిలిచారు. అలా భవనాల నిర్మాణాలకు నిధుల కొరత లేకుండా చూసుకొన్నారు. పాత కలెక్టరేట్, ఇతర ఆఫీసుల సముదాయాలు ప్రస్తుతం ఉన్న కూరగాయల మార్కెట్ ప్రాంతలో ఉండేవి. ఆ స్థలాన్ని ప్రభుత్వ పూర్వానుమతులతొ ప్లాట్లుగా కొట్టించి, వేలం పాటల్లో అట్టి ప్లాట్లను అమ్మించారు. ఆ రకంగా వచ్చిన ఆదాయపు నిధులతో కరీంనగర్ దక్షిణ భాగంలోని చెరువు ప్రాంతంలో ప్రభుత్వ ఆఫీసులను, జిల్లా కలెక్టరేట్ ను మూడు అంతస్తుల్లో నిర్మించిన ఘనతను దక్కించుకొన్నారు. కరీంనగర్ త్యాగరాజ లలిత కళాపరిషత్, జవహర్ బాలకేంద్రం, కరీంనగర్ కళాభారతి ఒపెన్ ఆడిటోరియం తదితర నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. వాటికి సొంత భవనాల కోసం కృషి చేశారు. కరీంనగర్ ఆర్ టి సీ వర్క్ షాప్ జగిత్యాల రోడ్డులో ఏర్పడడానికి, కరీంనగర్ పిజి కాలేజీ (%వీదీూ%) ఏర్పడడానికి శర్మగారే కారకులయ్యారు. ఇందులకు తగిన ప్రభుత్వ స్థలాలను కేటాయించారు. ఆనాటి నాటక సమాజం ఉద్దండులైన జేవీ సోమయాజులు, చాట్ల శ్రీరాములు చే నాటక కార్యక్రమాలు, నర్తకి మంజు భార్గవి లాంటి వారిచే నృత్య ప్రదర్శనలు, ప్రముఖ సంగీత గాయని, భారత రత్న ఎం.ఎస్. సుబ్బలక్ష్మీ గారిచే సంగీత కచేరిని ఏర్పాటు చేయించి, వచ్చిన విరాళాల సొమ్ముతో వివిధ నిర్మాణాలకు అంకురార్పణ గావించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ద్వారా వచ్చిన లక్షల రూపాయలను పోగుచేసి జిల్లాలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు, భవనాల నిర్మాణాలకు ఆయా నిపుణులచే కమేటీలు వేసి కొనసాగించారు. జిల్లాలో ఏ మంచి పని చేబట్టినా అందరిని కలుపుకొని, సంబంధిత వ్యక్తులను కలుపుకొని ప్రగతిపథాన్ని సవ్యంగా, ఎలాంటి అనుమానాలకు, అవినీతికి తావు ఇవ్వకుండా కొనసాగించారు. అందుకే వారి కీర్తి అజరామరమై పోయింది. నిధుల దుర్వినియోగాలు లేకుండా, ఎలాంటి విమర్శలకు తావు ఇవ్వకుండా జాగ్రత్త పడ్డారు. ఉజ్జ్వల పార్కు రోడ్డులో శాతవాహన పిజీ విద్యాలయానికి కార్పొరేట్ ఫండ్ ఏర్పాటు చేసి అట్టి నిధిని సేకరించి ఉస్మానియా యూనివర్సిటీ కి అందజేశారు. ఆ పీజీ కాలేజి స్థాపనే కరీంనగర్ లో ఆగామి కాలంలో శాతవాహన యూనివర్శిటీ ఏర్పాటుకు దారితీసిందన్న సత్యం మరువరాదు. ఆర్టీసీ వర్క్ షాప్ నిర్మాణమునకు నాటకాలు వేయించి వచ్చినటువంటి డొనేషన్స్ తో అట్టి వర్క్ షాప్ నిర్మాణం జరిపారు. అలాగే కరీంనగర్ నూతన బస్టాండ్ కు, డిపోకు పునాదులు వేశారు. కరీంనగర్ జిల్లా మండల చరిత్రను అప్పటి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు స్వర్గీయ వెలిచాల కేశవరావు సాయంతో ముద్రించారు. చరిత్ర, సాహిత్య నిపుణులు ఠాకూర్ రాజారాంసింగ్, వద్దిరాజు రాంమోహనరావు, డా. బోయినపల్లి వెంకటరామారావు, గణపతి రామచంద్రరావు, సి.పార్థసారథి, గర్రెపల్లి సత్యనారాయణ రాజు, జువ్వాడి గౌతమరావు, నెహ్రుయువక కేంద్రం సమన్వయకర్త వేముగంటి రామారావు, గార్లపాటి తిరుపతిరెడ్డి, చరిత్రకారులు ఎరబాటి రామచంద్రారావు, జర్నలిస్ట్ చీటి జగన్ రావు తదితరులతో ఆయన ఈ కార్యాన్ని కొనసాగించారు. వేములవాడ రాజన్న గుడిలో శర్మ గారు 26–2–1981 న సుమారు మూడు లక్షల రూపాయలతో నిర్మించిన పాలనాభవనాన్ని స్వహస్తాలతో ప్రారంభించారు. వేములవాడ రాజన్న గుడికి భార్య అన్నపూర్ణగారితో దంపతీ సమేతంగా వచ్చి అర్చనలు చేస్తుండేడి వారు. అప్పటి ఆకాశవాణి విలేకరిగా ఉన్న ఈశ్వరగారి నరహరిశర్మ గారు సన్నిహితులుగా కె ఎస్ శర్మ గారితో ఉండేవారు. విధినిర్వహణలో భాగంగా కలెక్టర్ గారి కారులోనే పయనించేడి వారు. కలెక్టర్ గారి అభివృద్ధి పనులను చూసి కె ఎస్. శర్మ అంటే కరీంనగర్ శ్రేయోభిలాషి శర్మ గా అభివర్ణించారు. తన సొంత జవహర్ లాల్ నెహ్రూ స్మారక ఉన్నత విద్యాలయంలో ఒక సభలో ఆయన ఈ టైటిల్ ను కె ఎస్ శర్మ గారి సమక్షంలోనే ప్రదానం చేశారు. అప్పటి వేములవాడ ఎస్ బి హెచ్ బ్యాంకు మేనేజ ర్ రాంమోహనరావు, జిల్లా ప్రముఖులు నేదునూరి బాపురావు, కంటి వైద్యులు డా.శేషగిరిరావు, పిల్లల వైద్యులు డా. మురళీ మనోహర్, వేముగంటి రామారావు తదితరులు ఆయనకు తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందించారు. అలాగే అనేక ప్రభుత్వ, కుల, సాంస్కృతిక, ఎన్ జీవో భవనాల ఏర్పాటుకై స్థలాలని కేటాయించారు. ప్రెస్ భవన్, కృషీ భవన్ తదితరాలకు ఆయన స్థలాలను ఇచ్చారని తెలిసింది. జిల్లా కేంద్రంలోని నలబై మంది కళాకారులకు ఇళ్ళ స్థలాలను కెటాయించారు.జిల్లా సాంస్కృతిక రంగాభివృద్ధికి జిల్లా కలెక్ట ర్ గా కె ఎస్. శర్మ చేసిన సేవలను ప్రశంసిస్తూ, జిల్లా కళాకారుల సంఘాల నాయకులు జి.కృపాదానం, వై ఎస్. శర్మ, సంకేపల్లి నాగేంద్రశర్మ తదితరులు నివాళులర్పించారు. ఢిల్లీలో ఉన్న లోది రోడ్ లో ఉన్న సాయిబాబా టెంపుల్ పక్కకు ఉన్న ఆంధ్ర కళాభవన్ నిర్మాణ సారధి వీరే. దీనివల్ల తెలుగు వాళ్లకు ఒక అతిథి నిర్మాణ భవనం దక్కింది. సిరిసిల్లాలో చేనేత రంగాభివృద్ధికి, కరీంనగర్ లో దిగువ మానేర్ డ్యాం ఏర్పాటు, నష్ట పరిహారాలు చెల్లింపులు, వేములవాడ దేవస్థానం అభివృద్ధికి సహకారాలు అందించారు. కరీంనగర్ లో సంస్కృత విద్యాలయానికి సొంత స్థలాకు, అలాగే కోర్టు పక్కన రాజేశ్వర కళ్యాణ మండప నిర్మాణానికై తగిన స్థలాలకు ప్రభుత్వం తరపున కేటాయించారు. సుమారు యాభై కోట్ల ఆస్తుల వరకు పెరిగి, అవి వేములవాడ దేవస్థానం వారి ఆధీనంలోనే ఉన్నావి. కరీంనగర్ లో లయోలా విద్యాసంస్థల ఏర్పాటుకై కృషి! కరీంనగర్ పట్టణానికి ఆంగ్ల మీడియానికి చెందిన సుప్రసిద్ద లయోలా విద్యాసంస్థలను తీసుకొనివచ్చిన ఘనతను కె ఎస్. శర్మను చెప్పుకొంటారు. విజయవాడ లయోలా విద్యా సంస్థల్లో బాల్యంలో చదువులు చదివిన కె ఎస్. శర్మగారు తాను పనిచేస్తున్న కరీంనగరానికి అట్టి బృహత్తర విద్యాసంస్థలను అపర భగీరథుడిలా తీసుకొని రావడంలో సఫలీకృతులయ్యారు. తొలుత ఆరేడు, తరగతులను అద్దె భవనాల్లో ప్రారంభించారు. తదుపరి రేకుర్తి గ్రామ శివారులో ఈ విద్యాసంస్థలకు తగినంత స్థలాన్ని కెటాయించారు. ప్రస్తుతం అవి సొంత భవనాలు కల్గి యుంది. ఫాదర్ ఎలియాస్, ఫాదర్ విలియమ్స్ ల సహకారాలు అందించారు. ప్రస్తుతం అది ఒక ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, బి ఇడి కళాశాలను కల్గియుంది. అప్పటి ప్రజాప్రతినిధులు కూడా సహాయ సహకారాలను అందించారు. సాఫ్ట్ వేర్ యువతేజం, జర్నలిస్ట్ అయిన ఈశ్వరాగారి రమణ కరీంనగర్ లయోలా విద్యాలయం లో చదివిన పాతవిద్యార్థే. ఆరో తరగతిలో అడ్మిషన్ తీసుకొన్నారు. ప్రస్తుతం ఆ లయోలా విద్యాసంస్థల అల్యుమినీ విద్యార్థి సంఘానికి అధ్యక్షునిగా కొనసాగుతూ ఉన్నారు. విద్యాలయం అభివృద్ధిలో తన వంతు పాత్రను అద్వితీయంగా పోషిస్తున్నారు. చనిపోయే నాటికి ఆయన వయసు 80 ఏళ్ళు. ఆంధ్ర ప్రదేశ్ క్యాడర్ IAS అధికారి అయిన KS శర్మ దూరదర్శన్ డైరెక్టర్ జనరల్ గా కొద్ది కాలం, ఆ తర్వాత ప్రసార భారతి %జజుూ% గా 2006 వరకు సేవలు అందించారు. దూరదర్శన్ డైరెక్ట్ టు హెూమ్, %ణణ% డైరెక్ట్ ప్లస్ లాంటి సేవలను చేపట్టటంలో శర్మ కీలక పాత్ర పోషించారు. తిరుమల తిరుపతి దేవస్థానాలకు చెందిన శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ వ్యవస్థాపక సీఈఓ గా పనిచేశారు. తదుపరి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు గారి హయాంలో వారి కార్యాలయంలో ముఖ్య అధికారికా, కేంద్ర విద్యాశాఖ కార్యదర్శిగా, నవోదయ విద్యాలయాల స్థాపకుడిగా వీరి సేవలు మరువలేనివి. కరీంనగర్ జిల్లా చొప్పదండిలో తొలుత నవోదయ విద్యాలయాన్ని ప్రారంభించడంలో పివి గారికి చేదోడు వాదోడుగా కె ఎస్.శర్మ గారే నిలిచారని చెప్పవచ్చును. వారికి శ్రద్ధాంజలి. సరైన, సమగ్ర విషయ సేకరణ అనంతరం తదుపరి మరి కొన్ని వ్యాసాలు రాసే అవకాశం ఉంది. కె ఎస్. శర్మ కరీంనగర్ శ్రేయోభిలాషే.

## కొర్రపాడు గురుకుల పాఠశాలలో చిన్నారి మృతి బాధాకరం

**ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**





**గార్లదిన్నె:** బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విషాద ఘటన చోటు చేసుకుంది. సేవా సుప్రీం ఏజెన్సీ కింద సెక్యూరిటీ గా పనిచేస్తున్న కృష్ణవేణి కుమార్తె అక్షిత (17 నెలలు) ఆడుకుంటూ కిచెన్‌లోకి వెళ్లి, విద్యార్థులకు పంపిణీ చేయడానికి సిద్ధం చేసిన వేడి పాల పాత్రలో పడిపోవడంతో తీవ్ర గాయాలు పాలైంది. అనంతరం అనంతపురం మరియు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ మృతి చెందింది.ఈ ఘటనపై చరవాణి ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా అధికారులు, తెలుగు దేశం పార్టీ నాయకులను సంప్రదించి సంఘటన స్థలాన్ని పరిశీలించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. వంటశాలలో నిర్లక్ష్యం వహించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, పోలీసు అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను మరియు పాఠశాల ప్రిన్సిపల్ ఆదేశాలు జారీ చేశారు.మొత్తం ఘటన సీసీ కెమెరాల్లో రికార్డ్ కాగా, కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు – జిల్లా టిడిపి సీనియర్ నేత పసుపుల శ్రీరామ్ రెడ్డి, మండల టిడిపి సీనియర్ నాయకులు రవీంద్ర, ఆదినారాయణ కొర్రపాడు ఎంపిటిసి ,సోమశేఖర్ ఆయకట్టు ప్రెసిడెంట్, ఓబుల్ పతి మండల అధికార ప్రతినిధి, నీలారెడ్డిపల్లి గంగాధర్,రోటరీపురం రవి, తదితరులు విచారం వ్యక్తం చేశారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యపై అసెంబ్లీలో ప్రజావాణి వినిపించిన అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





**అనంతపురం :** జీరో అవర్ లో అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి 50డివిజన్లు, 4పంచాయితీలతో నియోజకవర్గం రోజు రోజుకీ విస్తరిస్తోంది ఒక్క అనంతపురం లోనే 5లక్షల వరకు జనాభా ఉందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి పెరుగుతున్న జనాభాకు అనుగుణం గా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చాలా అవసరం దీనిపై ఎన్నికల ముందు హామీ కూడా ఇవ్వామని గుర్తు చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు కు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కు సమస్యను వివరించామన్న ఇందుకు సంబంధించిన డీపీఆర్ ను కూడా ప్రభుత్వానికి అందజేశామని దీనిని త్వరగా మంజూరు చేసి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

## రణభేరిలో అడ్డతీగల టీచర్స్



**అల్లూరి జిల్లా :** యు టి ఎఫ్ గుంటూరులో గురువారం నిర్వహించిన రణభేరి కార్యక్రమంలో అడ్డతీ గల మండలానికి చెందిన 40, మంది టీచర్స్ పాల్గొన్నారు. UTF మండల శాఖ అధ్యక్షులు రాఘవులు ఆధ్వర్యంలో ఇక్కడ నుండి తరలి వెళ్లారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంలో UTF ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు. యాప్ ల భారం తగ్గించాలని, PRC ప్రకటించాలని బకాయి పడిన, 4 డి ఎ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలతో మమేకమైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి






**చిన్నమండెం సెప్టెంబర్ 26 :** చిన్న మండెం,బెస్తపల్లె, చినర్సుపల్లె లలో ప్రజలు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలతో శుక్రవారం వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి దేవనాథ రెడ్డి,మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి లు మమేకమయ్యారు. ప్రజలను పేరుపేరునా ఆప్యాయంగా పలుకరించారు. ప్రజల కష్ట,నష్టాలపై చర్చించారు. సమిష్టి కృషితో వైఎస్ఆర్ సీపీని బలోపేతం చేసుకుందామని వారు సూచించారు. ఈ కార్యక్రమంలోవైఎస్ఆర్ సిపి నాయకులు బాబు రెడ్డి, తిమ్మారెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ చుక్కా అంజనప్ప, మండల ఉపాధ్యక్షుడు ఏజాఎస్ అలీ ఖాన్, కో ఆప్షన్ గౌస్ సాబ్, ఎంపీటీసీలు రమేష్, రెడ్డెప్ప, రమణయ్య, సర్పంచులు లోకేశ్వర్ రెడ్డి, అఫ్రోజ్ ,నజీర్అహమ్మద్ , రామ్మూర్తి, సుధాకర్, నాయకులు నాగశేషా రెడ్డి,రెడేప్ప రెడ్డి, జహీర్ ఖాన్, బురాన్ ఖాన్, శిబికతుల్లా ఖాన్,అజరూ ,సజ్జాద్, రామాంజులు రెడ్డి, శివారెడ్డి, శివా, గురుదేవా, రమణ, సీతా పతి రెడ్డి,ఖాజా ఖాన్, సుదర్శన్ బాబు,వేణు గోపాల్ నాయుడు, సురేంద్ర రెడ్డి, మురళి,పవన్, వెంకటేశ్వర్లు, గురయ్య, రమణయ్య, వెంకట నారాయణ, రాజు,రమణయ్య,వెంకటరాయుడు, ఆంజనేయులు(అంజి), రాఘవ,వెంకటరమణ, రమణయ్య, విష్ణు,ధనంజి, సుధాకర, వెంకట రెడ్డి, శ్రీనాథ్, కదిరిప్ప, వెంకటయ్య, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదినారాయణ మృతికి సంతాపం తెలిపిన రాయచోటి నియోజకవర్గ టిడీపీ నాయకులు డా.మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి...



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 26 :** శుక్రవారం రోజు ఉదయం మండలంలోని దప్పేపల్లి గ్రామం, జాంద్రపల్లి లో గల టిడిపి సీనియర్ కార్యకర్త దేవరశెట్టి. ఆదినారాయణ ఆకస్మిక మరణానికి సంతాపం తెలిపి, వారి భౌతికకాయానికి నివాళులర్పించిన రాయచో టి నియోజక వర్గ టిడీపీ నాయకులు డా.మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి... ఈ కార్యక్రమంలో మండల గ్రామ టిడిపి నాయకులు పాల్గొని నివాళులర్పించారు..

## వైభవంగా మహాలక్ష్మి అమ్మవారి దసరా ఉత్సవాలు




**రాయచోటి సెప్టెంబర్ 26 :** రాయచోటి పట్టణంలోని ఎన్.జి.ఓ కాలనీలో వెలసిన మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ప్రతీ ఏటా దసరా పర్వదినాల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహి ంచే సాంప్రదాయం కొనసాగుతోంది. ఆ ఆధ్యాత్మిక పరంపరలో భాగంగా ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాలను ఆలయ పెద్దలు, భక్తజనులు, స్థానికులు ఎంతో ఉత్సాహం, భక్తిశ్రద్ధలతో జరుపు తున్నట్టు దేవాలయ పెద్దలు జయ చంద్రా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు అమ్మవారిని అన్నపూర్ణ అమ్మవారి అలం కారంలో భక్తులకు దర్శనమిచ్చే విధంగా అందంగా అలంకరించారు. ఉదయం గంటలకొద్దీ ఆలయంలో వేదమంత్రాల నడుమ అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించ బడ్డాయి. ఈ పూజా కార్యక్రమాలకు ఉభయదారులుగా మాదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ధర్మపత్ని శ్రీకళ దంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని సేవించారు.సాయంత్రం అమ్మవారి పల్లకి ఊరేగింపును దీపాలంకరణల మధ్య నిర్వహించారు. ఊరేగింపులో భక్తులు బజనలు చేస్తూ, అమ్మ వారి స్మరణతో పాల్గొని భక్తి ప్రపత్తిని చాటారు. ప్రతి రోజు సాయంత్రం భజన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.దసరా పర్వదినాల్లో అమ్మవారిని భక్తులు వివిధ అలంకారాల్లో దర్శించుకోగలరని, ఆలయ ప్రాంగణంలో ప్రతి రోజు విశేష పూజలు నిర్వహించబడతాయని, ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భక్తులందరూ పాల్గొని అమ్మవారి దివ్య ఆశీర్వాదాలు పొందాలని నిర్వాహకులు కోరారు.దసరా సందర్భంగా అమ్మవారి దర్శనం పొందిన భక్తుల జీవితాల్లో సుఖసంపదలు, ఐశ్వర్యం, ఆరోగ్యం కలుగుతాయని విశ్వాసం. ఈ కారణంగానే దసరా రోజుల్లో భక్తులు ఎన్.జి.ఓ కాలనీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి విశేషంగా తరలివస్తున్నారు.

# సమ్మిళిత సుస్థిరాభివృద్ధిలో పర్యాటక పాత్ర అద్వితీయం

**(27 సెప్టెంబర్ "ప్రపంచ పర్యాటక దినోత్సవం" సందర్భంగా)**

ప్రపంచ దేశాల్లో 5వ అతి పెద్ద పర్యాటక మార్కెట్ కలిగిన దేశంగా భారత్ నిలుస్తూ 2027 నాటికి 3వ అతి పెద్ద పరిశ్రమగా పర్యాటకాన్ని నిలపడానికి జోరుగా పథక రచనలు, అమలు జరుగుతుండడం హర్షదాయకం. భారత పర్యాటక రంగంలో సాంస్కృతిక, సాహస, పర్యావరణ లేదా ఎకో, వైద్య, వంట, క్రీడ, గ్రామీణ, ఆధ్యాత్మిక, వ్యాపార పర్యాటక విభాగాలు దేశ వైవిధ్యత, వారసత్వ సంపద, సమాజ అందాలను పర్యాటకులకుకనుల విందు చేస్తున్నాయి. దేశ ఆర్థికాభివృద్ధి, పర్యాటక కేంద్రాల అభివృద్ధి, స్థానిక ఆర్థిక పరిపుష్టి, ఉద్యోగ కల్పన, జిడిపీలో వృద్ధి, ప్రాంతీయ అభిభివృద్ధి, సాంస్కృతుల సంరక్షణ, విదేశీ మారక ద్రవ్యం, సాంస్కృతిక వినిమయం, మౌళిక వనరుల కల్పన లాంటి ప్రయోజనాలతో పర్యాటకం దేశ అభ్యున్నతికి తన వంతు బాధ్యతను నిర్వహిస్తున్నది. "2024 ట్రావెల్ టూరిజం అభివృద్ధి సూచిక" ప్రకారం 119 దేశాల జాబితాలో భారత్‌కు 39వ స్థానం కల్పించబడింది. ఇదే జాబితాలో 2021లో భారత దేశ స్థానం 54గా నమోదు అయ్యింది.

**సమ్మిళిత సుస్థిరాభివృద్ధికి పర్యాటక పరిశ్రమ:** పర్యాట పరిశ్రమ ప్రాధాన్యాన్ని గుర్తించి ఆ రంగాన్ని దినదినం సమగ్రాభివృద్ధి చేయడం, దేశ ఆర్థికానికి ఊపిరులూదడం, సంస్కృతి వారసత్వ సంపదలను కాపాడడం, దేశ విదేశీ పర్యాటకులన ప్రోత్సహించడం లాంటి అంశాలను అవగాహన కల్పించడానికి "యూఎన్ వరల్డ్ టూరిజమ్ ఆర్గనైజేషన్" చొరవతో, ఆ సంస్థ ఏర్పడిన రోజును గుర్తించి ప్రతి ఏట 27 సెప్టెంబర్ రోజుల "ప్రపంచ పర్యాటక దినోత్సవం" నిర్వహించడం జరుగుతున్నది. స్వతంత్ర భారతంలో "ఇంక్రెడిబుల్ ఇండియా లేదా అపురూప భారతం" అనే నినాదంతో పర్యాటక రంగానికి పెద్ద పూట వేయాలని భావించి ప్రతి ఏట 25 జనవరి రోజున జాతీయ పర్యాటక దినం పాటించడం జరుగుతోంది. ప్రపంచ పర్యాటక దినం–2025 ఇతివృత్తంగా "పర్యాటకం – హరిత పెట్టుబడులు (టూరిజం అండ్ గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్స్)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. పర్యాటక పరిశ్రమ విస్తరణతో ఆయా ప్రాంతాల అన్ని వర్గాల ప్రజలు లాభపడడంతో సమ్మిళిత అభివృద్ధి సుసాధ్యం అవుతున్నది.

**భారత్‌లో విస్తరిస్తున్న పర్యాటక పరిశ్రమ:** 2019లో భారతంలో పర్యాటక ద్రవ్య వినియోగం 127 బిలియన్ డాలర్లు ఉండగా, 2023లో 174 బిలియన్ డాలర్లకు పెరిగింది. పర్యాటక పరిశ్రమతో దేశ ఆర్థికాభివృద్ధి ఎంతగానో జరుగుతున్నది. దేశ పర్యాటక పరిశ్రమ గత ఏడాది రూ:21 ట్రిలియన్ల జిడిపీకి జమకాగా, 43 మిలియన్ల ఉద్యోగాలు కల్పించబడి, 2023–24లో 2.3 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం లభించడం విశేషంగా చెప్పుకోవాలి. భారత పర్యాటకంలో 65 శాతం వరకు తమిళనాడు, యూపీ, మహారాష్ట్ర, కర్నాటక, ఏపీ అనే ఐదు రాష్ట్రాలు మాత్రమే నమోదు చేసుకుంటున్నాయి. వైవిధ్యభరిత భారతంలో తాజ్‌మహల్, అజంతా ఎల్లోరా గుహలు, మహాబలిపురం, హంపీ, హవా మహల్, ఆగ్రా ఫోర్ట్, చార్మినార్ లాంటి ప్రధాన ప్రదేశాలతో పాటు పుష్కర ఫేర్లు, తాజ్ మహోత్సవ్, సూరజ్ కుండ్ మేళా, కుంభ మేళా లాంటివి కూడా విశేషంగా దేశ విదేశ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రయాగ్ రాజ్‌లో నిర్వహిస్తున్న 45 రోజుల మహా కుంభ మేళాకు దాదాపు 40 కోట్ల భక్తులు హాజరు అవుతారని అంచనా వేశారు. వీటికి తోడుగా అందమైన బీచ్‌లు, హిల్ స్టేషన్స్, అద్భుత వారసత్వ కట్టడాలు, సుందర సహజ ప్రకృతి కమనీయాలు, మనసును మెప్పించే బ్యాక్‌వాటర్ అలలు, ఆధ్యాత్మిక కేంద్రాలు దేశ పర్యాటక పరిశ్రమకు పట్టుకొమ్మలుగా నిలుస్తున్నాయి.

**భారత పర్యాటక మంత్రిత్వ శాఖ చొరవ:** భారత ప్రభుత్వం, పర్యాటక మంత్రిత్వ శాఖ నేతృత్వంలో పలు పర్యాటక ప్రోత్సాహక పథకాలను ప్రకటిస్తూ, ఆచరణలో పెట్టడంతో ఈ రంగం దినదినాభివృద్ధిని నమోదు చేసుకుంటున్నది. మౌళిక వసతుల కల్పన, సేవల విస్తరణ, దేశ విదేశీ పర్యాటకాలను ఆకర్షించడం లాంటి లక్ష్యాలను సుసాధ్యం చేయడానికి "ఇంక్రెడిబుల్ ఇండియా 2.0", "స్వదేశీ దర్శన్ పథకం", "దేఖో అప్నా దేశ్", "ప్రసాద్? స్కీమ్", "నిచే టూరిజం", "ఈ–విసా సౌకర్యం", "జిఎస్‌టి తగ్గింపు", "నిధిం డిజిటల్ పథకం" లాంటివి ఆచరణ లో పెట్టబడినవి. ఆర్థికాభివృద్ధితో పాటు ఉద్యోగ కల్పన, స్థానిక ప్రదేశాల అభివృద్ధి, మౌళిక వసతుల పెంపు, లాంటివి పర్యాటక పరిశ్రమతో సుసాధ్యం కావడం వల్ల ఆ రంగాన్ని మరింత విస్తరి ంచడానికి ప్రభుత్వాలతో పాటు సాధారణ పౌర సమాజం కూడా తమ వంతు కర్తవ్యాలను నిర్వహించి "మేరా భారత్ మహాన్" అంటూ నినదిద్దాం,భరతమాత సౌందర్యాన్ని ఇనుమడింపజేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# గూగులమ్మ పుట్టినరోజు వేడుకలు

**(27 సెప్టెంబర్ "గూగుల్ 27వ వార్షికోత్సవం" సందర్భంగా)**

గూగుల్ తలుపులు తెరవకుండా క్షణం గడవడం లేదు. గూగులమ్మ ఒడిలో సేదదీరకుండా నిద్ర రావడం లేదు. గూగుల్ సమాచార వరదలో మునకకుండా ఒంటి నొప్పుల ఆలోచనలు పోవడం లేదు. అధికారిక వాస్తవాల ప్రకారం గూగుల్ వేదిక 04 సెప్టెంబర్ 1998 రోజున స్థాపించబడింది. స్టాన్‌ఫార్డ్ యూనివర్సిటీలో రిసెర్చ్ ప్రాజెక్టుగా పిహెచ్‌డి చేస్తున్న 'లారీ పేజ్', 'సెర్గీ బ్రిన్' ద్వయం సృష్టించిన సృజనశీల ఆలోచనల ఫలితంగా 1995లో "బ్యాక్‌రబ్" అనబడే అల్‌గోరిథమ్ సెర్చ్ కనుగొనబడి తర్వాత 'గూగుల్' అని బహుళ ప్రచారంలోకి వచ్చింది. తదుపరి జరిగిన పరిణామాల్లో 27 సెప్టెంబర్ రోజును గూగుల్ జన్మ దినంగా పాటించడం 1998 నుంచి ప్రారంభమైనది. 27 సెప్టెంబర్ 1998 రోజున సెర్చ్ ఇంజన్‌ను అభివృద్ధి చేసి గూగుల్ సమాచార ఇండెక్సింగ్ చేయడం జరిగింది. దానిని "గూగుల్" అని నామకరణం చేసి అపరిమిత సమాచారాన్ని పొందుపరచడం జరిగింది.

**గూగుల్ అనగా ...!:** "గూగుల్" అనే పదం "గూగోల్" నుంచి ఆవిర్భవించింది. గూగోల్ అనేది ఒక సంఖ్య మాత్రమే. ఒకటి తర్వాత వంద సున్నాలు రాస్తే వచ్చే సంఖ్యను "గూగోల్" అని పిలుస్తాం. గూగోల్ లాంటి అత్యంత పరిమాణంలో ఉన్న సమాచారాన్ని ఒకే వేదిక మీద నిలుపుతూ, క్షణాల్లో అవసర సమాచారాన్ని అందరికీ అందుబాటులోకి తేవడంతో గూగుల్ వేదిక అత్యంత ప్రభావాన్ని, నెటిజెనన్ల ఆదరణను పొందుతున్నది.

**ప్రతి దినం 8.5 బిలియన్లకు పైగా శోధనలు:** నేడు ప్రతి రోజు సగటున ఒక బిలియన్ నెటిజన్లు గూగుల్ తలుపులు తెరిచి కావలసిన సమాచారాన్ని పొందుతున్నారు. 01 ఏప్రిల్ 2004 రోజున గూగుల్ కంపెనీ జీ–మెయిల్‌ను ప్రారంభించింది. నేటి గూగుల్ ప్రధాన విధుల్లో ఏఐ సెర్చ్, మల్టీమోడ్ కాపబులిటీస్, ప్రైవసీ కంట్రోల్స్ కూడా చేయడం జరుగుతున్నది. గూగుల్ కంపెనీ తొలి కార్యాలయంగా మెన్లో పార్క్ శివారులోని గ్యారేజీ వేదిక అయ్యింది. తర్వాత వేగంగా విస్తరించిన కంపెనీ మౌంటెన్ వ్యూలో "గూగుల్‌ప్లెక్స్"గా ప్రస్తుత ప్రధాన కార్యాలయం అయ్యింది. నేడు గూగుల్ ప్రతి రోజు 150 కన్న అధిక భాషల్లో 8.5 బిలియన్లకు పైగా శోధనలు జరుగుతున్నాయి. నేడు గూగుల్ సెర్చ్ ఇండెక్స్ వందల కోట్ల ఆన్‌లైన్ పేజీలకు విస్తరించింది. అది నేడు 10 కోట్ల గిగాబైట్‌ల కన్నా ఎక్కువ పరిమాణాన్ని మించిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఆరు ఖండా ల్లోకి విస్తరించి నేడు 200లకు పైగా మహానగరాల్లో తమ కార్యాలయాలను ప్రారంభించింది గూగుల్ కంపెనీ. తమ సృజనశీల ఆలోచనలకు కార్యరూపం ఇచ్చి గూగుల్ కంపెనీని విశ్వవ్యాప్తం చేసి, నిరక్షరాస్యులకు సహితం ఉపయోగపడే స్థాయికి చేర్చిన 'లారీ పేజ్–సెర్గీ బ్రిన్' ద్వయానికి మనమంతా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేద్దాం. గూగుల్ కిటికీలు తెరిచి అవసర సమాచారాన్ని ఆకలింపుజేసుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# దేశభక్తికి పర్యాయపదం - శతాబ్ది ఉత్సవాల సంబరం

**(విజయదశమి శుభవేళ "రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల" సందర్భంగా)**

27 సెప్టెంబర్ 1925 రోజు విజయదశమి శుభ గడియల్లో కేశవ్ బలీరాం హెడ్గేవార్ నాగపూర్‌లో కేవలం ఆరుగురు సభ్యులతో ఒక చిన్న మైదానంలో స్థాపించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నేడు 73,000 శాఖలతో, 60 లక్షల వాలంటీర్లతో ప్రపంచవ్యాప్తంగా విస్తరించబడి జాతీయ హిందూ వాద సంస్థగా ఆవిర్భవించింది. అంతే కాకుండా దేశభక్రి కలిగి స్వయం సేవకులను దేశానికి అందిస్తున్న ప్రపంచ అతి పెద్ద స్వచ్ఛంద సంస్థగా విశేష గుర్తింపును పొందింది. నేడు శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్న వేళ దేశవ్యాప్తంగా అసంఖ్యాక కార్యక్రమాలను నిర్వహిస్తూ భరతమాత సేవకు పునరంకితం కావడం స్వచ్ఛందంగా, క్రమిశిక్షణాయుతంగా, భరతమాత శ్రేయస్సు కోరుతూ అప్రతిహతంగా, నిర్నిగ్నంగా కొనసాగుతున్నది.

**ఆర్ఎస్ఎస్ సమోన్నత లక్ష్యాలు :** భారతీయ సంస్కృతివారసత్వాల పరిరక్షణ, హిందుస్థాన్‌ను హిందూ దేశంగా రూపొందించడం, ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలను నిలబెట్టడం, నిస్వార్థ దేశభక్తులను తయారు చేయడం, భాద్యత కలిగిన పౌర సమాజ నిర్మాణం, పేదరిక నిర్మూలన, ఆరోగ్యకర సమాజ స్థాపన, పర్యావరణ పరిరక్షణ, దేశ అసలైన చరిత్రను వెలికితీసి ప్రజలను ఉత్తేజపరచడం, అఖండ భారత కలను సాకారం చేసే దిశగా చర్యలు తీసుకోవడం, గోవధ నిషేధ చర్యలతో పాటు గోరక్షణ చేయడం, అయోధ్యలో రామాలయ నిర్మాణం, మతం మారిన హిందువులను తిరిగి హిందుత్వంలోకి ఆహ్వానించడం, రాజ్యాంగంలోని హిందూ వ్యతిరేక ఆర్టికిల్స్‌ను తొలగించడం, లవ్ జిహాదీలను వ్యతిరేకించడం, ఇస్లామీయకరణ అయిన పూర్వ మందిరాలను పునర్నిర్మించడం, క్రమశిక్షణ కలిగిన దేశ సేవకులను తయారు చేయడం, దేశభక్తిని నూరిపోయడం, సమాజ హిత కార్యక్రమాలను నిర్వహించడం, మానవీయ విలువలను జాగృత పరచడం, హిందూ సమాజాన్ని బలోపేతం చేయడం, హిందూ భావజాలవ్యాప్తికి అంకితం కావడం లాంటి ఉన్నత లక్ష్యాలతో ఆర్ఎస్ఎస్ గత నూరేళ్లుగా అద్వితీయ సేవలను అందిస్తున్నది.

**ఆటుపోట్లను దాటుతూ, కవాతులు చేస్తూ, ముందుకు సాగుతూ.. :** భారత స్వాతంత్ర్యానంతరం 1948లో గాంధీ హత్య, 1975 – 77 ఎమర్జెన్సీ కాలంలో, 1992 బాబ్రా మసీదు కూల్చివేతలకు ఆర్ఎస్ఎస్ స్సంస్థయే కారణమంట కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించడం, తర్వాత ఆధార చూపని కారణంగా నిషేధాలను ఎత్తివేయడం కూడా చూసాం. భారతదేశ సంస్కృతికి పునవైభవం తీసుకురావడమనే ప్రధాన లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ సంస్థ ఒక దేశభక్తుల ఆర్మీగా రూపాంతరం చెందింది. భారత ఆర్మీలో కనిపించే దేశభక్తి ప్రధాన శిక్షణలు ఒక సాధారణ స్వచ్ఛంద సంస్థలో కనిపించడం అత్యద్భుతంగా తోస్తున్నది. హైందవం ఒక మతం కాదని, అది ఒక సజీవ పుణ్య నదీ వలె ప్రవహించే ఒక విలక్షణ జీవనశైలి అని భావిస్తూ, అదే క్రమంలో ప్రచారాలను నిర్వహిస్తున్నది. "కాషాయ జెండా" లేదా "గేరువా పతాకం"ను తమ గురువుగా భావిస్తూ, సర్వోత్తమ నాయకుడిగా 'సర్ సంఘ్ చాలక్' వ్యవహరిస్తారు. గతంలో కె. బి. హెడ్గేవార్(1925 40), మాధవ్ సదాశివ్ గోల్వల్కర్(1940 – 73), మధుకర్ దత్తాత్రేయ దేవరస్(1973 – 93), రజ్జు భయ్యా(1994 2000), సుదర్శన్(2000 – 09), 2009 నుంచి నేటి వరకు మోహన్ భగవత్‌లు సర్ సంఘ్ చాలక్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఆర్ఎస్ఎస్‌ను అగ్ర స్థానంలో నిలపడంలో విజయవంతం అయ్యారు. హిందూ ముస్లిమ్‌ల కొట్లాటలు జరిగినపుడు హిందువుల పక్షాన నిలిచి ఆత్మరక్షణ గొడుగులు పట్టడం ఆర్ఎస్ఎస్ భుజాన వేసుకొని అప్రతిహతంగా కవాతులు చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగుతున్నది.

**ఆర్ఎస్ఎస్ మహావృక్ష శాఖలు - స్వచ్ఛంద సేవకులు:** నేడు ఆర్ఎసఎస్ ఏర్పాటు చేసిన అనుబంధ సంస్థలుగా భారతీయ మజ్దూర్ సంఘ్, భారతీయ కిసాన్ సంఘ్, విద్యార్థి విభాగం ఏబివిపి, సంస్కృతి భారతి, పూర్వ సైనిక పరిషత్, వనవాసీ కళ్యాణ పరిషత్, స్వదేశీ జాగరణ్ మంచ్, ప్రజ్ఞా ప్రవాహ్, వనబంధు పరిషత్, సేవా సహయోగ్, ఆరోగ్య భారతి, దుర్గా వాహిని, ఇతిహాస సంకలన సమితి, విద్యా భారతి, సంస్కార భారతి, అధివక్తా పరిషత్, భారతీయ జనతా పార్టీ, బజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్, రాష్ట్ర సేవికా సమితి లాంటి అనేక విభాగాలు నిరంతరం హిందూ సమాజ సేవలో నిమగ్నం అవుతున్నాయి. నేడు ఆర్ఎస్ఎస్ గొడుగు నీడన ప్రపంచవ్యాప్తంగా అతి పెద్ద స్వచ్ఛంద సంస్థగా నిలుస్తూ, 73,000లకు పైగా శాఖల ద్వారా 60 లక్షల స్వచ్ఛంద సేవకులు భరతమాత పునర్ వైభవానికి పునాదులు వేస్తున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 30,000లకు పైగా సరస్వతి శిశుమందిర్ పాఠశాలల్లో 30 లక్షల మంది విద్యార్థులు 1.5 లక్షల ఉపాధ్యాయుల సేవలు పొందుతున్నారు. హిందూ జాతీయవాద ఉద్యమంలో ఆర్ఎస్ఎస్ చారిత్రాత్మకంగా ప్రధాన పాత్రను పోషిస్తున్నది. హిందూ యువతలో బలం, శౌర్యం, ధైర్యసాహసాలు, అకుంఠిత దేశభక్తిని పెంపొందిస్తూ హిందూ ఐక్యత సాధనలో నిరంతరం అవిరళ కృషి చేస్తున్న ఆర్ఎస్ఎస్ చేస్తున్న అమూల్య సేవలు అనితరసాధ్యాలు, అభినందనీయాలు. హిందూ సమాజ నిత్య రక్షణలో నిమగ్నమైన ఆర్ఎస్ఎస్ గొడుగు నీడకు అందరు హిందూ బంధువులు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం. సంఘ్ సేవకులుగా హిందూ సమాజానికి జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా కవాతులు చేద్దాం, రానున్న రోజుల్లో హిందూస్థాన్‌ను విశ్వ యవనికపై బలీయ శక్తిగా నిలుపుదాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# ప్రభుత్వ పాఠశాలలకు అవసరం మేరకు సన్నబియ్యం సరఫరా చేయాలని పాఠశాలల్లో ఇబ్బందులపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం ప్రతినిధి 26:**గతంలో నాడు–నేడు పనులు అసంపూర్తిగా వదిలేసి వెళ్లిపోయారన్న సునీతపాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే చేపట్టాలని కోరిన సునీతప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల్ని పరిష్కరించాలని అసెంబ్లీ వేదికగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్.. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తామని చెప్పారన్నారు. చెప్పిన ప్రకారం ఇది అమలు చేస్తున్నందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో బియ్యం సరిగా లేక పిల్లలు మధ్యాహ్న భోజనం తినేందుకు ఇష్టపడే వారు కాదని.చాలా మంది ఇళ్ల వద్ద నుంచే తెచ్చుకునే వారన్నారు. ఇప్పుడు సన్నబియ్యం సరఫరా చేయడం వలన భోజనం చాలా రుచిగా ఉంటోందని.. అందుకే పిల్లలు కూడా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తినేందుకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. పిల్లలు గతం కంటే ఎక్కువ మంది భోజనం చేస్తున్నందున పాఠశాలలకు అందించే బియ్యం సరిపోవడం లేదన్నారు. ఇటీవల పాఠశాలల్ని సందర్శించినప్పుడు ఉపాధ్యాయులు తమ దృష్టికి ఈ సమస్య తీసుకొచ్చారన్నారు. కావున పాఠశాలల్లో అవసరం మేరకు సన్నబియ్యం సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో పాఠశాలల్లో నాడు – నేడు పేరుతో చేపట్టిన పనులు అసంపూర్తిగా మిగిలించి వెళ్లిపోయారన్నారు. అందుకే ఎక్కడ చూసినా సమస్యలు కనిపిస్తున్నాయన్నారు. మొండిగోడలు, తలుపులు లేని పాఠశాలలు, పిల్లలకు అసౌకర్యంగా ఉన్నాయన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో కొన్ని వసతి గృహాలు, కస్తూరిబా, ఎంజేపీ పాఠశాలల్లో అదనంగా నిర్మాణాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, ప్రభుత్వ హాస్టల్స్ లో పెండింగ్ లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు



# ఇండోపాక్ జట్లు ఫైనల్లో ఎన్ని సార్లు తలపడ్డాయి

దుబాయ్: ఆసియాకప్‌లో ఆదివారం సెప్టెంబర్ 28వ తేదీన ఇండోపాకజట్లు ఫైనల్లో పోటీపడనున్నాయి. ఆసియాకప్ టోర్నమెంట్‌కు 41 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉన్నది. అయితే ఇప్పటి వరకు మల్టీనేషనల్ టోర్నీల్లో అయిదుసార్లు ఇండో, పాక్ జట్లు ఫైనల్లో తలపడ్డాయి. అయిదింటిలో పాకిస్థాన్ మూడు సార్లు ఫైనల్స్ గెలిచింది. తొలిసారి ఇండోపాక్ జట్లు వరల్డ్ చాంపియన్‌షిప్ క్రికెట్ ఫైనల్లో తలపడ్డాయి. ఆ టోర్నమెంట్ 1985లో జరిగింది. ఆ మ్యాచ్‌లో ఇండియా విజయం సాధించింది. చివరిసారి రెండు జట్లు 2017లో చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఆడాయి. ఆ మ్యాచ్‌లో 180 రన్స్ తేడాతో పాకిస్థాన్ గెలుపొందింది. వరల్డ్ చాంపియ న్షిప్ ఆఫ్ క్రికెట్, 1984ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 9 వికెట్లు కోల్పోయి 176 రన్స్ చేసింది. జావెద్ మియందాద్ 92 బంతుల్లో 48 రన్స్ చేశాడు. భారత బౌలర్ కపిల్ దేవ్ 23 పరుగులిచ్చి మూడు వికెట్లు, శివరామకృష్ణన్ 35 రన్స్ ఇచ్చి మూడు వికెట్లు తీసుకున్నారు. ఆ తర్వాత రవిశాస్త్రి 63, శ్రీకాంత్ 67 రన్స్ స్కోరు చేసి 8 వికెట్ల తేడాతో ఇండియాకు విజయాన్ని అందించారు. ఆస్ట్రల్-ఆసియా కప్ ఫైనల్ 1986ఇండియా ఫస్ట్ బ్యాటింగ్ చేసింది. 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 245 రన్స్ చేసింది. సునీల్ గవాస్కర్ 134 బంతుల్లో 92 రన్స్ చేశాడు. అయితే పాకిస్థాన్ ఆ టార్గెట్‌ను ఛేజ్ చేసింది. చివరి బంతికి జావెద్ మియందాద్ సిక్సర్ కొట్టి భారత్‌ను నిరాశ పరిచాడు. చేతన్ శర్మ బౌలింగ్‌లో అతను సిక్సర్ బాదాడు.



మియందాద్ 114 బంతుల్లో 116 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆస్ట్రల్-ఆసియా కప్ ఫైనల్ 1994పాకిస్థాన్ ఫస్ట్ బ్యాటింగ్ చేసి 6 వికెట్లకు 250 రన్స్ స్కోర్ చేసింది. సయిద్ అన్వర్ 47, ఆమిర్ సోహెల్ 69, బాసిత్ అలీ 57 రన్స్ స్కోర్ చేశారు. చేజింగ్ ఇండియా తడబడింది. 211 పరుగులకే ఆలౌటైంది. వినోద్ కాంబ్లీ ఒంటిరి పోరాటం చేశాడు. అతను 56 రన్స్ స్కోర్ చేశాడు.ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ ఫైనల్‌ఫైనల్లో గౌతం గంభీర్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 54 బంతుల్లో 75 రన్స్ చేశాడు. రోహిత్ శర్మ కూడా 16 బంతుల్లో 30 రన్స్ చేశాడు. దీంతో ఇండియా 20 ఓవర్లలో 5 వికెట్లకు 157 రన్స్ చేసింది. దీనికి బదులుగా పాకిస్థాన్ ధీటుగా ఆడినా 152 రన్స్‌కే ఆలౌటైంది. మిస్బా ఉల్ హక్ ఒంటరి పోరాటం చేసినా ఓటమి తప్పలేదు. చాంపియన్స్ ట్రోఫీ 2017 ఫైనల్టోర్నీలో ఫేవరేట్‌గా పోటీలో దిగిన భారత్ అనూహ్యతి రీతిలో ఫైనల్లో ఓడింది. పాక్ బ్యాటర్ ఫకర్ జమాన్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అతను 114 రన్స్ స్కోర్ చేశాడు పాకిస్థాన్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లకు 338 రన్స్ చేసింది. ఇక చేజింగ్ ఇండియా బ్యాటింగ్ లైనప్ తడబడింది. రోహిత్, విరాట్, ధావన్ వికెట్లను ఆమిర్ తీశాడు. ఇండియా 158 రన్స్ కే ఆలౌటై.. 180 రన్స్ తేడాతో ఓడిపోయింది

# 9 ఫోర్లు, 12 సిక్సర్లతో వైభవ్ సంభవం.


టీమిండియా అండర్ 19 ఆటగాడు వైభవ్ సూర్యవంశీ తన తొలి ఆస్ట్రేలియా వైట్-బాల్ సిరీస్‌లో 124 పరుగులు చేసి అదరగొట్టాడు. ఇంగ్లాండ్ పర్యటనలో తన ప్రతాపం చూపించిన వైభవ్.. ఇప్పుడుమరోసారి తన బ్యాట్‌తో రుచి చూపించాడు. ఆస్ట్రేలియాలో జరిగిన మూడు మ్యాచ్‌ల అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ 110 బంతులు ఎదుర్కొని 41.33 సగటు, 112.72 స్ట్రైక్ రేట్‌తో కేవలం 124 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లలో అతడి బ్యాట్ నుంచి 9 సిక్సర్లు, 12 ఫోర్లు వచ్చాయి. ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ అండర్-19 జట్టు సిరీస్ గెలుచుకుంది. సెప్టెంబర్ 24న బ్రిస్బేన్‌లోని ఇయాన్ హీలీ ఓవల్‌లో జరిగిన రెండవ యూత్ వన్డేలో భారత అండర్ 19 జట్టు ఆస్ట్రేలియా అండర్ 19 జట్టును 51 పరుగుల తేడాతో ఓడించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా జట్టుకు వైభవ్ సూర్యవంశీ (68 బంతుల్లో 70), విహాన్ మల్హోత్రా (74 బంతుల్లో 70), అభిజ్ఞాన్ కుందు (64 బంతుల్లో 71) అద్భుతంగా బ్యాటింగ్ చేయడంతో 49.4 ఓవర్లలో 300 పరుగులకు ఆలౌటైంది. దీనికి సమాధానంగా ఆస్ట్రేలియా 47.2 ఓవర్లలో 249 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ ఆయుష్ మాత్రే(3/27, 4



ఓవర్లు) మూడు వికెట్లు పడగొట్టి కీలక పాత్ర పోషించాడు. మరోవైపు కనిష్క్ చౌహాన్ పది ఓవర్లలో రెండు వికెట్లు (2/50) తీసుకున్నాడు. ఆయుష్ మాత్రే రెండు బంతుల్లోనే డకౌట్ అయి పెవిలియన్‌కు చేరడంతో భారత్‌కు గొప్ప ఆరంభం లభించలేదు. ఆ తర్వాత విహాన్ మల్హోత్రా, వైభవ్ సూర్యవంశీతో కలిసి 111 బంతుల్లో రెండో వికెట్‌కు 117 పరుగులు జోడించారు. సూర్యవంశీ 54 బంతుల్లో తన అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. తన మైలురాయిని చేరుకున్న తర్వాత గేర్ మార్చి.. మొత్తంగా 68 బంతుల్లో 70 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. అతడు అవుట్ అనంతరం విహాన్ మల్హోత్రా, అభిజ్ఞాన్ కుందు భారత్ 300 పరుగులు చేయడంలో సహాయపడ్డారు.

# టీమిండియా వద్దంది ఇంగ్లాండ్ రారమ్మంది

భారత్ తరపున 21 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన కర్ణాటక ఆటగాడు గత 3 సంవత్సరాలుగా టీం ఇండియా తరపున ఆడే అవకాశం పొందడం లేకపోయాడు. దీంతో ఇంగ్లాండ్‌లో తేలిన ఆ ప్లేయర్.. సెంచరీతో తన సత్తా చాటాడు. ఇంగ్లాండ్‌లో తన మొదటి సెంచరీ సాధించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడిన ఈ ఆటగాడు.. విదేశీ గడ్డపై 20 ఫోర్లు, 5 సిక్సర్లు కొట్టి సెంచరీకి చేరాడు. అలాగే సెంచరీ మార్క్‌ను కూడా మయాంక్ అగర్వాల్ సిక్స్‌తో పూర్తి చేశాడు. మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాపై అంతర్జాతీయ అరంగేట్రం చేసిన మయాంక్ అగర్వాల్ ఇంగ్లాండ్‌లో అద్భుతంగా రాణించాడు. కౌంటీ ఛాంపియన్‌షిప్ డివిజన్ 1లో యార్క్‌షైర్ తరపున ఆడుతూ, డర్హామ్‌పై అద్భుతమైన సెంచరీ సాధించాడు. ఇది అతని డొమెస్టిక్ కెరీర్‌లో 19వ సెంచరీ. మయాంక్ అగర్వాల్ ఇంగ్లాండ్‌లో తన తొలి సెంచరీని 120 బంతుల్లో పూర్తి చేశాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ ఆఫ్ఘనిస్తాన్ బౌలర్ షఫీకుల్లా గఫారి బౌలింగ్‌లో సిక్స్ కొట్టి తన సెంచరీని పూర్తి చేశాడు. మొదటి మ్యాచ్‌లో విఫలమైన తర్వాత, అతను తన రెండవ మ్యాచ్‌లో 195 బంతుల్లో 20 ఫోర్లు, 5 సిక్సర్లతో సహా 175 పరుగులు చేసి అద్భుతమైన పునరాగమనం చేశాడు. మయాంక్ అగర్వాల్ ఇన్నింగ్స్‌తో




యార్క్ షైర్ జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 5 వికెట్లకు 314 పరుగులు చేసింది. డర్హామ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 346 పరుగులకే ఆలౌట్ అయింది. మయాంక్ అగర్వాల్ తొలిసారి కౌంటీ క్రికెట్ ఆడుతున్నాడు. గతంలో దేశవాళీ క్రికెట్‌లో కూడా అతను బాగా రాణించాడు. 2022లో శ్రీలంకతో స్వదేశంలో చివరి టెస్ట్ మ్యాచ్ ఆడిన మయాంక్ అగర్వాల్ టెస్ట్ క్రికెట్‌లో అసాధారణ ప్రదర్శన ఇచ్చాడు. ఇప్పటివరకు టీం ఇండియా తరపున 21 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. 36 ఇన్నింగ్స్‌లలో, అతను 41.33 సగటుతో 1488 పరుగులు చేశాడు, ఇందులో నాలుగు సెంచరీలు, ఆరు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే టీమిండియా తరపున ఐదు వన్డేలు కూడా ఆడాడు మయాంక్ అగర్వాల్. అయితే, ఆ మ్యాచ్‌లలో అతను బాగా రాణించలేదు. 17.20 సగటుతో 86 పరుగులు మాత్రమే చేశాడు. ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో అతను 114 మ్యాచ్‌ల్లో 43.41 సగటుతో 8251 పరుగులు చేశాడు. వాటిలో 19 సెంచరీలు, 44 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# తొలిరోజే పతక జోరు




ఢిల్లీ: ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచకప్‌లో భారత జట్టు తొలి రోజే అదరగొట్టింది. ఢిల్లీలోని కర్ణిసేన షూటింగ్ రేంజ్‌లో జరుగుతున్న ఈ టోర్నీ మహిళల 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో భారత్ మూడు పతకాలూ గెలిచి క్లీన్‌స్వీప్ చేసింది. ఇటీవల కజకిస్థాన్‌లో ముగిసిన ఏషియన్ చాంపియన్‌షిప్స్‌లో భాగంగా 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్‌లో స్వర్ణం గెలిచిన యువ షూటర్ అనుష్క ఠాకూర్.. అదే జోరును కొనసాగిస్తూ గురువారం జరిగిన 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో 621.6 పాయింట్లు స్కోరుచేసి బంగారు పతకం గెలిచింది. అనిష్క (619.2) రజతం నెగ్గగా ఆధ్య అగర్వాల్ (615.9) కాంస్యం నెగ్గింది. ఇదే క్యాటగిరీ పురుషుల ఈవెంట్‌లో దీపేంద్ర సింగ్ షెకావత్ (617.9) రెండో స్థానంలో నిలిచి సిల్వర్ సాధించగా రోహిత్ (616.3) కాంస్యం గెలిచాడు.

# మీ డబ్బు 10 రెట్లు పెంచుకోవాలని అనుకుంటున్నారా



ఒక రూపాయి రేపు లక్ష రూపాయలు అవుతాయి. అలా అవ్వాలంటే.. డబ్బును సరైన మార్గంలో పెట్టుబడి పెట్టాలి. అలా చేస్తే డబ్బు అదే పెరుగుతుంది. మరి మీ కష్టార్జితాన్ని పదింతలు పెంచుకోవడానికి సరైన మార్గాలు ఏంటో ఇప్పుడు చూద్దాం..డబ్బు పెరుగుతుందా? అని ఎవరైనా అడిగితే.. ఎస్ కచ్చితంగా పెరుగుతుందని చెప్పొచ్చు. ఈ రోజు ఒక రూపాయి రేపు లక్ష రూపాయలు అవుతాయి. అలా అవ్వాలంటే.. డబ్బును సరైన మార్గంలో పెట్టుబడి పెట్టాలి. మరి మీ కష్టార్జితాన్ని పదింతలు పెంచుకోవడానికి సరైన మార్గాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. డబ్బు పెరుగుతుందా? అని ఎవరైనా అడిగితే.. ఎస్ కచ్చితంగా పెరుగుతుందని చెప్పొచ్చు. ఈ రోజు ఒక రూపాయి రేపు లక్ష రూపాయలు అవుతాయి. అలా అవ్వాలంటే.. డబ్బును సరైన మార్గంలో పెట్టుబడి పెట్టాలి. మరి మీ కష్టార్జితాన్ని పదింతలు పెంచుకోవడానికి సరైన మార్గాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. రియల్ ఎస్టేట్.. పెట్టుబడి విషయానికి వస్తే చాలా మంది మొదట పెద్ద నగరాల్లో అపార్ట్‌మెంట్లు కొనాలని ఆలోచిస్తారు. కానీ ఇది లాభదాయకం కాదు. మీరు రూ.50 లక్షలకు అపార్ట్‌మెంట్ కొంటే, ఇంటి విలువ 10 సంవత్సరాల తర్వాత రూ.40 లక్షలకు తగ్గిపోతుంది. మీరు ఆ అపార్ట్‌మెంట్‌ను 10 సంవత్సరాలు అద్దెకు తీసుకున్నప్పటికీ, దాని నుండి మీకు ఆదాయంగా రూ.10 లక్షలు రియల్ ఎస్టేట్.. పెట్టుబడి విషయానికి వస్తే చాలా మంది మొదట పెద్ద నగరాల్లో అపార్ట్‌మెంట్లు కొనాలని ఆలోచిస్తారు. కానీ ఇది లాభదాయకం కాదు. మీరు రూ.50 లక్షలకు అపార్ట్‌మెంట్ కొంటే, ఇంటి విలువ 10 సంవత్సరాల తర్వాత రూ.40 లక్షలకు తగ్గిపోతుంది. మీరు ఆ అపార్ట్‌మెంట్‌ను 10 సంవత్సరాలు అద్దెకు తీసుకున్నప్పటికీ, దాని నుండి మీకు ఆదాయంగా రూ.10 లక్షలు ఇంటి విలువ రూ.40 లక్షలు, 10 సంవత్సరాల అద్దె రూ.10 లక్షలు అని మనం అనుకోలేము. కారణం ఏమిటంటే 10 సంవత్సరాలలో రూ.50 లక్షల విలువ ద్రవ్యోల్బణం ప్రకారం రూ.95 లక్షలు అవ్వాలి. కానీ అపార్ట్‌మెంట్ కొంటే ఆ వ్యక్తి రూ.45 లక్షల లాభం కోల్పోతాడు. అదేవిధంగా మీరు రూ.50 లక్షలకు నరకంలో ఒక ప్రత్యేక ఇంటిని కొనుగోలు చేస్తే 10 సంవత్సరాల తర్వాత ఇంటి విలువ తగ్గినప్పటికీ, స్థలం విలువ చాలా ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా, ఖాళీ ప్లాట్లు, వ్యవసాయ భూములు పెట్టుబడికి ఇంటి విలువ రూ.40 లక్షలు, 10 సంవత్సరాల అద్దె రూ.10 లక్షలు అని మనం అనుకోలేము. కారణం ఏమిటంటే 10 సంవత్సరాలలో రూ.50 లక్షల విలువ ద్రవ్యోల్బణం ప్రకారం రూ.95 లక్షలు అవ్వాలి. కానీ అపార్ట్‌మెంట్ కొంటే ఆ వ్యక్తి రూ.45 లక్షల లాభం కోల్పోతాడు. అదేవిధంగా మీరు రూ.50 లక్షలకు నరకంలో ఒక ప్రత్యేక ఇంటిని కొనుగోలు చేస్తే 10 సంవత్సరాల తర్వాత ఇంటి విలువ తగ్గినప్పటికీ, స్థలం విలువ చాలా ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా, ఖాళీ ప్లాట్లు, వ్యవసాయ భూములు పెట్టుబడికి బంగారం.. పెట్టుబడికి ఉత్తమ ఎంపిక బంగారం కొనడం. బంగారాన్ని ఆభరణాలుగా కొనడానికి బదులుగా నాణేలు, బిస్కెట్లలో కొనడం మంచిది. ఎందుకంటే మీరు బంగారాన్ని ఆభరణాలుగా కొనుగోలు చేసినప్పుడు, ప్రాసెసింగ్ రుసుము, నష్టానికి 10 శాతం ఎక్కువ చెల్లిస్తారు. మీరు అదే బంగారు నాణేలు, బిస్కెట్లను కొనుగోలు చేస్తే, మీరు ప్రాసెసింగ్ రుసుము, నష్టాన్ని జోడించలేరు. మీరు కొనుగోలు చేసిన ఒక నెలలోపు ఒక నగను అమ్మితే, బంగారం ధర పెరిగినప్పటికీ, ప్రాసెసింగ్ రుసుము, నష్టం ఇప్పటికీ మీకు నష్టమే. కానీ మీరు బంగారు నాణేలు, బిస్కెట్లను అమ్మినప్పుడు, మీరు లాభం మాత్రమే పొందుతారు. బంగారం.. పెట్టుబడికి ఉత్తమ ఎంపిక బంగారం కొనడం. బంగారాన్ని ఆభరణాలుగా కొనడానికి బదులుగా నాణేలు, బిస్కెట్లలో కొనడం మంచిది. ఎందుకంటే మీరు బంగారాన్ని ఆభరణాలుగా కొనుగోలు చేసినప్పుడు, ప్రాసెసింగ్ రుసుము, నష్టానికి 10 శాతం ఎక్కువ చెల్లిస్తారు. మీరు అదే బంగారు నాణేలు, బిస్కెట్లను కొనుగోలు చేస్తే, మీరు ప్రాసెసింగ్ రుసుము, నష్టాన్ని జోడించలేరు. మీరు కొనుగోలు చేసిన ఒక నెలలోపు ఒక నగను అమ్మితే, బంగారం ధర పెరిగినప్పటికీ, ప్రాసెసింగ్ రుసుము, నష్టం ఇప్పటికీ మీకు నష్టమే. కానీ మీరు బంగారు నాణేలు, బిస్కెట్లను అమ్మినప్పుడు, మీరు లాభం మాత్రమే పొందుతారు. బీమా, ఫిక్స్‌డ్ డిపాజిట్.. మీరు బీమా ద్వారా ఆదాయం సంపాదించాలనుకుంటే, సాంప్రదాయ పథకాలను మాత్రమే ఎంచుకోండి. ప్రధానంగా స్టాక్ మార్కెట్‌పై దృష్టి సారించే బీమాలు కొన్నిసార్లు నష్టాలను ఇవ్వవచ్చు. బీమా ద్వారా కంటే ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా ఆదాయం సంపాదించడం ఎల్లప్పుడూ సురక్షితం. మీరు 10 సంవత్సరాల పాటు బీమాను కొనుగోలు చేస్తే, 12వ సంవత్సరం నుండి మీకు సంవత్సరానికి రూ.85000-95000 ఆదాయం లభిస్తుంది, చెల్లించిన మొత్తం రూ.11 లక్షలు మాత్రమే. మీరు అదే డబ్బును డిపాజిట్‌గా ఉంచుకుంటే, 10 సంవత్సరాల తర్వాత మీకు సంవత్సరానికి రూ.1,23,500 వడ్డీ లభిస్తుంది, అసలు మొత్తం రూ.19 లక్షలు ఉంటుంది. బీమా, ఫిక్స్‌డ్ డిపాజిట్.. మీరు బీమా ద్వారా ఆదాయం సంపాదించాలనుకుం టే, సాంప్రదాయ పథక ాలను మాత్రమే ఎంచుకోండి. ప్రధానంగా స్టాక్ మార్కెట్‌పై దృష్టి సారించే బీమాలు కొన్నిసార్లు నష్టాలను ఇవ్వవచ్చు. బీమా ద్వారా కంటే ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా ఆదాయం సంపాది ంచడం ఎల్లప్పుడూ సురక్షితం. మీరు 10 సంవత్సరాల పాటు బీమాను కొనుగోలు చేస్తే, 12వ సంవత్సరం నుండి మీకు సంవత్సరానికి రూ.85000-95000 ఆదాయం లభిస్తుంది, చెల్లించిన మొత్తం రూ.11 లక్షలు మాత్రమే. మీరు అదే డబ్బును డిపాజిట్‌గా ఉంచుకుంటే, 10 సంవత్సరాల తర్వాత మీకు సంవత్సరానికి రూ.1,23,500 వడ్డీ లభిస్తుంది, అసలు మొత్తం రూ.19 లక్షలు ఉంటుంది.

# అమెజాన్ గ్రేట్ పొదుపు పండగ సేల్ షురూ

దేశవ్యాప్తంగా జీఎస్టీ 2.0 సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చింది. సామాన్యుడికి అవసరమైన ప్రతీ వస్తువు ధర తగ్గేలా కేంద్రం చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక స్టోర్ ఫ్రంట్ ది గ్రేట్ సేవింగ్స్ సెలబ్రేషన్, ను ప్రారంభించింది. సెప్టెంబర్ 23న ప్రారంభమైన అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ కోసం స్టోర్ ఫ్రంట్‌లో గృహోపకర ణాలు, ఎలక్ట్రానిక్స్, రోజువారీ నిత్యావసరాలు, ఆరోగ్య సంరక్షణ, ఫ్యాషన్ తోపాటు మరెన్నో వస్తువులను పొదుపుతో కూడిన ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రైమ్ సభ్యులు సెప్టెంబర్ 22 అర్ధరాత్రి నుండి 24 గంటల ముందస్తు యాక్సెస్‌ను పొందుతున్నారు. లో భాగంగా, స్టోర్ ఫ్రంట్ వర్తించే పొదుపులను ప్రతిబింబించే ఉత్పత్తులపై బ్యాడ్జ్‌లను ప్రకటించింది. దీంతో కస్టమర్లు ఈ ఆఫర్‌లను గుర్తించడం, షాపింగ్ చేయడం సులభం అవుతుంది. ప్రైమ్ ఎర్లీ యాక్సెస్ సమయంలో, ఈ బ్యాడ్జ్‌లు "ప్రైమ్ డీల్ సేవింగ్స్", ప్రధాన ఈవెంట్ "డీల్ విత్ సేవింగ్స్" తో అందుబాటులోకి తీసుకువచ్చింది అమెజాన్. సేవింగ్స్, ప్రైమ్ డీల్‌లతో పాటు, కస్టమర్లు విక్రేతల నుండి విస్తృత శ్రేణి పండుగ డీల్‌లను, ద్వారా నో-కాస్ట్‌వంటి సరసమైన సదుపాయాను కల్పిస్తోంది. అంతేకాకుండా రివార్డ్స్ గోల్డ్ ద్వారా ప్రైమ్ సభ్యులకు 5% వరకు హామీతో కూడిన 'క్యాష్‌బ్యాక్'లి వంటి ప్రయోజనాలను కూడా కల్పిస్తుంది. అయితే వీటికి వర్తించే నిబంధనలు, షరతులు యాక్సెస్ చేయవచ్చు. విక్రేతలకు మద్దతు ఇవ్వడం, కేంద్ర ప్రభుత్వ




సంస్కరణలకు అనుగుణంగా అమెజాన్ మార్పులకు శ్రీకారం చుడుతోంది. దేశం పట్ల నిబద్ధతలో భాగంగా, సెప్టెంబర్ 22, 2025 నుండి అమలులోకి వచ్చే కొత్త రేట్లకు విక్రేతలు సజావుగా మారడానికి సహాయపడే విధానాలను అమలు చేసింది. సరైన రేట్లు, ఉత్పత్తి పన్ను కోడ్‌లు వారి ఉత్పత్తులకు ఖచ్చితత్వాన్ని సమీక్షించడానికి, ఇటు విక్రేతలకు, అటు వినియోగదారులకు మద్దతు ఇస్తోంది. సాధ్యమైన చోటల్లా, ఎంపిక చేసిన ఉత్పత్తి వర్గాల కోసం విక్రేతల జాబితాలపైరేట్లు, లను ఆటోమెటిక్‌గా అప్‌డేట్ చేస్తోంది. పన్ను కోడ్‌ల సూక్ష్మ నైపుణ్యాలను అర్థం చేసుకుని, సమగ్ర వనరులతో విక్రేతలను సన్నద్ధం చేస్తోంది అమెజాన్. ముఖ్యంగా లోని విక్రేతలు ఉత్పత్తుల ధరలపై పూర్తి నియంత్రణను కొనసాగిస్తున్నప్పటికీ, వర్తించే ఉత్పత్తి వర్గాలలోని వినియోగదారులకు %+లూ% తగ్గింపుల ప్రయోజనాలను సౌకర్యవంతంగా అందించడానికి అమెజాన్ వీలు కల్పిస్తోంది. ఈ పండుగ సీజన్‌లో, అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ అనేది ప్రయోజనాలు, ఉత్తేజకరమైన ఆఫర్‌లు, సాటిలేని ఎంపికతో కస్టమర్‌లు తమ పొదుపులను పెంచుకోవడానికి సరైన సమయం. దుకాణదారులు ఒక లక్షకు పైగా ఉత్పత్తులను,వంటి ప్రముఖ బ్రాండ్‌ల నుండి 30,000ం కొత్త లాంచ్‌లను అమెజాన్ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఐఫోన్ 15 ధర రూ. 43,749లి+% ధర రూ. 71,999లిగా నిర్ణయించింది. అంతేకాకుండా ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, బ్యూటీ, హెూమ్, రోజువారీ నిత్యావసర వస్తువులపై 80% వరకు తగ్గింపు వంటి వాటిని కూడా మిస్ చేయకూడని డీల్‌లలో చేర్చారు.

# జీఎస్టీ తగ్గింపు, నవరాత్రుల ఎఫెక్ట్

కేంద్రం జీఎస్టీ రేట్లను తగ్గించిన విషయం తెలిసిందే. కొత్త రేట్లు ఈనెల 22 నుంచి అమల్లోకి వచ్చాయి. దీంతో వినియోగదారుల్లో ఉత్సాహం రెట్టింపైంది. పలు వస్తువుల రేట్లు తగ్గడంతో పాటుగా నవరాత్రుల సందర్భంగా పలు సంస్థలు భారీ ఆఫర్లు ప్రకటించడంతో తొలి రోజు దేశంలో కొనుగోళ్లు భారీగా జరిగాయి. ఫలితంగా మూడున్నర దశాబ్దాల్లోనే లేనంతగా డిజిటల్ చెల్లింపులు ఒక్కరోజులోనే రికార్డు స్థాయిలో పెరిగాయి. జీఎస్టీ రేట్లు తగ్గిన తొలిరోజైన సెప్టెంబర్ 22న ఏకంగా రూ.11 లక్షల కోట్ల విలువైన డిజిటల్ లావాదేవీలు నమోదైనట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ లావాదేవీల్లో అధికభాగం ఆర్‌టీజీఎస్ ద్వారా జరిగినవే కావడం గమనార్హం. ఆర్‌టీజీఎస్ ద్వారా రూ. 8.2 లక్షల కోట్లు, నెఫ్ట్ ద్వారా రూ. 1.6 లక్షల కోట్లు, యూపీఐ ద్వారా రూ. 82,477 కోట్ల చెల్లింపులు జరిగినట్లు ఆర్‌బీఐ గణాంకాలు వెల్లడించాయి. అంతేకాదు డెబిట్, క్రెడిడ్ కార్డు చెల్లింపులు కూడా పెరిగాయి. క్రెడిట్ కార్డు చెల్లింపులు 6 రెట్లు పెరిగి రూ.10,411 కోట్లకు, డెబిట్ కార్డు చెల్లింపులు 4 రెట్లు



అధికమై రూ.814 కోట్లకు సెప్టెంబర్ 21న దేశవ్యాప్తంగా నమోదైన డిజిటల్ చెల్లింపుల విలువ కేవలం రూ.1.1 లక్షల కోట్లుగా మాత్రమే ఉంది. అదే జీఎస్టీ రేట్లు తగ్గింపు అమల్లోకి వచ్చిన ఒక్క రోజులోనే డిజిటల్ లావాదేవీలు ఏకంగా 10 రెట్లు పెరగడం విశేషం. జీఎస్టీ రేట్లు తగ్గింపు తొలిరోజు కార్ల అమ్మకాలు భారీగా జరిగినట్లు మారుతీ, టాటా, హ్యుందాయ్ సంస్థలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక సెప్టెంబర్ 23న కూడా రూ.11.19 లక్షల కోట్ల విలువైన డిజిటల్ చెల్లింపులు నమోదయ్యాయి.

## మూడు నిమిషాల ముప్పై సెకన్స్‌తో ప్రభాస్ మూవీ ట్రైలర్.




పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్' నుంచి ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇప్పటికే గ్లిమ్స్, టీజర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ సినిమాకు సంబంధించి ఫుల్ లెంగ్త్ ట్రైలర్‌ను అక్టోబర్ 2న విడుదల చేయబోతున్నారు. అయితే ట్రైలర్‌ను యూవీ క్రియేషన్స్ భారీగా ప్లాన్ చేస్తోంది. అదే రోజు విడుదల కాబోతున్న 'కాంతారా ఛాప్టర్ 1' సినిమాతో పాటు 'ది రాజా సాబ్' ట్రైలర్‌ను థియేటర్లలో స్క్రీన్ చేయనున్నారు. ఇప్పటికే ఈ ట్రైలర్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సుమారు 3 నిమిషాల 30 సెకన్ల నిడివి ఉన్న ఈ ట్రైలర్‌కు సర్టిఫికెట్ లభించింది. ఈసారి డైరెక్టర్ మారుతి, టీజర్‌లో చూపించిన రొమాంటిక్, కామెడీ షేడ్స్‌కి భిన్నంగా, హారర్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో కూడిన ట్రైలర్‌ను రెడీ చేశాడట. దీంతో సినిమాపై ఉన్న హైప్‌ను మరింత పెంచాలని చూస్తున్నారు మేకర్స్. ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ముఖ్య పాత్రల్లో వీటీవీ గణేష్, షకలక శంకర్ కనిపించనుండగా, బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ విలన్‌గా తెరపై కనిపించనున్నాడు. మొదట విడుదలైన టీజర్‌లో డిసెంబర్ 5న సినిమాను రిలీజ్ చేస్తామని ప్రకటించిన చిత్ర బృందం, జనవరి 9, 2025కి చిత్రాన్ని వాయిదా వేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ట్రైలర్‌లోనే ఖచ్చితమైన రిలీజ్ డేట్‌ను వెల్లడించే అవకాశముందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ట్రైలర్ విడుదలతో సినిమాపై మిగతా అప్డేట్స్ కూడా రెగ్యులర్‌గా వస్తాయన్న అంచనాలు ఉన్నాయి. ప్రభాస్ ఫ్యాన్స్‌కు ఇది నిజంగా ఒక పెద్ద సర్‌ప్రైజ్ అని చెప్పవచ్చు. ప్రభాస్ నుంచి చాలా కాలం తర్వాత ఒక రొమాంటిక్ ఎంటర్టైనర్ గా వస్తున్న రాజా సాబ్ సినిమాపై అంచనాలు మాత్రం భారీగానే ఉన్నాయి. మారుతి కూడా మూవీపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ఈ సినిమాతో ప్రభాస్ రేంజ్ మరింత పెరగడం ఖాయం అంటున్నారు. ఇక ప్రభాస్ నుండి త్వరలో ఫౌజీ, సలార్ 2, స్పిరిట్ చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఇందులో కొన్ని చిత్రాలు సెట్స్ పై ఉన్నాయి. స్పిరిట్ కోసం ఫ్యాన్స్ ప్రత్యేకంగా ఎదురు చూస్తున్నారు.

## దుమ్ము రేపిన పవన్ కళ్యాణ్ 'ఓజీ' ఓపెనింగ్స్



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన మోస్ట్ అవైటెడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఓజీ సెప్టెంబర్ 25న గ్రాండ్‌గా విడుదలై, మొదటి రోజే బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇప్పటికే టీజర్, ట్రైలర్‌లు, పాటలతో భారీ హైప్ క్రియేట్ చేయగా.. రిలీజ్ రోజున అభిమానుల నుంచి అద్భుత స్పందన అందుకుంది. ట్రేడ్ వర్గాల ప్రకారం, 'ఓజీ' వరల్డ్ వైడ్‌గా తొలిరోజే దాదాపు ?150 కోట్ల గ్రాస్ కలెక్షన్లు సాధించింది. ఇందులో ఇండియా వైడ్ షోస్ ద్వారా ?65 కోట్లు, ఓవర్సీస్ ప్రీమియర్స్ ద్వారా ?27 కోట్లు (3.65 మిలియన్ డాలర్లు) రాబట్టినట్లు సమాచారం. ఆంధ్ర ప్రదేశ్: ?30.80 కోట్లు, తెలంగాణ: ?26 కోట్లు, కర్ణాటక: ?6.37 కోట్లు, తమిళనాడు: ?1.20 కోట్లు, ఓవర్సీస్ (ప్రధానంగా నార్త్ అమెరికా): ?24.85 కోట్లు, ఇతర దేశాలు: ?7.55 కోట్లు వసూలు చేసినట్టు సమాచారం. ఇక తెలుగు రాష్ట్రాల్లో కూడా ఓజీ దుమ్ము లేపింది. తెలుగు రాష్ట్రాల్లో 'ఓజీ' సినిమా ఓపెనింగ్స్ అంచనాలను మించి ఉండడం విశేషం. నైజాం: ?20.7 కోట్లు గ్రాస్ , ఉత్తరాంధ్ర: ?6.70 కోట్లు, ఈస్ట్ గోదావరి: ?5.30 కోట్లు, గుంటూరు: ?6.35 కోట్లు, పెయిడ్ ప్రీమియర్స్ ద్వారా: ?20.25 కోట్లు షేర్, నెట్ కలెక్షన్లు : దాదాపు ?70 కోట్ల వసూళ్లు వచ్చినట్టు తెలుస్తుంది. భారతీయ సినిమా చరిత్రంలో ఓపెనింగ్ రోజు ఎక్కువ కలెక్షన్స్ వసూలు చేసిన సినిమాలలో ఓజీ కూడా ఒకటిగా నిలిచింది. పుష్ప2 : ది రైజ్ రూ.274 కోట్లతో టాప్ పొజీషన్‌లో ఉండగా, ఓజీ 7వ స్థానం దక్కించుకుంది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హష్మీ విలన్‌గా నటించగా, హీరోయిన్‌గా ప్రియాంక అరుల్ మోహన్ మెరిశారు. అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శుభలేఖ సుధాకర్, హరీష్ ఉత్తమన్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు. రవి కె చంద్రన్ సినిమాటోగ్రఫీ అందించగా, ఎస్ఎస్ థమన్ మ్యూజిక్ అందించారు. ఈ చిత్రాన్ని డీవీవీ దానయ్య ?250 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఈ మూవీ ప్రీ రిలీజ్ బిజినెస్ విషయానికి వస్తే.. తెలుగు రాష్ట్రాల్లో: ?157 కోట్లు, కర్ణాటక ం తమిళనాడు ం కేరళ: ?11 కోట్లు, నార్త్ అమెరికా: ?25.5 కోట్లు, వర్ల్డ్ వైడ్ ప్రీ రిలీజ్ బిజినెస్: ?193.5 కోట్లు, బ్రేక్ ఈవెన్ టార్గెట్ (షేర్): ?200 కోట్లు, గ్రాస్ బ్రేక్ ఈవెన్ టార్గెట్: ?400 కోట్లు. మొత్తంగాపవన్ కళ్యాణ్ అభిమానుల కోసం ఈ సినిమా ఫెస్టివల్‌గా మారింది. ప్రీమియర్స్ నుంచే రికార్డులు సృష్టిస్తూ, దుమ్మురేపిన 'ఓజీ' తొలి రోజు కలెక్షన్లు టాలీవుడ్ హిస్టరీలోనే మరో మెరుపు అధ్యాయంగా నిలిచే అవకాశం కనిపిస్తోంది. ఇప్పుడు ఈ జోరు వారం రోజులపాటు కొనసాగిసేఈ చిత్రం బ్లాక్‌బస్టర్‌గా నిలవడం ఖాయం అంటున్నారు ట్రేడ్ అనలిస్టులు.

## పూజా హేగ్డాని వదలని బ్యాడ్ లక్



హీరోయిన్ పూజా హెగ్డే గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు కొన్ని సంవత్సరాల క్రితం వరకు తెలుగు చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్ గా వెలుగొందిందీ అందాల తార. తెలుగు చిత్ర పరిశ్రమలో వరుస హిట్ చిత్రాలను అందించిన ఘనత పూజా హెగ్డేకి దక్కింది. హీరోయిన్ పూజా హెగ్డే గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు కొన్ని సంవత్సరాల క్రితం వరకు తెలుగు చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్ గా వెలుగొందిందీ అందాల తార. తెలుగు చిత్ర పరిశ్రమలో వరుస హిట్ చిత్రాలను అందించిన ఘనత పూజా హెగ్డేకి దక్కింది. హీరోయిన్ పూజా హెగ్డే గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు కొన్ని సంవత్సరాల క్రితం వరకు తెలుగు చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్ గా వెలుగొందిందీ అందాల తార. తెలుగు చిత్ర పరిశ్రమలో వరుస హిట్ చిత్రాలను అందించిన ఘనత పూజా హెగ్డేకి దక్కింది.మోడలింగ్ రంగం నుంచి సినిమాల్లోకి వచ్చిన ఈ అమ్మడు.. ముకుంద, ఒక లైలా కోసం సినిమాలతో తెలుగు తెరకు పరిచయమైంది. కెరీర్ మొదట్లో ప్లాపులే అందుకున్నప్పటికీ అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది.మోడలింగ్ రంగం నుంచి సినిమాల్లోకి వచ్చిన ఈ అమ్మడు.. ముకుంద, ఒక లైలా కోసం సినిమాలతో తెలుగు తెరకు పరిచయమైంది. కెరీర్ మొదట్లో ప్లాపులే అందుకున్నప్పటికీ అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది.దీంతో ఈ బ్యూటీకి ఆఫర్స్ క్యూ కట్టాయి. దువ్వాడ జగన్నాథం, అరవింద సమేత, మహర్షి, గద్దలకొండ గణేష్, అలా వైకుంఠపురంలో వంటి చిత్రాలతో వరుసగా హిట్లు అందుకుంది. అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు, ప్రభాస్, రామ్ చరణ్, పవన్ కళ్యాణ్ తదితర తెలుగు స్టార్ నటులందరితోనూ స్క్రీన్ షేర్ చేసుకుంది.దీంతో ఈ బ్యూటీకి ఆఫర్స్ క్యూ కట్టాయి. దువ్వాడ జగన్నాథం, అరవింద సమేత, మహర్షి, గద్దలకొండ గణేష్, అలా వైకుంఠపురంలో వంటి చిత్రాలతో వరుసగా హిట్లు అందుకుంది. అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు, ప్రభాస్, రామ్ చరణ్, పవన్ కళ్యాణ్ తదితర తెలుగు స్టార్ నటులందరితోనూ స్క్రీన్ షేర్ చేసుకుంది.అయితే వరుస హిట్లే కాదు.. ఆ తర్వాత వచ్చిన ప్లాపులు అమ్మాడి కెరీర్ ను అయోమయంలో పడేశాయి. రాధేశ్యామ్, ఆచార్య, బీస్ట్ చిత్రాలు డిజాస్టర్స్ కావడంతో పూజా సైలెంట్ అయ్యింది. కొన్నాళ్లుగా తెలుగు, తమిళంలో అవకాశాలు తగ్గిపోవడంతో బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. అక్కడ కూడా ప్లాపులే ఎదురుకావడంతో కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉండిపోయింది. అయితే వరుస హిట్లే కాదు.. ఆ తర్వాత వచ్చిన ప్లాపులు అమ్మాడి కెరీర్ ను అయోమయంలో పడేశాయి. రాధేశ్యామ్, ఆచార్య, బీస్ట్ చిత్రాలు డిజాస్టర్స్ కావడంతో పూజా సైలెంట్ అయ్యింది. కొన్నాళ్లుగా తెలుగు, తమిళంలో అవకాశాలు తగ్గిపోవడంతో బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. అక్కడ కూడా ప్లాపులే ఎదురుకావడంతో కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉండిపోయింది. ఇక ఇటీవలే రెట్రో మూవీతో సౌత్ లోకి రీఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా సైతం నిరాశపరచడంతో మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చింది. ఇటీవలే రజినీకాంత్ నటించిన కూలీ చిత్రంలో అదరగొట్టింది. ఇందులో మోనికా అంటూ స్పెషల్ పాటలో స్టెప్పులతో ఓ ఊపు ఊపేసింది. కానీ ఆ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. ఇక ఇటీవలే రెట్రో మూవీతో సౌత్ లోకి రీఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా సైతం నిరాశపరచడంతో మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చింది. ఇటీవలే రజినీకాంత్ నటించిన కూలీ చిత్రంలో అదరగొట్టింది. ఇందులో మోనికా అంటూ స్పెషల్ పాటలో స్టెప్పులతో ఓ ఊపు ఊపేసింది. కానీ ఆ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది.

## కుర్రహీరోయిన్స్ కుళ్ళుకునే వయ్యారం



తెలుగులో ఒకప్పుడు టాప్ హీరోయిన్. మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, ఎన్టీఆర్, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇప్పుడు సినిమాల్లో సహాయ నటిగా కొనసాగుతుంది. ప్రస్తుతం శ్రియా వయసు 43 సంవత్సరాలు. ఇప్పటికీ కుర్ర హీరోయిన్లకు పోటీగా ఏమాత్రం తరగని అందంతో మెస్మరైజ్ చేస్తోంది శ్రియాతెలుగులో ఒకప్పుడు టాప్ హీరోయిన్. మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, ఎన్టీఆర్, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇప్పుడు సినిమాల్లో సహాయ నటిగా కొనసాగుతుంది.తెలుగులో ఒకప్పుడు టాప్ హీరోయిన్. మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, ఎన్టీఆర్, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇప్పుడు సినిమాల్లో సహాయ నటిగా కొనసాగుతుంది.ప్రస్తుతం శ్రియా వయసు 43 సంవత్సరాలు. ఇప్పటికీ కుర్ర హీరోయిన్లకు పోటీగా ఏమాత్రం తరగని అందంతో మెస్మరైజ్ చేస్తోంది శ్రియా. ఈ క్రమంలోనే తాజాగా తన ఫిట్నెస్, డైట్ ప్లాన్ రివీల్ చేసింది ఈ ముద్దుగుమ్మ.ప్రస్తుతం శ్రియా వయసు 43 సంవత్సరాలు. ఇప్పటికీ కుర్ర హీరోయిన్లకు పోటీగా ఏమాత్రం తరగని అందంతో మెస్మరైజ్ చేస్తోంది శ్రియా. ఈ క్రమంలోనే తాజాగా తన ఫిట్నెస్, డైట్ ప్లాన్ రివీల్ చేసింది ఈ ముద్దుగుమ్మ.ప్రతిరోజు కఠినమైన వ్యాయమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తానని తెలిపింది శ్రియా. అలాగే తన దినచర్యలో యోగా కచ్చితంగా ఉండాల్సిందే అని.. మానసిక ప్రశాంతత కోసం నిత్యం యోగాసనాలు చేస్తానని తెలిపింది.ప్రతిరోజు కఠినమైన వ్యాయమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తానని తెలిపింది శ్రియా. అలాగే తన దినచర్యలో యోగా కచ్చితంగా ఉండాల్సిందే అని.. మానసిక ప్రశాంతత కోసం నిత్యం యోగాసనాలు చేస్తానని తెలిపింది.అలాగే స్విమ్మింగ్, డ్యాన్స్ ఎప్పుడూ తనను మానసిక ప్రశాంతంగా ఉండేలా చేస్తుందని చెప్పుకొచ్చింది. వ్యాయామం చేసే ముందు తినడం వల్ల తనకు తగినంత శక్తి వస్తుందని.. తేలికైనా ఆహారం తీసుకోవడానికి ఇష్టపడతానని తెలిపింది.అలాగే స్విమ్మింగ్, డ్యాన్స్ ఎప్పుడూ తనను మానసిక ప్రశాంతంగా ఉండేలా చేస్తుందని చెప్పుకొచ్చింది. వ్యాయామం చేసే ముందు తినడం వల్ల తనకు తగినంత శక్తి వస్తుందని.. తేలికైనా ఆహారం తీసుకోవడానికి ఇష్టపడతానని తెలిపింది.బాదం స్థిరమైన శక్తిని, అరటిపండ్లు కార్బోహైడ్రేట్ బూస్ట్ అందిస్తాయని తెలిపింది. అలాగే బెర్రీలు, అవిసె గింజలతో చేసిన స్మూతీ, ఎక్కువగా నీరు తీసుకుంటానని తెలిపింది. ఇంట్లో తయారు చేసిన స్నాక్ తీసుకుంటానని చెప్పుకొచ్చింది.బాదం స్థిరమైన శక్తిని, అరటిపండ్లు కార్బోహైడ్రేట్ బూస్ట్ అందిస్తాయని తెలిపింది. అలాగే బెర్రీలు, అవిసె గింజలతో చేసిన స్మూతీ, ఎక్కువగా నీరు తీసుకుంటానని తెలిపింది. ఇంట్లో తయారు చేసిన స్నాక్ తీసుకుంటానని చెప్పుకొచ్చింది.

## 18వ రోజు బిగ్ ట్విస్ట్ ఇచ్చిన బిగ్ బాస్



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9లో 18వ రోజు ప్రేక్షకులకు ఊహించని ట్విస్ట్‌లు ఇచ్చాడు బిగ్ బాస్. ఎప్పటిలాగే ఫుడ్ పై గొడవలతో రోజు ప్రారంభమైనా, మధ్యాహ్నానికి హౌస్‌లో కొత్త డ్రామా మొదలైంది. ఉదయం సంజనకి కాఫీ ఇచ్చినందుకు రాము మీద తనూజ గట్టిగానే ఫైర్ అవ్వగా, ఇమ్మాన్యుయేల్ మధ్యలో వచ్చి తనూజని కూల్ చేయడానికి ప్రయత్నించాడు. ఇదే సమయంలో బిగ్ బాస్ హౌస్‌కి సర్ప్రైజ్ ఇచ్చారు. హౌస్‌లోకి దివ్య నిఖిత, షకీబ్, నాగ, అనూష లు "అగ్నిపరీక్ష సభ్యులు"గా ఎంట్రీ ఇచ్చారు. వీరిలో కొందరికి వైల్డ్ కార్డు అవకాశం ఇవ్వబడుతుందని, ఆ నిర్ణయం హౌస్ మేట్స్ చేతుల్లోనే ఉందని బిగ్ బాస్ ప్రకటించారు.సభ్యులు తమ గేమ్ స్ట్రాటజీ, హౌస్‌లో ఉన్న లోపాలను సరిచేసే విధానాన్ని వివరించారు. ప్రశ్నోత్తరాల్లో అనూష శ్రీజను స్వాప్ చేస్తానని చెప్పి వివాదం రేపింది. నాగ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకోగా, దివ్య కూడా శ్రీజపై విమర్శలు గుప్పించింది. అగ్నిపరీక్ష సభ్యుల మధ్య హౌస్‌మేట్స్ సీక్రెట్ ఓటింగ్ జరిపారు. అందులో దివ్యకి వైల్డ్ కార్డు అవకాశం దక్కింది. కానీ బిగ్ బాస్ షాకింగ్ ట్విస్ట్ ఇచ్చారు. దివ్యకి అసలు ఎక్కువ ఓట్లు రావలేదని, తక్కువ ఓట్లు వచ్చినా కూడా ఆమెనే ఎంపిక చేశామని స్పష్టం చేశారు. ఇది చదరంగం కాదు రణరంగం. కాబట్టి నేను అనుకున్నట్టే జరుగుతుంది" అంటూ బిగ్ బాస్ మాటలు హౌస్‌లో కొత్త చర్చలకు దారితీశాయి.దివ్య హౌస్‌లో అడుగుపెట్టడంతో గేమ్ మరింత రసవత్తరంగా మారబోతోందని ప్రేక్షకులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఉన్న గ్రూపుల మధ్య ఈక్వేషన్స్ ఎలా మారతాయో, కొత్తగా ఎలాంటి విభేదాలు ఏర్పడతాయో చూడాలి. అయితే ఇక తన బెడ్ దగ్గర సర్దుకుంటూ కెమెరాతో మాట్లాడింది దివ్య. లవ్ ట్రాక్ చెప్పడానికి మెయిన్ రీజన్ ఏంటంటే ఇప్పుడు నేను ఒక్క మాట చెప్తే ఈ ఒక్క దానికి నలుగురు షేక్ అయ్యారు హౌస్‌లో.. ఇప్పుడు దాన్ని బట్టి వాళ్ల బిహేవియర్ ఎలా మారుస్తారో ఏంటి అని ఆడియన్స్ చూడాలి.. అప్పుడు ఎవరు ఎంత జెన్యూన్.. ఎవరు ఊరికే ఫుటేజ్ కోసం లవ్ ట్రాక్ మెయింటైన్ చేస్తున్నారు ఎవరికి నిజంగా ఫీలింగ్స్ ఉన్నాయి ఏంటో మరి తెలీదు కానీ అది తెలుసుకుందామని ఒక రాయి వేశా.. జనాల ముఖాలు మాడిపోయాయి.. అంటూ దివ్య మాట్లాడింది.

## బాలయ్య వ్యాఖ్యలపై భగ్గుమంటోన్న మెగా ఫ్యాన్స్



ఏపీ అసెంబ్లీ సాక్షిగా మెగాస్టార్ చిరంజీవిపై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను మెగాభిమానులు తప్పుపడుతున్నారు. దీనికి బాలయ్య వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం (సెప్టెంబర్ 25) అఖిల భారత చిరంజీవి యువత ఒక ప్రకటన విడుల చేసింది. 'అసెంబ్లీ సాక్షిగా మెగాస్టార్ చిరంజీవి గారిని ఉద్దేశించి వ్యంగంగా మాట్లాడిన నందమూరి బాలకృష్ణ గారు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. తనను తాను అతీత శక్తిగా భావించుకుంటూ నందమూరి బాలకృష్ణ మెగా కుటుంబంపై గతంలో కూడా అనేక సార్లు అవమానకరంగా మాట్లాడారు. వివాదాలకు దూరంగా ఉండే మా చిరంజీవి ఎప్పుడూ వాటిపై స్పందించలేదు. అభిమానులుగా మేము కూడా ఆయన మనసెరిగి సంయమనం పాటించాం. బాలకృష్ణ కుటుంబం తీవ్ర వేధింపులకు గురై, జైలు పాలైనప్పుడు అండగా నిలుచుంది. ఆయన కుటుంబం అధికారంలోకి రావడానికి అహర్నిశలూ కృషి చేసింది మెగా కుటుంబమే. కానీ ఈ విజ్ఞత మరిచి, అధికార మదం తలకెక్కించుకున్న బాలకృష్ణ నేడు చట్టసభల్లో సైతం చిరంజీవి గారి ప్రతిష్టను దిగజార్చేవిధంగా మాట్లాడేందుకు తెగించారు. ఈ వ్యాఖ్యలు మా దైవం చిరంజీవి సైతం బాధించాయని ఆయన ప్రతిస్పందన ద్వారా అర్ధమవుతోంది. మెగా కుటుంబం అండగా నిలవకపోయుంటే మీ పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదో ఒక్కసారికూడా ఆయన మనసెరిగి సంయమనం ఊహించుకు ంటే మంచిదని హితవు పలుకుతున్నాం. మరోసారి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే మెగా అభిమానుల తీవ్ర ఆగ్రహాన్ని చవిచూడా ల్సిన పరిస్థితి నెలకొంటుందని విన్నవిస్తున్నాం.' చిరంజీవి అభిమానులుగా మేము సైతం బాలకృష్ణ వైఖరిని, వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. వెంటనే బాలకృష్ణ స్పందించి, బహిరంగ క్షమాపణలు తెలపాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిచో బాలకృష్ణ ప్రజాక్షేత్రంలో తీవ్ర నిరసనలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నాం' అని అఖిల భారత చిరంజీవి యువత ప్రకటనలో పేర్కొంది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com